సోపానం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
8-7-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 159 పేజీలు: 12 వెల: 6.50

భారీ వర్షాలతో చార్‌థామ్ యాత్ర నిలిపివేత 5లో

నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష


ఆదివారం పూరిలో వైభవోపేతంగా సాగిన జగన్నాథ రథయాత్ర దృశ్యం

## జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట

### ఒకరు మృతి.. 400 మందికి పైగా గాయాలు

### ప్రత్యేక పూజలు నిర్వహించి రథం లాగిన రాష్ట్రపతి ముర్ము

**పూరి,జులై 7:** ఒడిశాలో అంగరంగ వైభవంగా జరిగిన పూరిగన్నాథ రథయాత్రలో అపశ్రుతి చోటుచేసుకుంది. జగన్నాథుడిని దర్శించుకుని రథయాత్రలో పాల్గొనేందుకు దేశ విదేశాలనుంచికూడా భక్తులు పర్యాటకులు విరివిగా వచ్చారు. ఆదివారం ప్రారంభించిన ఈ యాత్ర సూర్యాస్తమయం కావడంతో విరమించారు. సోమవారం రెండోరోజు యాత్రను కొనసాగిస్తారు. ఇదిలా ఉంటే తొలిరోజు యాత్రలో తొక్కిసలాట భారీ ఎత్తున జరగడంతో ఒక భక్తుడు మృతిచెందాడు. మరో 400 మందివరకూ గాయపడినట్లు తేలింది. వీరందరినీ ఆసుపత్రులకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు. రెండోరోజు యాత్రలో ఆటంకాలు ఎదురయితే మంగళవారం కూడా యాత్ర కొనసాగిస్తారు. జగన్నాథుడి నందిఘోష్ రథం, బలభద్రుని తాళధ్వజ రథం, సుభద్రాదేవి దర్పదళన్‌రథాలు గుండిచా ఆలయానికి బయలుదేరాయి. తొలిరోజు ఆగిన రథయాత్ర సోమవారంఉదయం తొమ్మిది గంటలకు మళ్లీ >>2

# నేటినుంచే మళ్లీ 'ఉచిత ఇసుక'

### రాష్ట్రంలో 43 లక్షల టన్నుల ఇసుక నిల్వలు

### గత ప్రభుత్వం నిర్ణయించిన ధరలు రద్దు

### భవన నిర్మాణదారుల ఆందోళన నేపథ్యంలో కొత్త విధానం అమలు

### ఉచిత ఇసుక విధానం అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఎన్డీయే



**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మళ్లీ ఉచిత ఇసుక విధానం అమలులోకి వస్తోంది. నేటినుండి ఈ విధానాన్ని పలు మార్గదర్శకాలతో అమలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వ హయంలో ఈ విధానం అమలులో ఉండేది. అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ఇసుక పాలసీతో ఇసుక ధర చెల్లించాల్సి వచ్చేది. ఇది ఇబ్బందికరంగా ఉందని భవన నిర్మాణదారులు ఆందోళన చేసిన నేపథ్యంలో తాము అధికారం లోకి వసే తిరిగి ఇసుక ఉచిత విధానం అమలులోకి తీసుకుని వస్తామని ఎన్డీఏ వాగ్దానం చేసింది. అన్నట్లుగానే సిఎం చంద్రబాబు ప్రభుత్వ సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం అమల్లోకి రానుంది. దీనిపై సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికార యంత్రాంగం కార్యాచరణను సిద్ధం చేసింది.

తొలుత అన్ని జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఉన్న ఇసుక డంప్‌ల నుంచి ఇసుకను అందజేస్తుంది. ప్రభుత్వం ఎటువంటి రాబడి తీసుకోకుండా నిర్వహణ ఖర్చులు, సీనరేజ్ మాత్రమే వసూలుచేసి ప్రజలకు అందజేయనుంది. ఈ మేరకు ఉచిత ఇసుక విధానం ఎలా అమలుచేయాలో పేర్కొంటూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శనివారం అన్ని జిల్లాల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. గుత్తేదారులు జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా వైదొలగుతున్నట్లు ఆయన తెలిపారు. ఇసుకనిల్వలన్నీ కలెక్టర్లు స్వాధీనం చేసుకో >>2

### ఎటిఎం నుండి రూ. 25 లక్షలు దోపిడి
### గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్‌చేసిన దుండగులు 3లో



### నేడు విజయవాడకు తెలంగాణ సిఎం
## రేవంత్‌రెడ్డి

**విజయవాడ, జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి నేడు విజయవాడ రానున్నారని ఎపిపిసిసి వర్గాలు వెల్లడించాయి. విజయవాడలోని సికె కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి ఉత్సవానికి రేవంత్‌రెడ్డి., ఆయనతో పాటు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట రెడ్డిలు కుడా పాల్గొంటారని తెలిపారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఆమె స్వయంగా రేవంత్ రెడ్డిని, భట్టి విక్రమార్కలను ఇతర టీజీ ప్రభుత్వం మంత్రులను ఆహ్వానించారని పిసిసి తెలిపింది. అంతేకాకుండా >>2

## దివ్యాంగ విద్యార్థుల భవిష్యత్‌కు దారి



### వాట్సప్ సమాచారంతో స్పందించిన మంత్రి లోకేష్

### ప్రత్యేక జిఒ విడుదల

**అమరావతి, జులై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబిఎ చేసిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దివ్యాంగ విద్యార్థులు తమ దృష్టికి తెచ్చిన ఓ సమస్యపై మెరుపువేగంతో స్పందించి 25 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌ను కాపాడారు. మంత్రి చూపిన చొరవ ఆ విద్యార్థులు దేశవ్యాప్తంగా పేరెన్నికగన్న ఐఐటి, ఎన్ఐటి వంటి విద్యా సంస్థల్లో ప్రవేశం పొందగలిగారు. విజయవాడకు చెందిన దివ్యాంగ విద్యార్థి మారుతీ పృధ్వీ సత్యదేవ్ ఈ ఏడాది నిర్వహించిన జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో దివ్యాంగుల కోటాలో 170వ ర్యాంకు సాధించాడు. ఈ ర్యాంకు ప్రకారం సత్యదేవ్‌కు చెన్నై ఐఐటిలో సీటు రావాల్సి ఉంది. అయితే దివ్యాంగ విద్యార్థులకు ఇచ్చే మార్కుల మెమో విషయంలో రాష్ట్ర ఇంటర్మీడియెట్ అధికారులు ఎప్పటి నుంచో చేస్తున్న ఓ పొరపాటు దివ్యాంగ విద్యార్థులను ఇబ్బందుల్లో పెట్టింది. జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో ర్యాంకు సాధించిన దివ్యాంగుడైన ఓ అభ్యర్థి తనకు ఇంటర్ బోర్డు సర్టిఫికెట్ అప్‌లోడ్ విషయంలో ఎదురైన సమస్యను వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులను ఆదేశించి సమస్యను పరిష్కరించారు.

మినహాయిపుం పొందిన సెకండ్ లాంగ్వేజ్‌లో ఇ కి బదులుగా మార్కులతో ఇంటర్ సర్టిఫికెట్ ఇవ్వాలని బోర్డు అధికారులను ఆదేశించారు. వెనువెంటనే ఇంటర్ బోర్డు అధికారులు స్పందించి ఇని కనిష్టంగతా 35 మార్కులుగా పేర్కొంటూ తదనుగుణంగా మార్కులతో కూడిన మెమోను జారీ చేశారు. తీరా మార్కులతో సర్టిఫికెట్ తీసుకెళ్లిన విద్యార్థికి తాము దీన్ని అంగీక >>2


# ఎపి,తెలంగాణ నాకు రెండు కళ్లు

### ఎపిలో విజయానికి తెలంగాణ శ్రేణులు కృషి చేశాయి

### అన్నదమ్ములు విడిపోతే చిన్న చిన్న సమస్యలు వస్తాయ్

### ఆ సమస్యలు శాశ్వతంగా ఉండవు, కష్టపడితే సంపాదన పెరుగుతోంది

### ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన చంద్రబాబు, ఘనంగా కార్యకర్తల స్వాగతం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జులై 7:** ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారని ఆ పార్టీ అధినేత, ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలిపారు. తెలంగాణ గడ్డపై టిడిపికి పునర్వైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎపి, తెలంగాణ తనకు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. నాలుగోసారి సిఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు తొలిసారి వచ్చారు. అంతకు ముందు రాష్ట విభజన సమయంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం శనివారం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు భేటీ అయ్యారు. అందుకోసం శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌కు వచ్చిన చంద్రబాబునాయుడు శనివారం ప్రజాభవన్‌లో రాష్ట్ర విభజన సమస్యలపై తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఎపి సిఎం చంద్రబాబునాయుడు ఆదివారం ఉదయం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌కు వచ్చిన సందర్భంగా కార్యకర్తలు,నేతలు ఆయనకు స్వాఘతం పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. 'ఆత్మీయులను కలిసి అభినందనలు తెలియజేయాలని వచ్చాను. మీ అభిమానం చూస్తుంటే నాకు ఉత్సాహం వస్తుంది. ఎపిలో విజయానికి తెలంగాణ టిడిపి శ్రేణులు పరోక్షంగా కృషి చేశారు. వారందరికీ ధన్యవాదాలు, ఎన్టీఆర్ అనేక పరిపాలనా సంస్కరణలు తీసుక్చారని, సంక్షేమానికి నాంది పలికిన నాయకుడు ఆయన అని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలో లేకున్నా కార్యకర్తలు పార్టీ వదల్లేదని, పార్టీ నుంచి నాయకులు తప్ప కార్యకర్తలు వెళ్లలేదన్నారు.

తెలంగాణలో టిడిపి అధికారానికి దూరమై 20 ఏళ్లు గడిచినా పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతోందని చెప్పారు. తెలుగుజాతి ఉన్నంత వరకు టిడిపి జెండా రెపరెపలాడుతుందని, సంక్షోభాన్ని అవకాశంగా మలచుకని మళ్లీ అధికారంలోకి వచ్చామన్నారు. నన్ను జైల్లో పెట్టినపుపడు టిడిపి శ్రేణులు చూపించిన చొరవ మరువలేదని, ప్రపంచంలోని చాలా దేశాల్లో నా అరెస్ట్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టారన్నారు. ఆ సమయంలో గచ్చిబౌలిలో నిర్వహించిన సభను నేను మరిచిపోలేదన్నారు. హైదరాబాద్‌లో నాకు మద్దతుగా నిర్వహించిన ఆందోళనలను టీవీలో చూసి గర్వపడ్డానన్నారు. నాలెడ్జీ ఎకానమీకి టిడిపి హయాంలో నాందిపలికామని, తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ అభివృద్ధిని కొనసాగించాయన్నారు. కలిసిమెలిసి ఉండాలనే నా చివరి రక్తపు బొట్టు వరకు ఆలోచిస్తానని చంద్రబాబు >>2

### గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం 2లో
### 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ


బాయిలర్‌లో ఎగిసి పడుతున్న తీవ్ర ఉష్ణంగల సిమెంట్ ధూళి

### బాయిలర్ పేలుడులో
## ఇద్దరు మృతి

### బూదవాడ అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఘటన

### విషమ స్థితిలో నలుగురు

**జగ్గయ్యపేట, జులై 7, ప్రభాతవార్త :** యూనిట్‌లో లోపాలున్నాయని కార్మికులు హెచ్చరిస్తున్నా నిర్లక్ష్యం చేసిన ఒక సిమెంట్ ప్యాక్టరీ నిర్వాకంతో ఆదివారం కిలెన్ వద్ద అత్యంత ఉష్ణంతో కూడిన బాయిలర్ ప్రేలిపోయింది. దీంతో మొత్తం 16 మంది కార్మికులు తీవ్ర గాయాలతో తల్లడిల్లి పోయారు. సాయంత్రానికే ఇరువురు చికిత్స పొందతూ మృతి చెందారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోగల అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం ఉదయం ఈప్రమాదం జరిగింది. సెలవు రోజు కావటం వలన తక్కువ మంది కార్మికులు ఈయూనిట్‌లో పనిచేస్తున్నారు. రెగ్యులర్ రోజుల్లో అయితే ఇంతకు మూడింతల మంది కార్మికులు ప్రమాదం బారిన పడే వారని గ్రామస్తులు చెపుతున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీలో గాయపడిన కార్మికులను వెంటనే విజయవాడ మణిపాల్, >>2

## కప్పట్రాళ్ల కేసు

### జీవిత ఖైదుపడిన వారికి నిర్దోషులుగా హైకోర్టు తీర్పు

### నిందితులకు ఆదోని కోర్టు విధించిన కారాగార శిక్ష రద్దు

**విజయవాడ,జులై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనంసృష్టించిన కర్నూలు జిల్లా కప్పట్రాళ్ల గ్రామ ఫ్యాక్షన్ గొడవల్లో 11 మంది హత్యకు కారణమై జీవితఖైదు పడిన దోషులను నిర్దోషులుగా ప్రకటిస్తూ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. నిందితులకు ఆదోని కోర్టు విధించిన జీవిత కారాగార శిక్షను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చినట్లు హైకోర్టు న్యాయవాదుల సమాచార లేఖలో వెల్లడించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని ఈ కేసులో ఈ కేసులో నిందితులు తరపు న్యాయవాదులు వాదించారు. నిందితుల తరపున సీనియర్ న్యాయవాదులు ప్రద్యేమ్న కుమార్‌రెడ్డి, పి.వీరారెడ్డి, న్యాయవాదులు కైలాసనాథరెడ్డి, డి.కోదండరామిరెడ్డి, చల్లా అజయ్‌కుమార్ తదితరులు వాదనలు వినిపించారు. నేర నిరూపణకు పోలీసులు కోర్టు ముందుంచిన సాక్ష్యాధారాలు నమ్మశక్యంగా లేవని వివరించారు. కర్నూలుజిల్లా దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన పాలెగారి వెంకటప్ప నాయుడు, మాదాపురం మద్దిలేటినాయుడి కుటుంబాల మధ్య ఫ్యాక్షన్ గొడవలున్నాయి. 2008 మే 17న వెంకటప్పనాయుడితో పాటు మరో 10 మందిని వాహనాలతో ఢీకొట్టి, బాంబులువిసిరి వేటకొడవళ్లతో అత్యంత దారు ణంగా హత్య చేశారనే ఆరోపణలతో మద్దిలేటి నాయుడు సహా మరికొందరిపై అప్పట్లో దేవన కొండ పోలీసులు కేసు నమోదుచేశారు. హత్యా నేరం నిరూపణ కావడంతో కర్నూలు జిల్లా ఆదోని రెండో అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు 17 మందికి జీవితకాలం కఠిన కారాగార శిక్ష విధిస్తూ 2014 డిసెంబరు 10నతీర్పుఇచ్చింది. ఆదోని కోర్టు ఇచ్చిన తీర్పును సవాలుచేస్తూ దోషులు అప్పట్లో హై కోర్టులో అప్పీళ్లు దాఖలుచేశారు. వీటిపై విచారణ జరిపిన ధార్మసనం తీర్పును వాయిదావేసింది. అప్పీలుదారులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.

## టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

### విచ్చలవిడి అనుమతులపై వేటు పడేదెవరికో!?

### లోతుగా దర్యాప్తుచేపట్టిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్



**తిరుమల,జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్దిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతిదేవస్థానంలో గత ఐదేళ్లలో జరిగిన అక్రమాలపై రాష్ట్రప్రభుత్వం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ఆదేశించడం, రెండు దఫాలుగా టిటిడిలో పలు విభాగాలపై సోదాలు చేసిన అధికారులకు కీలక అంశాలు వెలుగుచూడటంతో ప్రకంపనలు మొదలయ్యాయి. భక్తులు తమ మొక్కుబడుల రూపంలో దేవుని హుండీకి సమర్పించుకుంటున్న నగలు,నగదు కానుకలతో భక్తుల సంక్షేమానికి, సౌకర్యాలకు వెచ్చించాల్సిన నిధులను పక్కదారి పట్టించి భారీగా ముడుపులు దండుకున్నారనే ఆరోపణలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు చేపట్టింది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ విరాళాలు, బ్రేక్ దర్శనాలు, పలు రకాల ఇంజనీరింగ్ పనులు, కీలక టెండర్లు, ప్రముఖుల సిఫార్సు లేఖలపై తిరుమలేశుని విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జితసేవలకేటాయింపు వంటి అంశాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వ విజిలెన్స్ అధికారులకు శనివారం కొన్ని కీలక రికార్డులు, ఆధారాలు సేకరించారు.

ఆదివారం తిరుపతికి చెందిన బిజెపి నాయకుడు పి,నవీన్‌కుమార్‌రెడ్డి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ ఎస్పీ కరీముల్లాషరీఫ్‌ను కలసి ఆధారాలతో ఫిర్యాదు చేశారు. ఇప్పుడు ఈ అంశం మరింత సంచలనంగా మారింది. కొంతవరకు టిటిడిలో ఇంజనీరింగ్ పనులకు టెండర్ల ఆమోదం, నిధులు విడుదల, శ్రీవాణి ట్రస్ట్ దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించిన అక్రమాలపై ఆధారాలతో నివేదిక సమర్పించడం విజిలెన్స్‌కు మరింత మార్గం సుగమమైందని చెబుతున్నారు. ఇదే సమయంలో తిరుమలలోని జెఇఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కీలక అధికారులను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పలు ప్రశ్నలు సంధించి ఆధారాలు సేకరించారు. ఈ ఆధారాలతో దర్శనాల అక్రమాలపై కీలక అధికారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. 14 అంశాలకు సంబంధించి టిటిడిలో జరిగిన అవినీతి అక్రమాల ఆరోపణలపై కూపీ లాగి మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం (నేడు) మరోదఫా విజిలెన్స్ అధికారులు తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో అన్నప్రసాదం, ఇంజనీరింగ్ విభాగం, సేవాటిక్కెట్ల అక్రమాలు, నిధులు ప్రైవేటుబ్యాంకులకు మళ్లింపు, లడ్డూ తయారీకి వినియోగించే ముడిసరుకుల కొనుగోళ్లలో అక్రమాలు, నాణ్యతా ప్రమాణాలు వంటివాటికి సంబంధించి సేకరించిన ఆధారాలతో సాక్ష్యాలను తీసుకోనున్నారు. ఐటి విభాగంలో కీలక రికార్డులు తారుమారు గాకుండా, మాయం చేయకుండా కూడా విజిలెన్స్ నిఘాఉంచింది. వీటి ఆధారంగా గత పాలకమండలి ఛైర్మన్లు, పూర్వపు టిటిడి ఇఒపై చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉందనేది టిటిడి వర్గాల్లో పెద్ద దుమారం >>2

8-7pg2exHMNWJQE.qxd:8-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:33 AM Page 1





ఆదివారం అహ్మదాబాద్‌లో జరిగిన రథయాత్రలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

# నాకు రెండు కళ్లు

>> పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణ అన్నదమ్ముల్లాగా విడిపోయారని ఎపి సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు విడిపోయినా అన్నదమ్ముల్లాగా ఐకమత్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అన్నదమ్ములు విడిపోయినప్పుడు చిన్నచిన్న సమస్యలు వస్తాయని, అయితే ఈ సమస్యలు శాశ్వతంగా ఉండొద్దని, వాటిని వెంటనే పరిష్కరించుకోవాలని చెప్పారు. అన్నదమ్ములుగా విడిపోయినా కూడా బయటివాడు మన మీదికి వస్తే మనిద్దరం ఒక్కటేనని నిరూపిస్తాం, అవునా కాదా అంటూ అక్కడున్న జనాలను ప్రశ్నించారు. అదే విధంగా విడిపోయిన తర్వాత ఎవరి కుంపటి వారిదేనని, కష్టపడితే బాగా సంపాదించుకుని సుఖపడతారని చంద్రబాబు చెప్పారు.

ఎవరి సంపాదన వారికేనని,ఐకమత్యంగా ఉంటగే ఇద్దరికీ బలమని, తెలుగు జాతి ఒక్కటే,మనం మాట్లాడే భాష ఒక్కటేనని గుర్తు చేశారు. తెలుగుజాతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధిలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చంద్రబాబు చెప్పారు. ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభలో 42 మంది ఎంపీలు ఉండేవారని గుర్తు చేశారు. రాష్ట్రం విడిపోయాక ఈ సంఖ్య తగ్గిందని చెప్పారు. ఆంధ్రా,తెలంగాణ అని కాకుండా తెలుగు జాతి ప్రయోజనాలు కాపాడే విషయంలో తాను ముందుంటానని చంద్రబాబు పేర్కొన్నారు. అందుకనే విభజన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకున్నానని, దాన్ని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి స్వాగతించారని, ఆయనకు మరోసారి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య ఐకమత్యం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాష,జాతి ప్రయోజనాలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఎపి,తెలంగాణ అభివృద్ధే టిడిపి ధ్యేయమన్నారు.

ఇరు రాష్ట్రాల మధ్య వివాదం ఉంటే నష్టాలే ఎక్కువ అని, ఇచ్చిపుచ్చుకునే ధోరణితోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, ఎపిలో ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయని, సిద్ధాంతపరంగా ఆలోచనలు వేరుగా ఉన్నప్పటికీ తెలుగు జాతి ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామన్నారు. 2019 తర్వాత ఎపిలో విధ్వంస ప్రభుత్వం వచ్చిందన్నారు. విభజన కంటే వైఎస్సార్ కాంగ్రెస్ పాలనతోనే జరిగిన నష్టం ఎక్కువ అని వివరించారు. యువగళం,నిజం గెలవాలి కార్యక్రమాలు ప్రాచుర్యం పొందాయన్నారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి 70 రైళ్లలో ప్రజలు తరలి వచ్చారని, రూ.లక్షలు ఖర్చు పెట్టుకుని ఎన్ఐఆర్‌లు వచ్చారన్నారు. అందరూ ఓటు వేయడంతో ఏపీ ఎన్నికల్లో సునామీ వచ్చిందని, ఎన్డీయే కూటమి భారీ మెజారిటీతో గెలిచిందన్నారు. గతంలో ఏపీలో ఉన్న భూతాన్ని చూసి కంపెనీలు రాలేదని, ఇప్పుడు ఎపి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు కృషి చేస్తానన్నారు.

# మళ్లీ 'ఉచిత ఇసుక'

>>వాలని పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే రాష్ట్రమంతా 43 లక్షల టన్నుల నిల్వలు ఉన్నట్లు గనులశాఖ అధికారులు లెక్కతేల్చారు. ఇదంతా సోమవారం నుంచి అందజేయనున్నారు. సెప్టెంబరు వరకు మూడు నెలలకు 88 లక్షల టన్నులు అవసరం ఉంటుందని, ఏడాది కాలానికి 3.20 కోట్ల టన్నుల ఇసుకకు డిమాండ్ ఉంటుందని అంచనా వేశారు.ఇసుక ఈ విధంగా అందజేస్తారు.సోమవారం నుంచి ఆయా జిల్లాల్లోని నిల్వ కేంద్రాల్లో ఎంత మేరకు ఇసుక అందుబాటులో ఉందో కలెక్టర్లు ప్రకటించనున్నారు.వాటిని ఎవరి పర్యవేక్షణలో అందుజేయాలో ఆయా జిల్లాల్లో కలెక్టర్లు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు.నదుల్లో ఇసుక అక్రమతవ్వకాలు చేయకుండా, నిల్వ కేంద్రాల నుంచి తీసుకున్నది అక్రమంగా విక్రయాలు జరపకుండా ప్రత్యేక కార్యదళం, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా నిఘా ఉంచనున్నారు. నిల్వ కేంద్రం నుంచి తరలించే ఇసుకకు వేబిల్లులు జారీచేస్తారు. సెక్యూరిటీ స్టేషనరీ పత్రాలతో కూడిన వేబిల్లులను గనులశాఖ ప్రధాన కార్యాలయం నుంచి అన్ని జిల్లాలకు పంపిస్తున్నారు.ఈ సొమ్ము మాత్రమే చెల్లించాలి.

సీనరేజ్ కింద టన్నుకు రూ.88 తీసుకుంటారు. ఇప్పటివరకు గుత్తేదారులుగా ఉన్న జీసీకేసీ ప్రతిమ సంస్థలు ఇసుక తవ్వినందుకు అయిన ఖర్చు కింద టన్నుకు రూ.20 తీసుకోనున్నారు. వీటన్నింటికీ కలిపి 18% జీఎస్టీ వేస్తారు. ఇలా అన్నీ కలిపి.. ఆయా స్టాక్ పాయింట్లలో టన్ను ఇసుక ఎంతనేది కలెక్టర్లు నిర్ధారణ చేస్తారు. ఇందులో ప్రభుత్వం రూపాయి కూడా తీసుకోదు. గతంలో ప్రభుత్వం ప్రతి టన్నుకు రూ.375 చొప్పున గుత్తేదారు నుంచి వసూలుచేసేది. సీనరేజ్ కింద వసూలు చేసే రూ.88 జిల్లా మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీల ఖాతాలకు ప్రతినెలా జమచేయనున్నారు. నిర్వహణ ఖర్చు కింద టన్నుకు రూ.20 చొప్పున తీసుకునే సొమ్మును వేబిల్లుల కొనుగోలు, సెక్యూరిటీ ఇబ్బంది ఏర్పాటు, మున్ముందు రీచ్‌లకు పర్యావరణ అనుమతుల కోసం ఫీజులు చెల్లించేందుకు వినియోగిస్తారు.

నిల్వ కేంద్రాల్లో ఇసుక ధర తెలిసేలా బ్యానర్లు ఏర్పాటు చేస్తారు.కలెక్టర్, జిల్లా గనులశాఖ అధికారి పేరిట సంయుక్తంగా బ్యాంక్ ఖాతా తెరవనున్నారు. ఇసుకకు ప్రజలు చెల్లించిన సొమ్మును ఆ ఖాతాలో జమచేస్తారు.

ఇందులో జేసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలు ఇసుక తవ్వితీసిన ఖర్చు, నిల్వ కేంద్రానికి రవాణాచేసిన ఖర్చుని ప్రభుత్వం వద్ద ఉంచనున్నారు. త్వరలో ఆ రెండు సంస్థలకు తొలగింపు నోటీసులు ఇచ్చాక, వాళ్లు ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బకాయిల లెక్కలు తేల్చాక ఈ సొమ్మును బాకీ కింద జమచేసుకోనున్నారు.తొలుత వారం, పది రోజులు చేతిరాతతో వేబిల్లులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత ఆన్‌లైన్ వేబిల్లులు జారీచేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎడ్ల బండ్లలో నేరుగా తెచ్చుకునేలా ఏర్పాట్లు చేసారు.వాగులు, వంకలు చిన్న నదుల్లో ఎడ్ల బండ్ల ద్వారా నేరుగా ఇసుక తవ్వి తీసుకెళ్లేలా వీలు కల్పించారు. సమీప గ్రామాల ప్రజలు తమ నిర్మాణ అవసరాలు, అక్కడి ప్రభుత్వ నిర్మాణాలకు ఎడ్ల బండ్ల ద్వారా మాన్యువల్‌గా తవ్వి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇప్పటివరకు కాంట్రాక్టర్లుకొన్ని జిల్లాల్లో చిన్న నదుల్లో సైతం ఇసుక తవ్వి విక్రయించారు. ఇకపై ఇదంతా ఉచితంగానే తవ్వి తీసుకెళ్లవచ్చని గనులశాఖ అధికారులు తెలిపారు.

బ్యారేజీలు, జలాశయాల పరిధిలో పూడిక రూపంలోఉన్న ఇసుకను తవ్వితీసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటికి పర్యావరణ అనుమతులు అవసరం లేకపోయినా, కాలుష్య నియంత్రణ మండలి నుంచి కన్సెంట్ ఫర్ ఎస్టాబ్లిష్‌మెంట్ (సీఎఫ్‌ఈ), కన్సెంట్ ఫర్ ఆపరేషన్ (సీఎఫ్‌వో) కి ఫీజులు చెల్లించి అనుమతి తీసుకుంటారు.ఇప్పటికే జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రాలకు రాష్ట్రంలో పలు రీచ్‌ల్లో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలకు పర్యావరణ సంస్థ అనుమతిచ్చింది. వీటిని రద్దు చేయించి, గనులశాఖ తరపున అనుమతులు తీసుకోనున్నారు. జిల్లాల వారీగా ఏయే రీచ్‌ల్లో ఎంత మేరకు ఇసుక నిల్వలు ఉంటాయనేది అంచనాలు రూపొందిస్తున్నారు. సెప్టెంబరు చివరి నాటికి వీటికి అనుమతులు తీసుకుంటారు.

# ఇద్దరు మృతి

>> ఆంధ్రా ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. చికిత్స పొందుతూ బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్, అర్జున్ మృతి చెందారు. ఇంకా నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.విజయవాడ మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్మికులను జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), జిల్లా కలెక్టర్ సృజన పరామర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ సృజన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకు న్నామన్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటా మని హామీ ఇచ్చారు. జరిగిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశాలు జారీచేసినట్లు కలెక్టర్ సృజన తెలిపారు. నివేదిక వచ్చిన అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవటం జరుగుతుం దన్నారు.

**సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

సిమెంట్ ప్యాక్టరీలో సంభవించిన ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలను ఆదుకుంటామని, ప్రమాదంపై సమ గ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.



ఆదివారం జగన్నాథ రథయాత్రలో రథాన్ని లాగుతున్న రాష్ట్రపతి ముర్ము

# తొక్కిసలాట

>> ప్రారంభిస్తారు. జగన్నాథుడు, బలరాముడు, సుభద్రలరథాలు గుండిచాఆలయంలోనే ఉంటాయి. అక్కడే అనేకరకాల వంటకాలు తయారుచేసి నివేదిస్తారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈసాంప్రదాయం నేటికి యధాతథంగా అమలవుతోంది.

**అంగరంగవైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర**

అత్యంతప్రతిష్టాత్మకంగా రెండురోజులుపాటు జరిగే జగన్నాథ రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభం అయింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రథయాత్రలో పాల్గొనేందుకు ఒడిశాకు వచ్చారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్, ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝిలు ఆమెకు స్వాగతం పలికారు. రాష్ట్రపతి ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదికపైనుంచి రథయాత్రను తిలకించారు. ఇకజగన్నాథ రథయాత్రకు దేశవ్యాప్తంగా లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. జగన్నాథుడినిదర్శించుకుని రథయాత్రలో పాల్గొన్నారు. ఏటా ప్రపంచంలోనే అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్వహించే పూరి జగన్నాథ రథయాత్ర ఆదివారం ప్రారంభించారు. 1971నుంచి జరుగుతున్న ఈ రథయాత్రను ఈసారి మరింత వైభవంగా రెండురోజుల పాటు నిర్వహిస్తున్నారు. మోహన్‌చరణ్ మాఝి నేతృత్వంలోని ఒడిశాప్రభుత్వం జగన్నాథ రథయాత్రకు విస్తృత ఏర్పాట్లుచేసింది. పూరీ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లోకెల్లా ప్రత్యేకమైనది ఈ జగన్నాథరథయాత్ర. పూరీ జగన్నాథ రథయాత్ర అత్యంతప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఉత్సవం ప్రతి ఏటా జూన్ లేదా జులై నెలల్లో నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు, బలరాముడు,సుభద్ర విగ్రహాలను పూరీ నగర వీధుల్లో ఊరేగిస్తారు. ఈ రథం దాదాపు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యంతో ఉంటుంది. దీనికి ఏడు అడుగుల వ్యాసం కలిగిన 16 చక్రాలు ఉంటాయి. దాదాపు నాలుగువేలమంది భక్తులు కలిసి ఈరథాన్ని లాగుతారు.

# భవిష్యత్‌కు దారి

>> రించబోమని, ఎపి ప్రభుత్వం నుంచి జిఒ కావాలని మెలికపెట్టారు. ఇదే విషయాన్ని పృథ్వీ సత్యదేవ్ మళ్లీ మంత్రి లోకేష్‌కు పేషీకి ఫోన్‌ద్వారా తెలియజేశారు. సిబ్బంది ద్వారా జిఒ విడుదల చేయాల్సిందిగా ఆదేశించారు. అవసరమైతే చెన్నై ఐఐటి అధికారులతో మాట్లాడాలని సూచించారు. వెంటనే ఆగమేఘాలపై జిఒ విడుదల చేశారు. దీంతో పృథ్వీ సత్యదేవ్‌కు ఐఐటి మద్రాసులో సీటు లభించింది. ఈ జీఓ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 25 మంది దివ్యాంగ విద్యార్థులకు జాతీయస్థాయిలో పేరొందిన ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి ప్రఖ్యాత విద్యాసంస్థల్లో సీట్లు లభించాయి. తన భవిష్యత్‌ను కాపాడిన మంత్రి లోకేష్‌కు పృథ్వీ సత్యదేవ్‌తోపాటు దివ్యాంగ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, సోమవారం ఉండవల్లిలోని నివాసంలో ఐఐటి, ఎన్ఐటి, ట్రిపుల్ ఐటి వంటి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన దివ్యాంగ విద్యార్థులను కలిసి మంత్రి లోకేష్ అభినందనలు తెలియజేయనున్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డి

>> షర్మిల ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ,లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీని, పిసిసి ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆహ్వానించారని వారు తెలిపారు.అయితే టిజి సిఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు సంబంధించి ఇంకా అధికారిక షెడ్యూల్ విడుదల కావాల్సి ఉంది.

# గుంతకల్లు రైల్వే లంచం ఉదంతం

## 13 మందిపై కేసులు నమోదు : సిబిఐ

**గుంతకల్లు రైల్వే, జులై 7 ప్రభాతవార్త:** కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన ఒకసంస్థ డైరెక్టర్ (ప్రైవేట్ వ్యక్తి)నుంచి రూ.11 లక్షలు రూపాయలు నగదు, నగలు లంచం తీసుకుంటున్న కేసుకు సంబంధించి, రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పని చేస్తున్న డిఆర్ఎం, సీనియర్ డిఎఫ్ఎం, పూర్వపు సీనియర్ డిఇఎన్ కోఆర్డినేషన్‌లతో సహా ఐదుగురు పబ్లిక్ సర్వెంట్స్‌తోపాటు మరో ఇద్దరుప్రైవేటు వ్యక్తులను కలిపి మొత్తం ఏడుగురు నింధితులను అరెస్టు చేసినట్లు సిబిఐ వెల్లడించింది. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకై టెండర్లు నిర్వహించారని ఆయా టెండర్లను త్వరితగతిన ప్రాసెస్ చేయడంతోపాటు, వాటిని మంజూరు చేసేందుకు, బిల్లులను క్లియర్ చేసేందుకు లంచాలు తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలపై డిఆర్ఎం సహా ఇద్దరు రైల్వే అధికారులు, మరో ఇద్దరు రైల్వే ఉద్యోగులు, బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్; ఆధారిత సంస్థ గుంతకల్లు ప్రతినిధి, బెంగుళూరుకు చెందిన మరో రెండు సంస్థల ప్రతినిధులు, హైదరాబాద్‌కు చెందిన ఒక సంస్థ ప్రతినిధి, మరో ఇద్దరు ప్రైవేటు వ్యక్తులు, గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారని వెరసి ఈ కేసులో మొత్తం 13 మంది నింధితులపై కేసు నమోదు చేసినట్లు సిబిఐ అధికారికంగా వెల్లడించింది. ఈ కేసులో డిఆర్ఎం టెండర్ మొత్తం 0.5 శాతం చొప్పున బంగారు ఆభరణాల రూపంలో అక్రమ తృప్తిని కోరినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొంటు డిఆర్ఎం నివాసంలో జరిగిన సెర్చ్ ఆపరేషన్‌లో లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగులు లంచం మొత్తం, నగదు పంపిణీ చేసిన వ్యక్తులపై ఆరోపణలు చేశారని సిబిఐ తెలిపింది. అలాగే అప్పటి సీనియర్ డిఇఎన్ కో-ఆర్డినేషన్ ఇరవై లక్షల రూపాయలు సార్వత్రిక ఎన్నికల అనంతరం నిందితుడైన ప్రైవేట్ వ్యక్తి సీనియర్ డిఎఫ్ఎం, ఏడిఆర్ఎంలకు ఒక్కొక్కరికి పది లక్షల రూపాయల చొప్పున చెల్లించేందుకు నిర్ణయించారని, అంతేకాకుండా ఆరోపణలు ఎదుర్కొంటున్న బెంగుళూరుకు చెందిన కంపెనీకి చెందిన నింధితుడైన ప్రతినిధికి పది లక్షల రూపాయలు చెల్లిస్తే సరి లేని పక్షంలో తమ పనిలో ఆటంకాలు సృష్టిస్తామని అప్పటి సీనియర్ డిఇఎన్ బెదిరించారని సిబిఐ వర్గాలు తెలిపాయి. ఎల్‌సి నెంబర్ 125కి సంబంధజంచి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ డిఎఫ్ఎంకు 10 లక్షల రూపాయలు, ఆఫీస్ సూపరింటెండెంట్‌కు లక్ష రూపాయలు, కార్యాలయానికి యాభై వేల రూపాయలు చొప్పున బెంగుళూరుకు చెందిన కంపెనీ డైరెక్టర్ బట్వాడాచేశారని,అతనితోపాటు హైదరాబాద్‌కు చెందిన నింధితుడైన ప్రైవేట్ వ్యక్తి పట్టుపడ్డారని, గుంతకల్లు, అనంతపురం నెల్లూరు, తిరుపతి, హైదరాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరులలో నిర్వహించిన సోదాలలో నేర ఆరోపణలకు సంబంధించిన పత్రాలు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, విచారణ కొనసాగుతుందని సిబిఐ తన ప్రకటనలో వివరించింది.

# టిటిడిలో అక్రమాల ప్రకంపనలు

>> రేపుతోంది. ఆలయాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు పేరుతో నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు కూడా లేకపోలేదు. తిరుమల తిరుపతి దేవస్థానమ్ నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్ నిధులు దుర్వినియోగం అయ్యాయనే ఆరోపణలపై ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇప్పుడు మరింత లోతుగా విచారణ సాగిస్తున్నారు. ఇప్పటికే ఈ ట్రస్ట్ ద్వారా నిర్మించిన ఆలయాల్లో ఓ సేవాసంస్థ భాగస్వామ్యంపై కూడా విచారణ సాగనుందని తెలుస్తోంది. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా గత ఐదేళ్లలో టిటిడికి అందిన ప్రతిపాదనలు, వాటిలో ఎన్ని ఆమోదించారు, ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మించారు, ఏఏ ఆలయాలకు ధూపదీపనైవేద్యాలకు నెలకు 5వేల రూపాయలు చెల్లిస్తున్నారు అనే ఆధారాల రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. టిటిడిలో ఉన్న విజిలెన్స్ సెక్యూరిటీ సివిఎస్ఒ, అదనపు సివిఎస్ఒ, విఎస్ఒల పర్యవేక్షణ ఉందా?దీనిపై అజమాయిషీ ఎందుకు చేయలేదనేది ప్రభుత్వ విజిలెన్స్ విచారణకు బలాన్ని చేకూరుస్తున్నాయి. ఇదివరకు టిటిడి చరిత్రలో జరగని విధంగా అనేక అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయలు నిధులు విచ్చలవిడిగా పలు అభివృద్ధి పనుల పేరుతో మంజూరుచేసి, ఇంకా పనులు మొదలుపెట్టని వాటి విషయంలో నిధులు స్వాహా చేశారా?అనే అంశాలుకూడా చర్చనీయాంశంగా మారాయి.

## వారం - వర్జ్యం

తేది : 08-07-2024, సోమవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ పూర్తి
పుష్యమి ఉ.6.02
వర్జ్యం రా.7.48-9.32
దు.ము.12.47-1.39, 2) ము.3.24-4.16
శుభసమయం : ఉ.9.40-10.30,
సా.5.00-5.45
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యులలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. ఉద్యోగులకు పదోన్నతులు పొందుతారు.

**వృషభం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. విందు, వినోదాలు. యత్నకార్యసిద్ధి.

**మిథునం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఋణాలు కొంత వరకు తీరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**సింహం:** పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు.

**కన్య :** నూతనోత్సాహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివా దాలు పరిష్కరించుకొంటారు. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి.

**వృశ్చికం:** మిత్రుల నుండి ఒత్తిడులు పెరిగిన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మకరం:** పనుల్లో ఆటంకాలు ఏర్పడిన అధిగమిస్తారు. ఇంటాబయటా చికాకులు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆర్థిక పరిస్థితి అభివృద్ధి సాధిస్తారు.

**మీనం :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన మిత్రుల సాయం అందుతుంది. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.10/-

DrawDate on:07/07/24

NAGARAJA SERIES Dr No:1
1st Prize Rs.5000/- NA 796659
2nd Prize Rs.1000000/- 997193
3rd Prize Rs.7000/- 17634
4th Prize Rs.3500/-
05178 08779 29181 38863 53448
53519 62890 80386 83799 85523
5th Prize Rs.200/-
2048 2707 4061 4517 5370
6960 7073 7309 7932 9674
6th Prize Rs.100/-
1124 1310 2135 2360 3747
5742 6157 6378 9423 9928
7th Prize Rs.50/-
070 182 272 366 459
526 650 759 803 912
8st Prize Rs.100000/- 796659
9st Prize Rs. 50000/- 96659
10st Prize Rs. 30000/- 6659
11st Prize Rs. 1000/- 659
12st Prize Rs. 100/- 59
13st Prize Rs. 10/- 9

SINGAM SERIES Dr No:1
1st Prize Rs.5000/- SG 430923
2nd Prize Rs.1000000/- 599456
3rd Prize Rs.7000/- 40281
4th Prize Rs.3500/-
07595 28067 31908 39446 46385
52777 78191 81324 94383 97186
5th Prize Rs.200/-
1094 4007 4360 6030 6477
7078 7486 7593 9123 9346
6th Prize Rs.100/-
0723 1822 2045 2150 4489
5364 5455 5514 5590 7467
7th Prize Rs.50/-
075 107 299 341 460
518 631 716 830 975
8st Prize Rs.100000/- 430923
9st Prize Rs. 50000/- 30923
10st Prize Rs. 30000/- 0923
11st Prize Rs. 1000/- 923
12st Prize Rs. 100/- 23
13st Prize Rs. 10/- 3

DrawDate on:07/07/24

KUIL SERIES Dr No:1
1st Prize Rs.5000/- KE 827349
2nd Prize Rs.1000000/- 814349
3rd Prize Rs.7000/- 50875
4th Prize Rs.3500/-
02895 24729 42104 45310 59350
66047 66858 66890 84754 99643
5th Prize Rs.200/-
1926 2387 2402 2773 3497
5137 6771 7343 9340 9728
6th Prize Rs.100/-
0822 1725 2109 2135 2755
7178 8556 9232 9586 9753
7th Prize Rs.50/-
019 117 274 342 466
583 604 783 857 930
8st Prize Rs.100000/- 827349
9st Prize Rs. 50000/- 27349
10st Prize Rs. 30000/- 7349
11st Prize Rs. 1000/- 349
12st Prize Rs. 100/- 49
13st Prize Rs. 10/- 9

ROSA SERIES Dr No:1
1st Prize Rs.5000/- TB 380646
2nd Prize Rs.1000000/- 771340
3rd Prize Rs.7000/- 43497
4th Prize Rs.3500/-
12703 13020 39374 43437 64003
83213 85018 87470 92095 99699
5th Prize Rs.200/-
0962 1873 4036 5015 5101
5274 6326 6747 9578 9974
6th Prize Rs.100/-
0745 2931 3728 3805 4577
7314 7729 8485 9207 9466
7th Prize Rs.50/-
089 182 287 351 401
524 655 738 892 924
8st Prize Rs.100000/- 380646
9st Prize Rs. 50000/- 80646
10st Prize Rs. 30000/- 0646
11st Prize Rs. 1000/- 646
12st Prize Rs. 100/- 46
13st Prize Rs. 10/- 6

DrawDate on:07/07/24

DEAR SERIES Dr No:1
1st Prize Rs.5000/- CL 282234
2nd Prize Rs.1000000/- 136725
3rd Prize Rs.7000/- 97368
4th Prize Rs.3500/-
06182 37974 47041 53290 60018
75074 76174 82913 93609 98936
5th Prize Rs.200/-
2527 2876 3017 3190 3542
5573 5710 9359 9401 9593
6th Prize Rs.100/-
1802 2768 3687 5065 5496
5658 7672 7701 8347 8800
7th Prize Rs.50/-
043 198 287 305 461
562 607 722 808 902
8st Prize Rs.100000/- 282234
9st Prize Rs. 50000/- 82234
10st Prize Rs. 30000/- 2234
11st Prize Rs. 1000/- 234
12st Prize Rs. 100/- 34
13st Prize Rs. 10/- 4

ABBLE SERIES Dr No:1
1st Prize Rs.5000/- EK 208442
2nd Prize Rs.1000000/- 627929
3rd Prize Rs.7000/- 09778
4th Prize Rs.3500/-
06135 12371 32252 37639 44223
77748 82718 87032 93788 99212
5th Prize Rs.200/-
0728 1637 2183 2318 3980
4898 6021 6095 7779 9263
6th Prize Rs.100/-
1308 1441 1616 1934 5345
5958 6473 7463 8433 8606
7th Prize Rs.50/-
014 103 244 355 413
585 649 798 873 918
8st Prize Rs.100000/- 208442
9st Prize Rs. 50000/- 08442
10st Prize Rs. 30000/- 8442
11st Prize Rs. 1000/- 442
12st Prize Rs. 100/- 42
13st Prize Rs. 10/- 2

THE GOVERNMENT OF BODOLAND
Results of 07/07/2024
M.R.P. ₹.2/-

DrawDate on:07/07/24

THANGAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 383933
2nd Prize Rs.7000/- 68700
3rd Prize Rs.3500/-
16489 16776 29893 37089 51458
52136 57836 57842 67854 89669
4th Prize Rs.200/-
0688 3887 5193 5485 7323
7589 7800 7864 9619 9877
5th Prize Rs.100/-
0775 1406 1515 3562 3815
5615 6572 8283 8354 8496
6th Prize Rs.50/-
006 195 259 340 449
541 695 761 813 949

NALLANERAM SERIES Dr No:1
1st Prize Rs.100000/- 592659
2nd Prize Rs.7000/- 29210
3rd Prize Rs.3500/-
03283 25604 32531 38811 40131
64705 69622 77268 81209 91899
4th Prize Rs.200/-
0872 1664 2122 2417 3575
5401 5412 7702 8292 8861
5th Prize Rs.100/-
1922 3541 5020 5296 5517
6065 9495 9567 9580 9655
6th Prize Rs.50/-
066 130 233 390 428
515 693 726 821 979

DrawDate on:07/07/24

KUMARAN SERIES Dr No:1
1st Prize Rs.100000/- 845408
2nd Prize Rs.7000/- 27121
3rd Prize Rs.3500/-
03877 05967 11694 17174 24520
66354 66845 74083 80000 99039
4th Prize Rs.200/-
0923 1322 3749 4738 4884
5045 5599 7311 8030 9637
5th Prize Rs.100/-
0825 1092 2013 2530 3978
4509 5282 7571 8975 9264
6th Prize Rs.50/-
084 110 210 307 411
575 666 775 835 912

VISHNU SERIES Dr No:1
1st Prize Rs.100000/- 647101
2nd Prize Rs.7000/- 37359
3rd Prize Rs.3500/-
05635 07941 17828 32479 35744
41167 53604 72409 85613 90507
4th Prize Rs.200/-
0260 1455 1744 1995 2501
3370 4856 6330 7705 8719
5th Prize Rs.100/-
1764 2057 2980 3382 6700
7362 7701 7758 9286 9478
6th Prize Rs.50/-
075 156 292 340 447
581 600 799 874 949

DrawDate on:07/07/24

SWARNALAXMI SERIES Dr No:1
1st Prize Rs.100000/- 863794
2nd Prize Rs.7000/- 96690
3rd Prize Rs.3500/-
17189 28297 39577 41322 52131
52646 63163 74259 85694 96368
4th Prize Rs.200/-
0044 0307 2222 3073 4182
4508 4797 5049 7558 7880
5th Prize Rs.100/-
0535 0714 2970 3025 3228
4581 5223 5917 8353 8365
6th Prize Rs.50/-
095 172 277 364 412
564 674 788 812 939

LION SERIES Dr No:1
1st Prize Rs.100000/- 351323
2nd Prize Rs.7000/- 95329
3rd Prize Rs.3500/-
16728 27412 38513 49389 51507
62731 73740 84392 84733 95561
4th Prize Rs.200/-
0480 0602 2706 4310 4354
4617 5839 6151 6536 7201
5th Prize Rs.100/-
0751 0970 1474 2049 4118
4645 4732 5168 9940 9994
6th Prize Rs.50/-
065 149 221 374 414
555 636 753 899 986

8-7Pg3exHMNWJQE.qxd:8-7Pg3exHMNWJQE.qxd 1/1/02 6:34 AM Page 1





## భారీ వర్షాలతో మునిగిన ఆకుమడులు


### ఆరంభంలోనే సార్వాకు ముంపు గండం

### కారెలతో నీరు తోడుతున్న రైతులు

**ప్రభాతవార్త: నరసాపురం:** గత వారం రోజులుగా గోదావరి పరివాహక ప్రాంతంలో వర్షాల జోరు పెరిగింది దీంతో ఈ వారంలో వేసిన ఆకు మడులకు వానగండం మొదలైంది. కుక్కునూరు, పోలవరం, జీలుగుమిల్లి, వేలేరుపాడు ప్రాంతాల లోను నరసాపురం, మొగల్తూరు, భీమవరం, ఉండి ప్రాంతాలలోను రోజు రాత్రివేళ వర్షం 6 నుంచి 10 సెంటిమీటర్ల నమోదవుతుంది. ఏలూరు జిల్లాలో ఆదివారం ఉదయం భీమడోలు మండలంలో అత్యధిక వర్షపాతం నమోదయ్యింది భీమడోలులో 78.2 మిమి, కొయ్యలగూడెంలో 66.4మిమి పెదవేగిలో 64.4మిమి, దెందులూరులో 46.2మిమి వర్షపాతం నమోదయ్యింది. పశ్చిమ జిల్లాలో నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, గణపవరంతో పాటు తాడేపల్లిగూడెంలో 78.8మిమి, పెంటపాడులో 57.2మిమి వర్షపాతం నమోదయ్యింది. ఆదివారం తణుకు, నల్లజర్ల బేసిన్‌లో అత్యధిక వర్షం కురిసింది. గతం వారంరోజుల్లో తీరప్రాంతంలో దాదాపు 40నుండి 50 సెంమీ వర్షపాతం నమోదయ్యింది అధిక వర్షాలతో లేటుగా వేసిన ఆకుమడులు పనికిరాకుండా పోయాయి. ఆరంభంలోనే ఆకుమడి ఖర్చు దాదాపు 4వేల రూపాయలు ఎకరం పంటకు సరిపడే ఆకుమడి పోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జూన్ మొదటి వారంలో ఆకుమడులు వేద్దాం అనుకుంటే కాలువలు వదల్లేదు. వడగాల్పులు కూడా భీకరంగా వీచాయి దీంతో ఆకుమడులకు రైతులు ఉపక్రమించలేకపోయారు పైగా మే రెండవ పక్షం నుండి తోలిన ధాన్యానికి ప్రభుత్వం నుంచి రైతు ఖాతాల్లోకి నగదు జమ కాలేరు. దాల్వా ఖర్చులతో అప్పులు పాలైన రైతులకు సార్వాకు పెట్టుబడిలేక విలవిల్లాడారు దీంతో సార్వా ఆకుమడులు పశ్చిమ డెల్టా కాలువ శివారు ప్రాంతాలలో ఆలస్యమైపోయాయి. ఇప్పుడు పంట కాలువలు, మురుగు కాలువలు ఎదురుపొడవడంతో చేలల్లో నీరు డ్రైయిన్ కావడంలేదు ఈ ఫలితంగా ఆకుమడులు ముంపుబారిన పడ్డాయి వర్షాలు వెలిసాక మెరక ప్రాంతాల్లోని ఆకు తెచ్చుకుని ఊడ్చుకోవాలి వేరే దారిలేదని రైతులు వాపోతున్నారు. పగలు కష్టపడి కారెంతో నీరు తోడిన తిరిగి రాత్రి పడుతున్న వర్షంతో నష్టం మొదటికోస్తుందని ఆవేదన చెందుతున్నారు.

# బాయిలర్ పేలిన ఘటనపై సిఎం చంద్రబాబు ఆరా

**విజయవాడ, జూలై7, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగా రంలో బాయిలర్ పేలిన ఘటనపై సీఎం నారా చంద్ర బాబు నాయుడు ఆరా తీసారు. ప్రమా దంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్యంపై సీఎంవో అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు గల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వడంతో పాటు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు కంపెనీ నుండి పరిహారం అందేలా చూడడంతో పాటు ప్రభుత్వం నుండి కుడా సాయం అందిస్తామని సీఎం చంద్రబాబు



నాయుడు అన్నారు, ఎన్టీఆర్ జిల్లా బోదవాడలోని సిమెంట్ కర్మాగారంలో బాయిలర్ పేలడంతో దాదాపు 15 మంది కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని బిహార్, ఉత్తం ప్రదేశ్, మధ్యప్రదేశ్ వాసులుగా గుర్తించారు. క్షతగాత్రులను జగ్గయ్యపేట, విజయవాడ ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాయిలర్ పేలిన ఘటనలో క్షతగాత్రులను అల్ట్రాటెక్ సిమెంటు కంపెనీ యాజమాన్యం పట్టించుకోకపోవడంతో గ్రామస్తులు ఆగ్రహంతో కంపెనీ కార్యాలయంపై దాడి చేసి అద్దాలను ధ్వంసం చేసారు. ఘటనా స్థలంలో విచారణ చేపట్టిన పోలీసుల వివరాలు నమోదు చేసారు. ఘటనలో బాధితులను, వారి కుటుంబాలను శాసనసభ్యుడు శ్రీరాం తాతయ్య, మాజీ ఎంఎల్ఏ సామినేని ఉదయ భాను పరామర్శించారు.

# ఉచిత ఇసుక పారదర్శకంగా ఉండాలి

### స్టాక్ పాయింట్లను పరిశీలించిన కలెక్టర్ మరియు జెసి

### ఒకరికి 20 టన్నుల ఇసుక మాత్రమే సరఫరా



ఇసుక స్టాక్‌పాయింట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** ఉచిత ఇసుక సోమవారం నుంచి అమలుకానుంది ఇందుకు సంబంధించి ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, ఎస్పీలు సంయుక్తంగా ఉచిత ఇసుక సరఫరాపై మార్గదర్శకాలను సూచించారు ఏలూరు జిల్లాలో ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సిబ్బందితో కలిసి పరిశీలించారు. గనుల శాఖాధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. నిడదవోలు, కుక్కునూరు స్టాక్ పాయింట్ల నుండి ఇసుకను చేబ్రోలు పాయింట్‌లకు తెచ్చికోవాలన్నారు ఒక వ్యక్తికి ఆధార్ కార్డు ప్రామాణికంగా 20 టన్నుల ఇసుక మాత్రమే అందజేయాలన్నారు. నిల్వ చేసిన ఇసుకలో ఉన్న లోపాలను గుర్తించి గనుల శాఖ సర్వేయర్‌కు షోకాజ్ నోటీస్‌లు జారీచేయమని అధికారులను ఆదేశించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి కుక్కునూరు మండలం వింజారం ఇసుక స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. వేలేరుపాడు మండలంలో మూడు స్టాక్ పాయింట్‌లు, కుక్కునూరు మండలంలో మూడు స్టాక్ పాయింట్ల ద్వారా ఉచిత ఇసుక సరఫరాకు మార్గం సుగమం చేసారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ ఇసుక రీచ్ నుండి డిపో వరకు ఇసుకను తేవడం జరుగుతుందన్నారు. మెట్రిక్ టన్నుకు లోడింగ్ చార్జీలు రూ.30, సీనరేజ్ చార్జీలు రూ.88 ఉంటాయని దీనికి అధనంగా జిఎస్‌టీతో కలిపి రమారమి రూ.152 వరకు ఉండవచ్చునన్నారు. ప్రతి మండలంలో తహాశీల్దార్లను, స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఎవరు మొదట వస్తే వారికి ఇసుక ఇచ్చే పద్ధతి అమలు చేస్తామన్నారు. రీచ్‌లకు వెళ్లే రహదారులను కూడా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

# సమతాసైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన

**విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ కార్యాచరణ రూపకల్పన చేశామని త్వరలో వెల్లడిస్తామని రాష్ట్ర సమతా సైనిక్‌దళ్ రాష్ట్రాధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది పాలేటి మహేశ్వరరావు వెల్లడించారు. ఆదివారం విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమావేశంలో చర్చించిన అంశాలను



కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న మహేశ్వరరావు

వివరించారు. గత జగన్ ప్రభుత్వం దళిత, బడుగు, బలహీన వర్గాలపై చూపిన నిరంకుశ వైఖరి విడనాడాలన్నారు. ఇప్పటికి వైసిపికి చెందిన నేతలు, ఎమ్మెల్యేలు అహంకార పూరిత మాటలు, విద్వేషపూరిత రెచ్చగొట్టే ప్రసంగాలకు దూరంగా వుండాలన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి మహిళలకు ఇచ్చే పెన్షన్‌ను పెంచిన చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలుతెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు, క్రమశిక్షణసంఘ అధ్యక్షులు గొల్ల వరప్రసాద్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎటిఎం నుండి రూ.25 లక్షలు దోపిడి

### గ్యాస్ కట్టర్లతో ఎటిఎం మిషన్ డోర్లు కట్ చేసిన దుండగులు

### కారులో నగదు తీసుకుని పరార్

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ మణికంత చందోలు




దోపిడికి గురైన ఎటిఎం సెంటర్, ఎటిఎం కేంద్రంలో ముసుగులు వేసుకుని దోపిడికి పాల్పడుతున్న దుండగులు

**చిత్తూరు(గుడిపాల), జులై 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలోని గుడిపాల ఎంపిడిఓ కార్యాలయం సమీపంలోని ఎస్బీఐ ఎటిఎం దోపిడికి గురైంది. దోపిడి దొంగలు ఆదివారం తెల్లవారుజాము 3.30 గంటలకు ముసుగులతో ఎటిఎం కేంద్రంలోకి ప్రవేశించి గ్యాస్ కట్టర్‌తో ఎటిఎం మిషన్ డోర్లను కట్ చేసి రెండు ఎటిఎం మిషన్ల నుండి రూ.25.90 లక్షల నగదును దోచుకెళ్ళిపోయారు. ఈ దోపిడిలో ముగ్గురు దుండుగులు ముసుగులు వేసుకొని పాల్గొన్నట్లు సిసి కెమెరా ఫుటేజ్‌లో తేలింది. ఎటిఎం దోపిడి విషయం పోలీసులకు సమాచారం అందడంతో హుటాహుటిన అక్కడికి చిత్తూరు నగర డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రవిశంకర్‌రెడ్డిలు ఘటనా స్థలం చేరుకొని పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంత చందోలు అక్కడికి చేరుకుని సిసి కెమెరా ఫుటేజ్, బ్రేకింగ్ అలారం, సెన్సార్లను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మణికంత చందోలు మాట్లాడుతూ సిసి కెమెరా ఫుటేజ్ ఆధారంగా ఎటిఎం సెంటర్‌లో ముగ్గురు ముసుగు వ్యక్తులు వచ్చి దోపిడికి పాల్పడ్డారని, కారు సహాయంతో దోచుకున్న నగదుతో పరారైనట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. అలాగే ఎటిఎం కేంద్రంలో ఎటిఎం సెంటర్‌లోని సిసి కెమెరాలు, స్ప్రే పెయింట్లు వేసి అన్ని పవర్ కేబుల్స్‌ను దుండగులు కట్ చేయసి ఈ దోపిడికి పాల్పడ్డారని తెలిపారు. ఈ దోపిడి ఘటనకు సంబంధించి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్పీ మణికంత చందోలు పేర్కొన్నారు.

ఈ దోపిడికి పాల్పడిన వారిని పట్టుకోవడానికి సాంకేతికతతో కూడిన ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి తమిళనాడు, కర్నాటక ప్రాంతాల్లోని సిసి కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేసినట్లు తెలిపారు. సిసి కెమెరా ఫుటేజ్, బ్యాంకు అధికారుల సమన్వయంతో దోపిడి దొంగలను పట్టుకొంటామని ఆయన పేర్కొన్నారు. అనం తరం ఎస్పీ బ్యాంకు అధికారులతో మాట్లాడుతూ సెక్యూరిటీ వ్యవస్థను మరింత పటిష్టం చేయా ల్సిన అవసరం వుందన్నారు. ఎటిఎం కేంద్రాల్లో అలారం, సెన్సార్లు సమర్థవంతంగా పని చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బ్యాంకు అధికారులు సైతం పక్కాగా చర్యలు తీసుకోవా లన్నారు. ఈ కేసును గుడిపాల ఎస్ఐ నరేంద్ర కుమార్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీకాళహస్తీశ్వరాలయం

**శ్రీకాళహస్తి, జూలై 7 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లా డింది. ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు. అలాగే ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలు, అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి. నెల రోజులుగా ఆలయంలో సంస్కరణలు, కొత్త ఇఓ పరిపాలనపై కొరడా ఝుళిపించటంతో వచ్చిన భక్తులు సత్వర సుదర్శనం చేసుకుంటున్నారు. గతంలో ఆలయం నిండా దళారులు రాజ్యమేలే వారు. ఆలయ రెగ్యూలర్ ఉద్యోగులు కూడా ఆభద్రతా భావంతో రోజూ ఉద్యోగం చేయటం దిన దిగ గండంగా భావించే వారు. ప్రస్తుతం ఆలయ ఆవరణలో దళారులకు చెక్ పెట్టారు. దళారి కనబడితే రెగ్యూలర్ ఉద్యోగుల కు ముప్పు ఉండటంతో వారు బాధ్యతా యుతంగా వ్యవహారిస్తున్నారు. ఎవ్వరైనా సరే టిక్కెట్టు కొనుగోలు చేసి ప్రవేశించాల్సిందే అన్న నిబంధనలను ఆచరిస్తున్నారు.

**నిత్యం పరిశీలనలు:** శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆర్‌జెసి మూర్తి నిత్యం పరిశీలనలతో సిబ్బందిలో భయం పుట్టిస్తున్నారు. ఆయన ఓ సామాన్యభక్తునిలా రాహుకేతుదోష నివారణ మండపం, క్యూలైన్లలో పర్యవేక్షిస్తున్నారు. అంతేకాక సెల్‌ఫోన్ కౌంటర్ల వద్ద ఇఓ పరిశీలనలు జరపటంతో కొంత వరకు పరిపాలన కుదుటపడుతుంది. ముఖ్యంగా ఆదివారంసాయంత్రం రాహుకేతుదోష నివారణ పూజలకోసం భక్తులు మధ్యాహ్నాం 2 గంటల నుంచే రాహుకేతుదోష నివారణ పూజా టిక్కెట్లు కోసం నిరీక్షిస్తూ కానబడ్డారు. ఆలయాధికారులు అందించిన సమాచారంమేరకు రాహుకేతుదోష నివారణ




రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భక్తులు

పూజలు 4707 జరిగినట్లు తెలిపారు. ఇక దళారులను కట్టడి చేయటంతో ప్రత్యేక దర్శనం ప్రవేశ టిక్కెట్లను 5172మంది కొనుగోలు చేసనట్లు వివరించారు. స్వామి అమ్మవార్ల అభిషేకాలు 101జరగగా సాయంత్రం పరిమితంగా నిర్వహించే మహాన్యాస పూర్వక ఏకాదశ అభిషేకాలకు33మందినిఅనుమతించినట్లు ప్రకటించారు.

**అంతర్గత బదలీలపై అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆరునెలల తరువాత ఆమలు జరిగిన అంతర్గత బదిలీలపై సిబ్బందిలో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. ఆలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ మండపం రూ.500ల మండపంలో ఒకే కుటుంబానికి చెందిన వేదపండితులకు అవకాశం కల్పించారనే విమర్శలు, అసంతృప్తి సిబ్బందిలో చోటు చేసుకుంది. వేదపారాయణం చేసే వారిని రాహుకేతు దోష నివారణ మండపంలో ఒకే కుటుంబంలోని అందరికి అవకాశం కల్పించటం పట్ల తీవ్ర అసంతృప్తి చోటుచేసుకుంది. మరి ఈ నిర్ణయం అధికారులదా? పాలకులదా? అనేది చర్చనీయాంశంగా మారింది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**తిరుమల, జులై 7 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. ఆదివారంఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత అను రాధపాడ్వాల్, టిడిపి ఎంఎల్ఎ గుమ్మనూరు జయరామ్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 10వతేదీన 12వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం సాక్షాత్తు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం 12వ విడత అయోధ్య కాండ అఖండపారాయణం జరగనుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు అయోధ్య అఖండపారాయణం 141 శ్లోకాలు నిరంతరాయంగా వేదపండితులు పారాయణం చేయనున్నారు. 45వ సర్గనుండి 49వసర్గ వరకు 141శ్లోకాలు, ఆద్యంతంభక్తిభావాన్ని చాటనుంది.

## వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలి

### భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి

### కేంద్ర సమాచార సహాయమంత్రి డాక్టర్ మురుగన్

**తిరుమల, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వికసిత్ భారత్ సంకల్పం నెరవేరి, భారతదేశం అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు కేంద్రసమాచార ప్రసారశాఖ సహాయమంత్రి డాక్టర్ ఎల్.మురుగన్ తెలిపారు. దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో సంపదతో విలసిల్లాలని ఆకాంక్షించారు. మూడవ సారి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం రావడం ఒక గొప్ప చారిత్రాత్మక ఘట్టమన్నారు. కేంద్రమంత్రి వర్గంలో తమిళనాడు నుండి తనకు ప్రాతినిధ్యం కల్పించిన మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తమిళప్రజలు, దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో విలసిల్లాలని, 2047 ప్రధాని వికసిత్ భారత్ సంకల్పం నెరవేరాలని కోరారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి



తిరుమలకు వచ్చిన కేంద్రసహాయమంత్రి డాక్టర్ మురుగన్ ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 16నుండి తిరుపతి గోవిందరాజస్వామి జ్యేష్టాభిషేకాలు



**తిరుమల, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో ఈనెల 16వతేదీ నుండి 18వరకు మూడురోజులు జ్యేష్టాభిషేకాలు జరగనున్నాయి. ఏడాదిలో మూడురోజులు ఉత్సవ మూర్తులకు స్వర్ణకవచాలు తొలగించి శుద్ధిచేసి తిరిగి అయర్చుతారు. అబిదేయక అభిషేకాల్లో తొలిరోజు 16వతేదీ మంగళవారం కవచాదివాసం, 17 కవచప్రతిష్ట, 18న కవచ సమర్పణ నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలుసందర్భంగా మూడురోజులు ఉదయం ఆలయంలో మహా శాంతి హోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయంస్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, తిరువీధి ఉత్సవం ఉంటాయి. ప్రతిఏడాది ఆషాడమాసం జ్యేష్టానక్షత్రం రోజుఆలయంలో జ్యేష్టాభిషేకాలు నిర్వహిస్తారు.

## స్వామిని చూడాలంటే పైసలు ఇవ్వాల్సిందే!

### సర్వదర్శనం తీసేసిన హాథీరాంజీమఠం నిర్వాహకులు

**తిరుమల, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవాలయాల్లో భక్తులు ఆయా దేవతలను దర్శించుకుని తమ కోర్కెలు విన్నవించి కానుకలు హుండీలో సమర్పించడం ఆనవాయితీ. అయితే తిరుమల పుణ్యక్షేత్రంలోని పాపవినాశనం మార్గంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో హథీరాంజీమఠం నిర్వాహకులు అందుకు భిన్నంగా ఇక్కడ సామాన్యభక్తుల నుండి దర్శనం పేరుతో డబ్బులు వసూలుచేస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. తిరుమలలో ప్రసిద్ధ స్థానిక ఆలయాలు, తీర్థాలు ఉన్నాయి. వీటిని దర్శించడానికి తిరుమలకు వచ్చిన ఇతర రాష్ట్రాల యాత్రికులు ఆసక్తిచూపుతుంటారు. తిరుమలలో జాపాలి ఆంజనేయస్వామి ఆలయం, వేణుగోపాలస్వామి ఆలయాలను హథీరాంజీమఠం నిర్వహిస్తుంది. మఠం తరపున కస్టోడియన్, మహంతులు వీటి నిర్వహణ చూడటంతో భక్తుల



నుండి దర్శనాల పేరుతో ప్రత్యేక, సాధారణ క్యూలైన్లపేరుతో డబ్బులు వసూలుచేసి భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించడంలేదు. ఉచిత ప్రవేశం అనుమతిలేదని సిబ్బంది భక్తులకు నిరాకరిస్తున్నారని, ఆలయంలో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



## తిరుపతి గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడండి

### నెల్లూరులో మంత్రి ఆనంను కలసిన గంగమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ మునికృష్ణ

**తిరుపతి, జులై 7ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాలకే తలమానికంగా ఉన్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని మరింత ప్రాశస్త్యం చెందేలా చూడాలని, ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా సహకారం అందించాలని రాష్ట్రమంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆలయ మాజీ ఛైర్మన్ ఆర్‌సి మునికృష్ణ కోరారు. గంగమ్మతల్లి విశిష్టత గురించి మంత్రికి విన్నవించారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్‌గా చేసిన అభివృద్ధి గురించి వివరించారు. గంగమ్మ ఆలయాన్ని దర్శించాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ మంత్రికి విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రిని తొలిసారి కలవడంతో దుశ్శాలువతో సన్మానించి, శ్రీవారి తీర్థప్రసాదాలు, గంగమ్మ ప్రసాదాలను అందజేశారు.



జెండా ఆవిష్కరణ అనంతరం కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

## వాడవాడలా ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ వేడుకలు

**విజయవాడ, జూలై 7, ప్రభాతవార్త:** ఎంఆర్‌పిఎస్ 30 ఏళ్ళ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రంలో వాడవాడలా ఆదివారం వేడుకగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ మందా కృష్ణ ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయవాడలో జెండా ఆవిష్కరణ చేసిన ఎంఆర్‌పిఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ పేరెల్లి ఎలీషా మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ళ సుదీర్ఘ కాలంలో ఎస్ రిజర్వేషన్ల వర్గీకరణప్రధాన లక్ష్యంగా పోరాటం చేస్తున్న ఎంఆర్‌పిఎస్ మరోవైపు సమాజశ్రేయస్సుకోసం పలుపోరాటాలను జరిపిందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్‌బియ్యంపెంపు, వృద్దులు, వితంతువుల, దివ్యాంగుల ఫించన్లు పెంపు ఎంఆర్‌పిఎస్ పోరాటం వల్లే జరిగాయన్నారు. ఒకప్పుడు కులం పేరుకూడా చెప్పుకోలేని స్థాయినుండి మేము గర్వంగా చెప్పుకునేలా మందాకృష్ణమాదిగ ఉద్యమాన్ని నడిపారని ప్రశంసించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కేకు కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పిఎస్ నేతలు కె మల్లేశ్వరరావు, ఎం రాంబాబు, వి సురేష్, పి ప్రభుకుమార్, గోపి, శౌరి, డా వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.




## డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామనడం హర్షణీయం

### కోనసీమ ఆహారనిధి అధ్యక్షుడు సతీష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూలై 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లను కూడా ఏర్పాటు చేసి వాటికి ప్రాచుర్యం కల్పిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొనడం పట్ల కోనసీమ ఆహారనిధి వ్యవస్థాపక అధ్యక్షులు వీరంశెట్టి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని ఇరుసుమండలో ఆదివారం కోనసీమ ఆహారనిధి బృందం కృతజ్ఞతా సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో డొక్కా సీతమ్మ ఐదవ తరం వారసుడు డొక్కా భీమశంకర కామేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ 2018లో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో 'మీరు మేము కలుద్దాం.. అన్నార్తుల ఆకలి తీరుద్దాం ' అనే నినాదంతో కోనసీమ ఆహార నిధి ఏర్పాటు చేశామన్నారు. మే నెలలో జరిగిన ఏపీ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా జనసేనాని పవన్ కళ్యాణ్ కోనసీమ, కాకినాడ పర్యటనలో మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లతో పాటు డొక్కా సీతమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారన్నారు. ఈ ఏర్పాట్లు కార్యరూపం దాల్చుతుండటంతో సీతమ్మ ఐదవ తరం వారసుడు డొక్కా భీమ శంకర కామేశ్వరరావు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా లంకల గన్నవరంలో ఉన్న డొక్కా సీతమ్మ ఇంటిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆమెపై ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తీసి సినీ మాధ్యమాల్లో బహుళ ప్రచారం కల్పించాలని రాష్ట్ర పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్‌ను కోనసీమ ఆహారనిధి బృందం పత్రికా ముఖంగా కోరింది. తొలుత లంకల గన్నవరంలోని సీతమ్మ ఇంటిని ఆహారనిధి బృందం సందర్శించి అనంతరం పి.గన్నవరంలోని డొక్కా సీతమ్మ వారధి వద్ద ఉన్న సీతమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలంలోని ఇరుసుమండలో పేదలకు అన్న వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో ఆహారనిధి సభ్యులు గట్టెం వీరు, బందారు సురేష్, పొలిశెట్టి పవన్ మహేష్, రంకిరెడ్డి పండు, బ్రహ్మాజీ, శ్రీనివాస్, చీకట్ల కిరణ్, ఆర్‌కె నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక శోభతో దుర్గమ్మ ఆలయం

### భక్తిశ్రద్ధలతో ఆషాడమాసం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 7, ప్రభాతవార్త :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు ఆషాడం సారెను సమర్పించడానికి ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా దుర్గమ్మ ఆలయ మంతా ఆధ్యాత్మిక శోభలీనింది. విజయవాడ నుండి రామారావు బృందం, జి రమణి బృందం, కె దుర్గాభవాని బృందం, వాగు సెంటర్‌నుండి బి రంగమ్మ బృందం, జమ్మిదొడ్డి నుండి ఘనాచారుల సంఘం, మరియు వందమంది వివిధ ప్రాంతాలకు చెందిన బృందాలు కలిపి బృందాల్లో మొత్తం 1826 మంది భక్తులు పాల్గొని దుర్గమ్మకు సారెను వేదోక్తంగా తీసుకొచ్చారు. కనకదుర్గా నగర్ నుండి ఊరేగింపుగా వారంతా సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహామండపం 6వఅంతస్థుకు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మహామండపం లోని 6వ అంతస్థులోని శ్రీ దుర్గమ్మకు సారెను సమర్పించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు వేదాశీర్వచనాలందించారు.

**శ్రీలలిత, విష్ణు సహస్రనామ స్తోత్ర వైభవం పంపిణీ:** దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు శ్రీ లలితా సహస్ర నామము, శ్రీ విష్ణుసహస్ర నామ వైభవాన్ని వివరిస్తూ పురాణపండ శ్రీనివాస్ రచించిన శ్రీ లలిత విష్ణు సహస్ర నామ స్తోత్ర వైభవం పుస్తక ప్రసాదాన్ని ఇఓ కెఎస్ రామారావు ఆదివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఇఓ మాట్లాడుతూ దుర్గమ్మ భక్తులు ఈ పుస్తక ప్రసాదాన్ని నిత్యం పఠించి శ్రీ స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని కోరారు.



అన్నదానం కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఇఓ కెఎస్‌రామారావు

**లోకరక్షణకు సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం సందర్భంగా సూర్యోపాసన నిర్వహించారు. పూజలనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

**అన్నదానం పరిశీలించిన ఇఓ:** దుర్గమ్మ భక్తులకు రాత్రి వేళ అందజేస్తున్న అన్న ప్రసాదాన్ని ఇఓ పరిశీలించారు. భక్తులతో ముచ్చటించారు.

**దుర్గమ్మకు కూచిపూడి నృత్యార్చన:** దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా కళావేదికపై విశాఖపట్నంకు చెందిన శ్రీ వరసిద్ధి వినాయక కూచిపూడి కళాశాలకు చెందిన నాట్యాచార్యులు జి కనకమహాలక్ష్మి నేతృత్వంలో మూషికవాహన, కాలభైరవాష్టకం, నారాయణ అచ్యుత, కొండలలో నెలకొన్న, అయిగిరినందిని, అష్టలక్ష్మి, బ్రహ్మాంజలి, మహాగణపతిం, శివాష్టకం, జతిశ్వరం, శ్రీమన్నారాయణ, జయము జయము, వినాయక కేత్త్వం, శివస్తుతి, అంబాష్టకం, మంగళహారతులుకు అపూర్వ నృత్యరీతులను పలికిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు.

# జనసేన అధ్యక్షుడితో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు 'పల్లా' భేటీ

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'కూటమి' శ్రేణుల మధ్య సమన్వయం

## అవసరమైన కార్యాచరణ రూపకల్పనకు ఇరు నేతల నిర్ణయం

**అమరావతి,జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ అధ్యక్షుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిశారు. పవన్ ఆహ్వానం మేరకు శనివారం పొద్దుపోయాక పవన్ నివాసంలో ఆయన్నికలిశారు. సుమారు గంటన్నరసేపు ఆత్మీయ సమావేశం సాగింది. రాష్ట్రంలో జనసేన, తెలుగుదేశం పార్టీశ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని ఇరు పార్టీ నేతలు నిర్ణయానికి వచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడా పొరపొచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని నిర్ణయించారు.



రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంత మొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకుని నిలబెట్టుకునేలా క్షేత్రస్థాయిలోవ్యవహరించాల్సిన అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ లక్ష్యం వల్లనే మోడీ ఆశీస్సులతో ఏర్పాటైన కూటమి ప్రభుత్వానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. జనసైనికులు క్షేత్రస్థాయిలో చూపించిన ఉత్సాహం, తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమష్టి కృషి, భారతీయ జనతాపార్టీ అభిమానుల ఆదరణ సమష్టిగా రాష్ట్ర ఓటర్ల తీర్పులో ప్రతిభింబించిందని పవన్ పేర్కొన్నారు. భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజల తీర్పునకు అనుగుణంగా కనీసం దశాబ్దం పాటు ఈ మైత్రి కొనసాగేలా క్షేత్రస్థాయిలో చర్యలు ఉండాలని ఇరువురు నేతలు ఆకాంక్షించారు. దీనికి అనుగుణమైన కార్యాచరణను నిరంతరం తమ పర్యవేక్షణలో అనుసరించేలా చూడాలని నిర్ణయించారు.

ఎక్కడైనా అభిప్రాయ బేధాలు తలెత్తుతాయన్న సూచనలు కన్పించిన వెంటనే వాటిని సరిదిద్దే విధంగా మార్గదర్శకాలు ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన ఇవ్వటం ద్వారా గత పాలనలో జరిగిన అరాచకాన్ని ప్రజలు మరింత అవగతం చేసుకునేలా వ్యవహరించాలని నేతలు నిర్ణయించారు.

## హద్దులు దాటితే చర్యలు

### 'జనసేన' కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ ప్రకటన

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి క్షీణదశకు చేరి, ప్రభుత్వ వ్యవస్థలన్నీ అస్తవ్యస్థమై ఉన్న స్థితిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా పగ్గాలు చేపట్టిన ఎన్డీయే, ప్రభుత్వానికి జనసేన శ్రేణులన్నీ వెన్నుదన్నుగా నిలబడాలని, జనసేన కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ హెడ్ వేములపాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. పార్టీకి చెందిన ఏ ఒక్కరూ ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా మాట్లాడవద్దని పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ దిశానిర్దేశం చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తున్న తరుణంలో పార్టీ నియమ, నిబంధనలను ఉల్లంఘించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీలోని ఎవరు మాట్లాడినా, అధికారుల పనితీరును బలహీనపరిచే విధంగా లేదా ఆధారాలు లేని ఆరోపణలు చేసినా కఠిన చర్యలు తీసుకోవలసిందిగా పార్టీ అధినేత ఆదేశించారని తెలిపారు. ప్రొటోకాల్ ఉల్లంఘించి అధికారిక సమావేశాల్లో పార్టీ నాయకులుగానీ, కార్యకర్తలు గానీ పాల్గొనటం నిబంధనలను ఉల్లంఘించటమే అవుతుందన్నారు. అలాంటివారిపై కూడా చర్యలు తప్పవన్నారు.

తొలుత షోకాజ్ నోటీసు జారీ అవుతుందని, నోటీసుకు సంతృప్తికరమైన సమాధానం రాని పక్షంలో కఠినమైన చర్యలు తప్పవన్నారు. అందువల్ల పార్టీలోని ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్టను ముందుకు తీసుకెళ్లే విధంగా ముందుకు వెళ్లవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## సిమెంట్ పరిశ్రమలో ప్రమాదంపై మంత్రి కొల్లు రవీంద్ర దిగ్భ్రాంతి

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** జగ్గయ్యపేట మండలం బూదవాడలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఆదివారం బాయిలర్ పేలి ఒకరు మృతిచెందటంపై మంత్రి కొల్లు రవీంద్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గాయాలతోచికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. గాయపడినవారిలో నలుగురు కార్మికుల పరిస్థితి విషమంగా ఉందని, వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, కంపెనీ నుంచి కూడా పరిహారం ఇప్పిస్తామని మంత్రి రవీంద్ర తెలిపారు.



# రాజకీయ నేతలపై గౌరవం పెరిగింది: దివ్యాంగ విద్యార్థులు



భరద్వాజ్ నాయుడు, గడ రేష్మిత, కారుమూరి గోకుల్ సాయి, నాగళ్ల వెంకట స్నేహిత, పృధ్వీ సత్యదేవ్, రఘునాథ్‌రెడ్డి, తేజిత చౌదరి

**అమరావతి, జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికారమిచ్చింది ప్రజలకుసేవ చేయటానికి గానీ లేనిపోని బంధనాలు సృష్టించి ఇబ్బందుల్లో నెట్టటానికి కాదని నిరూపించారు మంత్రి నారా లోకేష్ . అధికారయంత్రాంగాన్ని పరుగులు తీయించి, ఇక తమ భవిష్యత్ ముగిసిపోయిందనుకున్న 25 మంది ప్రతిభావంతులైన దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారు. దివ్యాంగ విద్యార్థులకు ఎదరైన సున్నితమైన ఒక సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే వేగవంతంగా సమయస్ఫూర్తితో స్పందించి వారి జావితాల్లో వెలుగులు నింపారు. ఈసందర్భంగా సీట్లు సాధించిన పలువురు విద్యార్థులు వెంటనే స్పందించారు. వారి మాటల్లోనే.

**మెసేజ్ పెట్టిన అర్ధగంటలోనే స్పందించారు: పృథ్వీ సత్యదేవ్,విజయవాడ**

ఐఐటి, మద్రాసు అధికా రులు సీటు తిరస్కరించాక, ఏం చేయాలో పాలు పోలేదు. వెంటనే లోకేష్ అన్నకు వాట్సాప్ మెసేజ్ పెడితే అరగంటలో స్పందించారు. మా సమస్య పరిష్కారం అయ్యేవరకు పేషి అధికారులు నిరంతరం ఫాలో అప్ చేస్తూనే ఉన్నారు. ఇక సీటుపై ఆశలు వదులుకున్న సమయంలో లోకేష్ సార్ భగవంతుడిలా అండగా నిలిచారు. ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు.

**మాలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యం నింపారు: తేజిత చౌదరి, తిరుపతి**

లోకేష్ అన్న చేసిన సాయం మాలాంటి వారిలో కొండంత ఆత్మవిశ్వాసం, ధైర్యాన్ని నింపింది. ఇందుకు ముందుగా ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాం. సార్ చేసిన సాయంతో నా లక్ష్యాన్ని సాధించేందుకు మార్గం దొరికింది. సమస్య చెప్పగానే వెంటనే స్పందించి, ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకున్నారు. సార్ చేసిన సాయానికి ఎలా థ్యాంక్స్ చెప్పాలో నాకు అర్థం కావటం లేదు.

**మా భవిష్యత్‌కు బాటలు వేశారు: రఘునాధరెడ్డి, కడప:** కౌన్సెలింగ్ అధి కారులు కొర్రీ వేశాక ఇక మా భవిష్యత్ ముగి సిందని భావించాం. లోకేష్ అన్న దృష్టికి తీసు కెళ్లి నపుడు నేను న్నాను. అధైర్యప డొద్దు, సమస్య పరిషకరిస్తానని భరోసా నిచ్చారు. నిరంతరం అధికారులతో మాట్లాడి జీవి విడుదల చేసి మా భవిష్యత్‌ను కాపాడారు. ప్రస్తుతం నాకు ఎన్ఐటి, కాలికట్‌లో సీటు వచ్చింది. ఈ ఆనందంలో నాకు నోట మాట రావటం లేదు.

**రాజకీయ నేతలపై గౌరవం పెరిగింది: స్నేహిత, నెల్లూరు:** మంత్రిగా లోకేష్ అన్న పనివిధానం చూశాక రాజకీయ నేతలపై నాకు గౌరవం పెరిగింది. మాటల్లో చెప్పలేని సంతోషంగా ఉంది. తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే.. లోకేష్ అన్న నా జీవితంలో వెలుగులు నింపారు. నాలాంటి ఎందరికో అండగా నిలిచారు. జీవో ఇచ్చారని చెప్పగానే, నా ఉన్నత చదువులకు ఇక ఢోకా లేదని నమ్మకం కలిగింది. కౌన్సెలింగ్‌లో నేను సెలక్ట్ అయిపోయాను. బిటెక్ తర్వాత ఎంటెక్ చేస్తాను.ఆ తర్వాత సాఫ్ట్‌వేర్ వైపు వెళదామనుకుంటున్నాను. మంచి పేరున్న కంపెనీలో జాబ్ కొట్టటమే నా లక్ష్యం.

**లోకేష్ అన్న చొరవచూపకపోతే మా జీవితం ప్రశ్నార్థకం అయ్యేది: జ్యోతి, అనంతపురం**

సార్ సాయం చేయకపోతే మా భవిష్యతన ప్రశ్నార్థ కమ య్యేది. లోకేష్ అన్న ఇంత తర్వాగా స్పందించి జీవో విడుదల చేస్తారని ఊహించలేకపోయం. నా చదువుద్వారా సమాజానికి ఎంతోకొంత సేవ చేయాలన్నదే లక్ష్యం.

**మా భవిష్యత్ కాపాడారు: పి.నిస్మిత, నెల్లూరు**

సీటు రాదని ఆశ వదిలేసిన సమయంలో మంత్రి లోకేష్‌సార్ జీఓ విడుదల చేసి మా భవిష్యత్‌ను కాపాడారు. ఉన్నతాధి కారులతో మాట్లాడి వెంటనే మా సమస్య పరిష్కరించారు. బిటెక్ తర్వాత ఉన్నత చదువులకు వెళతా. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనేది నా లక్ష్యం.

**దేవుడివలా ఆదుకున్నారు: మోక్షశ్రీ, అనంతపురం**

ప్రఖ్యాత విద్యాసంస్థల్లో ఉన్నత చదువుకు అవకాశం రాదేమోనని డిసైడ్ అయిపోయాం. నారా లోకేష్ అన్నదేవుడిలా మమల్ని ఆదుకున్నారు. పై చదువులకు దారి చూపించారు. బాగా చదువుకుని నా కుటుంబానికి, మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకొస్తాను.

**జీవితాంతం రుణపడి ఉంటాం: రాణి, కాకినాడ**

లోకేష్ అన్న చేసిన సాయానికి జీవితాంతం రుణపడి ఉంటాను. మొదట మేం హోప్స్ వదిలేశాం. అన్న చొరవ చూపటం వల్ల సమస్య పరిష్కారమైంది. నాకు ఐఐటి ఖరగ్‌పూర్‌లో ఇంజనీరింగ్ సీటొచ్చింది. సివిల్ సర్వెంట్‌అవ్వాలను కుంటున్నా. సమాజానికి సేవ చేయాలన్నదే నా లక్ష్యం.

**వేగంగా స్పందించి భవిష్యత్ కాపాడారు: రేష్మిత, ఎనికేపాడు:** ప్రభుత్వ పరంగా వేగంగా స్పందించి మా చదువులకు ఆటంకం లేకుండా భవిష్యత్‌ను కాపాడారు లోకేష్ అన్న. అన్న చేసిన సాయం జీవితంలోమర్చిపోలేం. నేను ఐఐటిలో చదువుకునేందుకు వెళుతున్నానని మా అమ్మ, నాన్నలు కూడా చాలా సంతోషంగా ఉన్నారు. ఐఐటి శ్రీసిటీలో నాకు సీటొచ్చింది.

**నా కలన సాకారం చేనశారు: గోకుల్ సాయి, గుంటూరు:** ఉన్నత విద్యా సంస్థల్లో చదువుకోవాలనే నా కలను నారా లోకేష్ అన్న సాకారం చేశారు. ఆయనకు నేను, నా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటాం. అన్న చొరవ తీసుకోకపోతే మాకు సీట్లు వచ్చేవి కాదు. మా భవిష్యత్‌కు లోకేష్ అన్న కొండంత అండగా నిలిచారు.

**వ్యక్తిగతం చొరవ తీసు కున్నారు:భరద్వాజ నాయుడు,తాళ్లవలస:** మార్కు లిస్టు లోపాలపై అధికారు లు అభ్యంతరం చెప్పాక తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాం. సీటు క్యాన్సిల్ అవుతుందేమో నని ఢీలా పడ్డాం. లోకేష్ అన్న వ్యక్తిగతంగా కేర్ తీసుని సమస్య పరిష్కరించారు. ఆయన చూపిన చొరవతో మాకు ధైర్యం వచ్చింది. సీటు వచ్చిందని సమాచరం వచ్చాక మా కుటుంబం మొత్తం ఆనందలో మునిగిపోయారు.

## టిట్కో ఇళ్లకు మహర్దశ

**సచివాలయం. జూలై 7, ప్రభాతవార్త.** రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2.68 లక్షల టిట్కో ఇళ్లకు రానున్న రోజుల్లో మహర్దశ రానుందని టిట్కో ఇళ్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం, బిజేపి, జనసేన కూటమి ఘన విజయం సాధించి అధికారంలోకి రావటం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడంతోనే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తమ సొంతింటి కళ నెరవేరబోతుందని టిట్కో ఇళ్ల లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2014 నుండి 2019 వరకు టిడిటి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే సీఎం చంద్రబాబు పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చాలనే మంచి ఉద్దేశంతో దాదాపు 2.68 లక్షల టిట్కో ఇళ్ల నిర్మాణాలను జి+2, జి+3 పద్ధతిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారు. ఈ టిట్కో ఇళ్ల నిర్మాణాలు 2019 లోపే దాదాపు 70 నుండి 80 శాతంకు పైగా పూర్తయినాయి. ఈ ఇళ్లకు అవసరమైన విద్యుత్, త్రాగు నీరు, రోడ్ల నిర్మాణాలు, వాటర్ పైపు, సైడ్ డ్రేన్ తదితర కనీస మౌలిక సదుపాయాల ఏర్పాట్లను కూడా చాలా వరకు అప్పటి టిడిపి ప్రభుత్వమే పూర్తి చేసింది. మరల 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సీపీ ఘన విజయం సాధించి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు నవరత్నాలు పేదలం దరికి ఇళ్లు (జగనన్న కాలనీలు) అనే పథకాల పైనే ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. దీంతో టిట్కో ఇళ్ల నిర్మాణాలపై జగన్ ప్రభుత్వం గత ఐదేళ్ల కాలంలో నిర్లక్ష్యం వహించటం వలన దాదాపు 1.50 లక్షల టిట్కో ఇళ్ల నిర్మాణాలు మాత్రమే పూర్తయిన్నట్లు సమాచారం. నిర్మాణాలు పూర్తయిన దాదాపు 50 వేల టిట్కో ఇళ్లను గత వైసీపీ ప్రభుత్వం 2024 సార్వతిక ఎన్నికలకు ముందు హడావిడిగా లబ్ధిదారులకు పంపిణి చేసింది. అయితే ఈ ఇళ్లకు కావలసిన కనీస మౌలిక సాదుపాయాలను మాత్రం గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో కల్పించలేదు. దీంతో ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి పలు మార్లు విన్నవించుకున్న ఫలితం లేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. మరల 2024 లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం, బిజేపి, జనసేనపార్టీల కూటమి విజయం సాధించి సీఎంగా చంద్రబాబు అధికారంలోకి రావటంతో మరల టిట్కో ఇళ్ల నిర్మాణాలన్ని అతి త్వరలో పూర్తవటం తోపాటు సిఎం చంద్ర బాబు పంపిణి చేస్తారని లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ఐదు కొత్త వైద్య కళాశాలల్లో ప్రవేశాలకు ఎన్ఎంపి నిరాకరణ

**విజయవాడ,జూలై7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కొత్త వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్ ప్రవేశాలకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) నుంచి అనుమతులు ఇచ్చే విషయంలో పలు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కీలక సమాచారం. అంతేకాకుండా ఈ కళాశాలల్లో నూతన ప్రవేశాలను నిలిపివేయాలని ఆదేశించింది. పాడేరు, మర్కాపురం, పులివెందుల, ఆదోని, మదనపల్లె కళాశాలల్లో 2024-25 ఏడాదికి ప్రవేశాల నిర్వహణకు అనుమతులు (లెటర్ ఆఫ్ పర్మిషన్) ఇచ్చేందుకు ఇటీవల ఎన్ఎంపీ ప్రాథమిక స్థాయిలో నిరాకరించింది. గతేడాది ఆగస్టులో ప్రతి కళాశాలలోనూ ఎంబీబీఎస్‌లో 100 సీట్ల చొప్పున భర్తీకి ఎన్ఎంసీ అనుమతులు కోరుతూ గత ప్రభుత్వం దరఖాస్తు చేసింది. ఈ నేపథ్యంలో ఎన్ఎంసీ బృందాలు ఈ ఐదు కళాశాలల్లో తనిఖీలు చేశాయి. అన్నిచోట్లా బోధకుల కొరత ఉన్నట్లు గుర్తించాయి. ప్రస్తుతం పనిచేస్తున్న వారికి పదోన్నతులు ఇవ్వడం ద్వారానే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ జరుగుతుంది. తనిఖీల అనంతరం వర్చువల్ విధానంలో రాష్ట్ర అధికారుల నుంచి ఎన్ఎంసీ వివరణ కోరింది. గుర్తించిన లోపాలను ప్రవేశాల నాటికి సరిదిద్దుతామని అధికారులు హామీ ఇచ్చారు. అయినా ఎన్ఎంసీ సంతృప్తి చెందలేదు. తాజా పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ స్థాయిలో కేంద్రంతో సంప్రదింపులు జరిపితే ఎన్ఎంసీ నుంచి ప్రవేశాలకు అవసరమైన అనుమతులు లభించే అవకాశం ఉంది.

## ఆత్మహత్యాయత్నం చేసిన అశ్వారావుపేట ఎస్ఐ ఆస్పత్రిలో మృతి

**హైదరాబాద్ (బేగంపేట) జులై 7, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఆత్మహత్య ఘటన విషాదాంతమైంది. సికింద రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగులమందు తాగడం వల్ల రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, డయాలసిస్ చేస్తున్నారని, లివర్ కూడా పూర్తిగా దెబ్బతిందని ఆయన బంధువులు తెలిపారు. సీఐ జితేందర్‌రెడ్డి సహా నలుగురు కానిస్టేబుళ్లు పనిలో సహకరించకపోవడమే కాకుండా కులం పేరుతో వేధించారని, ఆత్మహత్యాయత్నం అనంతరం ఎస్సై శ్రీను ఓ వీడియోలో తన గోడు వెళ్ల బోసు కున్నాడు. ఈ కేసులో ఇప్పటికే కొన్ని చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు. గత నెల 30న స్వయంగా కారు నడుపుకుంటూ వెళ్లిన ఎస్సై శ్రీనుఎంతకీ తిరిగి రాక పోవడంతో అశ్వారావుపేట పోలీసులు గాలింపు చేపట్టారు. ఈలోగా ఆయనే 108కి ఫోన్‌చేసి తాను మహబూ బాబాద్‌లో పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని చెప్పాడు. ఆ ప్రాంతానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది ఆయనను హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. సికిందరాబాద్ లోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చేర్పించారు.

చికిత్స అందించినా ఫలితం లేకుండా పోయింది. ఆత్మహత్యకు ముందు ఎస్సై శ్రీను తన మొబైల్ నుంచి బంధువులకు, స్నేహితులకు ఓ మెసేజ్ పంపించాడు. అందులో ఉన్నతాధికారులు వేధింపులు, సహచర సిబ్బంది చేసిన అవమానాలు తట్టుకోలేకే ఆత్మహత్య చేసుకుంటున్నా. ఆఖరి క్షణంలో భార్యాబిడ్డలు గుర్తుకురావడంతో బతకాలి అనిపించి ఇప్పుడే 108కి కాల్ చేసా. నా ఫోన్‌లో అన్ని ఆధారాలున్నాయి. నా రివాల్వర్‌ను పోలీస్ స్టేషన్‌లో సరెండర్ చేసా. పత్రికల్లో నాపై వార్తలు రాయించి అవినీతిపరుడిగా చిత్రీకరించారు.

# భారీ వర్షాలతో చార్‌ధామ్ యాత్ర నిలిపివేత



**డెహ్రాడూన్,జులై 7:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలోప్రవహిస్తున్నాయి. పలుచోట్ల కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ హెచ్చరించింది. రాష్ట్రంలోని గర్వాల్‌ప్రాంతంలో ఆది, సోమ వారాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి అంచనావేసింది. దీనితో చార్‌ధామ్ యాత్రను వాయిదా వేసినట్లు గర్వాల్ కమిషనర్ వినయ్‌శంకర్ పాండే తెలిపారు. వర్షాల కారణంగా చమోలి జిల్లాలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. ఫలితంగా వాహనాల రాక పోక లపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కృష్ణప్రయాగ గౌచర మధ్యలోని బద్రీనాథ్ నేషనల్‌హైవేపై ముందురోజు ప్రమా దం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు బద్రీనాథ్ ఆలయం దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా మార్గమధ్యంలో కొండచరి యలు విరిగిపడ్డాయి. దీనితో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. అదేరోజు రాంనగర్‌లోని ఓవంతెన కూలి పోయింది. రెడ్ అలర్ట్ నేపథ్యంలో రాష్ట్రముఖ్య మంత్రి పుష్కర్‌సింగ్ ధామి అందరు కలెక్టర్లను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరిస్థితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని ఆదేశించారు.

# రిసార్టులో చిక్కుకున్న వారిని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్



**థాణె,జులై 7:** మహారాష్ట్రలోని థాణెలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆదివారం ఉదయాన్నే గాలులలతో కూడిన వానభీభత్సం సృష్టించింది. ఈ వర్షం ధాటికి పలుచోట్ల లోకల్ రైళ్ల తాత్కాలికంగా రద్దుకాగా కొన్ని భవనాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. థాణెలోని షాపూం ప్రాంతంలో ఒక రిసార్టును వరదనీరు చుట్టుముట్టగా అందులో చిక్కుకున్న 49మం దికిపైగా పర్యాటకులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు వెల్లడించారు. బోట్‌లు, లైఫ్‌జాకెట్లసాయంతో వారిని కాపాడినట్లు సిబ్బంది తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో ముందస్తుసన్నద్ధతలో భాగంగా ముంబయి, థాణె, పాల్ఘర్ జిల్లాల్లో పలుచోట్ల 13 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మొహరించి ఉంచినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం నేపథ్యంలో కసర, టిట్వాలా స్టేషన్లమధ్య పలు లోకల్ రైళ్ల సర్వీసుల్ని రద్దు చేసినట్లు సెంట్రల్ రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ ఉదయం 6.30 గంటల సమయంలో కురిసిన భారీ వర్షానికి అట్గావ్, థాన్ సిటీ స్టేషన్ల సమీపంలో రైల్వేట్రాక్‌పైకి మట్టి చేరడం వసింద్ స్టేషన్ సమీ పంలో చెట్టుకూలి పోవడంతో నిత్య రద్దీగా ఉండే కల్యాణ్ కసర మార్గంలో రైళ్లరాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్ప డింది. ఈక్రమంలో ఆమా ర్గంలో లోకల్ రైలు సర్వీసుల్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు సెంట్రల్‌రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు. దీనితో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నట్లు టిట్వాలానుంచి త్వరగా ట్రాక్‌లను క్లియర్ చేసేందుకు ప్రయత్నిస్తాని తెలిపారు.



# నేడు అసెంబ్లీలో హేమంత్ సోరెన్ బలపరీక్ష

**రాంచి, జులై 7:**జార్ఖండ్‌ముక్తిమోర్చా నేత హేమంత్ సోరెన్ ముఖ్యమంత్రిగా మరోసారి పాలన పగ్గాలుచేపట్టారు. ఈ క్రమంలో సోమ వారం అసెంబ్లీలో విశ్వాస పరీక్ష నిర్వహిం చనున్నారు. మంత్రిమండలి తన నిర్ణయం కూడా ప్రకటించింది. సోమవారం శాసనసభలో సీఎం సోరెన్ విశ్వాసపరీక్ష కోరనున్నారు. అయితే సభలో అధికార కూటమికి పూర్తి మె జార్టీ ఉండటంతో ప్రభుత్వం పరీక్షలో సులు వుగానే గట్టెక్కుతుంది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం ఎమ్మెల్యేలసంఖ్య 81. అధికార కూటమి లోని జెఎంఎంకు 27, కాంగ్రెస్‌కు 17, ఆర్జేడికి ఒకటి చొప్పున ఎమ్మెల్యేలున్నారు. ఇక విపక్ష బిజెపికి 30మంది ఎమ్మెల్యేలున్నారు. విశ్వాస తీర్మానం నెగ్గాలంటే 42మంది సభ్యుల మద్దతు పలకాల్సి ఉంటుంది. అయితే లోక్‌సభ ఎన్నికల తర్వాత మ్యాజిక్ మార్కు 38కితగ్గింది. కాగా జెఎంఎంకు పూర్తిమెజార్టీ ఉండటంతో సులువుగానే సోరెన్ విశ్వాసపరీక్షలో నెగ్గనున్నారు. దీని తరువాత ఆయన మంత్రివర్గాన్ని విస్తరించనున్నారు. మనీలాండరింగ్‌కేసులో అరెస్టు అయిన హేమంత్‌సోరెన్ గతనెల 28న బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. ఈనెల 3న జెంఎంఎం నేతృత్వంలోని కూటమి ఎమ్మె ల్యేలు సమావేశం అయి హేమంత్‌ను శాసన సభా పక్షనేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత శుక్ర వారం జార్ఖండ్ 13వ ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారంచేసారు. అప్పటివరకూ ముఖ్య మంత్రిగా పనిచేసిన చంపైసోరెన్‌ను పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా నియమించాలని నిర్ణయించారు.

# మంజకోట్ ఆర్మీక్యాంప్‌పై ఉగ్రమూకల దాడి

**రాజౌరి(జమ్ముకాశ్మీర్), జులై 7:** జమ్ముకాశ్మీర్‌లో రాజౌరి వద్ద మంజకోట్ ఆర్మీక్యాంపు సమీపంలో ఉగ్రవాదులు కాల్పులకు తెగబడినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు గాయపడినట్లుగాప్రాథమిక నివేదికలు స్పష్టం చేసాయి. ఇప్పటికే కుల్గాం జిల్లాలో రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. వీటిలో ఐదుగురు ఉగ్రవాదులు హతమైనట్లు అధికారులు వెల్లడించారు. ఇద్దరు సైనికులు కూడా అమరులయ్యారు. సైనికబలగాలకు ఉగ్రవాదులకు మధ్య ఎన్‌కౌంటర్లు ప్రారంభం అయి రెండు రోజులుగా కొనసాగుతూనే ఉన్నాయి. కుల్గాం జిల్లాలోని మోడెరగాం, ఫ్రిజలఖ్‌ప్రాంతాల్లో ఉగ్రకదలికలు ఉన్నాయన్న పక్కాసమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్లు చేపట్టాయి. మోడెర్‌గాం గ్రామంలోని ఒక ఇంట్లో ఉగ్రవాదులు నక్కినట్లు తెలుసుకున్న సిఆర్‌పిఎఫ్, ఆర్మీ జవాన్లు కాల్పులుజరిపారు. అప్రమత్తం అయిన ఉగ్రవాదులు ఎదురుదాడి చేసారు. తీవ్ర



గాయాలపాలయిన ఓ జవాను చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం భద్రతా దళాలు ఆ ఇంటిని ధ్వంసంచేసాయి. ఓ ఉగ్రవాది మృతదేహాన్ని స్వాధీనంచేసుకున్నాయి. ఇక కుల్గాంలోని ఫ్రిజల్‌ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్ మొదలైంది. సుదీర్ఘసమయం చోటుచేసుకున్న కాల్పుల్లో నలుగురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఒక జవాను మరణించారు. ఘటనా స్థలంలో మరో ఇద్దరు ఉగ్రవాదులున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇదిలా ఉంటే జమ్ముకాశ్మీర్‌లో తాజా ఉగ్రదాడులవెనుక పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ లష్కరే తాయిబా ఉగ్రవాది సైఫుల్లా సాజిద్‌జట్ హస్తం ఉందని భద్రతా సంస్థలు తెలిపాయి. పాక్‌లోని పంజాబ్ రాష్ట్రం కసూర్‌జిల్లా షాంగమాంగ గ్రామానికి చెందిన సైఫుల్లా కరడు కట్టిన తీవ్రవాది అని ఆయనపై పదిలక్షల రివార్డు కూడా ఉందని ఎన్ఐఎ వర్గాలు తెలిపాయి. ఇస్లామాబాద్‌లోని బేస్‌క్యాంప్‌నుంచి సైఫులా తన కార్యకలాపాలు సాగిస్తుండగా భారత సంతతికి చెందిన ఆయన భార్య ఆతనితో ఉంటూ సహకరిస్తోంది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి గతంలోసైఫుల్లా ఉగ్రకార్యకలాపాలు సాగించేవాడు. ప్రస్తుతం లష్కరేలో కొత్తవారిని చేర్చుకుని పాక్ సరిహద్దులనుంచి భారత్‌లోకి చొరబడే టెర్రిస్టులకు సాయం అందించడంచేస్తున్నాడు. లష్కరే ఆపరేషన్ కమాండర్‌గా కూడా వ్యవహరిస్తూ ఉగ్రనిధుల సమీకరణ, సాయంలో చురుకుగాఉన్నాడు. కొన్నేళ్లుగా కశ్మీర్ లోయలో పలుఉగ్రదాడుల్లో అతనిహస్తం ఉంది.




# విదేశీ పరిశోధక నౌకలపై శ్రీలంక నిషేధం ఎత్తివేత

**కొలంబో, జులై 7:** చైనా నిఘా నౌకలపై భారత్ ఓపక్క అభ్యంతరాలను వ్యక్తంచేస్తున్నా శ్రీలంక పక్కన పెడుతోంది. విదేశీ పరిశోధక నౌకలపై నిషేధం ఎత్తివేతకు నిర్ణయించింది జపాన్‌ను సందర్శించిన శ్రీలంక విదేశాంగమంత్రి ఆలీ సబ్రీ ఆదేశ మీడియాకు ఈ సందేశం ఇచ్చారు. వివిధ దేశాలకు వేరువేరు నిబంధనలను తమ ప్రభుత్వం అనుమతించదని తెలిపారు. ఈ నేపథ్యంలో చైనా నౌకలను మాత్రమే అడ్డుకోలేమని సబ్రీ అన్నారు. ఇతర దేశాలమధ్య వివాదాలతో తమ దేశానికి సంబంధం లేదన్నారు. మారటోరియం వచ్చే ఏడాదిజనవరివరకూ ఉంటుందని ఆ తర్వాత విదేశీ పరిశోధన నౌకలను శ్రీలంక నిషేధించేదిలేదని సబ్రీ చెప్పారు.కాగా 2023 నవంబరు వరకూ చైనాకు చెందిన రెండు నిఘా నౌకలు శ్రీలంక ఓడరేవుల్లో ఉన్నాయి. దీనిపై భారత్,అమెరికాలు ఆందోళన వ్యక్తంచేసాయి. శ్రీలంక నౌకాశ్రయాలవద్ద అలాంటి నైకలను అనుమతించవద్దని కోరాయి. దీనితో ఈఏడాది జనవరిలో విదేశీపరిశోధన నౌకల ప్రవేశాన్ని శ్రీలంక నిషేధించింది. అయితే ఒక చైనా నౌక మినహాయింపునిచ్చింది. మరోవైపు వచ్చే ఏడాది నుంచి విదేశీ రీసెర్చి షిప్స్‌పై నిషేధాన్ని ఎత్తివేయాలని శ్రీలంక నిర్ణయించింది.

# వయోజనుల కోసం స్పెయిన్ ప్రత్యేకయాప్

## పిల్లలకు అశ్లీలకంటెంట్ దూరంచేసే లక్ష్యం

**మ్యాడ్రిడ్, జులై 7:** స్పెయిన్‌లో అశ్లీల చిత్రా వీక్షణ అధికమైనట్లు డేల్ ఉనా వుల్టా అనే స్వచ్ఛంద సంస్థ గుర్తించింది. ఈఅంశాన్ని ప్రభుత్వదృష్టికి తెచ్చింది. వీక్షించేవారిలో అత్యధికంగా మైనర్లే ఉన్నారని ఆందోళన వ్యక్తంచేసింది. ప్రధాని పెడ్రో శాంచెజ్ తీవ్ర ఆవేదన వ్యక్తంచేసారు. 15 ఏళ్లకంటే తక్కువ వయసు వారిలో సగం మంది అశ్లీల చిత్రాలను వీక్షిస్తున్నట్లు తేలిందని తెలిపారు. దీన్ని అడ్డుకునేందుకు కొత్త ఆలోచనతో ముందుకు వచ్చినట్లు వెల్లడించారు. ఒక యాప్‌ను కూడా తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ యాప్‌ను కార్టెరా డిజిటల్ బీటా అనేపేరుతో తెస్తున్నారు. స్థానికంగా ఈ యాప్‌ను పజాపోర్టే అని చెపుతున్నారు. అంతేకాకుండా స్పెయిన్‌దేశస్తులు దీన్ని పోర్న్‌పాస్‌పోర్టు అని పేర్కొంటున్నారు. ఇది ఒకమొబైల్ వ్యాలెట్‌గా పనిచేస్తుంది. దీన్ని ప్రభుత్వం జారీచేసే ఐదు గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకదానికిఅనుసంధానించాలి. వయసు ధృవీకరణ తర్వాత 18 ఏళ్లకంటే తక్కువ ఉన్నవారికి యాక్సెసల్ ఉండదు. నిర్ణీత వయసు దాటిన వారికి నెలకు 30 క్రెడిట్లు అందచేస్తారు. ఒక్కో క్రెడిట్‌కు ఒక క్యూఆర్‌కోడ్ జనరేట్ అవుతుంది. వాటిద్వారా లశ్లీల చిత్రాల వెబ్‌సైట్‌కు యాక్సెస్ లభిస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడల్ట్ కంటెంట్ వెబ్‌సైట్లు కచ్చితంగా యూజర్లవయసును ధృవీకరించుకోవాలి. అందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను మాధ్యమంగా వినియోగించాలి. అయితే ఇది ఐచ్ఛికమే. కావాలంటే వెబ్‌సైట్లు ఇతర మార్గాలద్వారాకూడా వయసును నిర్ధారించుకోవచ్చు. మైనర్‌కాదని ధృవీకరించడం మాత్రం తప్పనిసరి. దీన్ని కచ్చితంగా అమలుచేసే బాధ్యతను ప్రభుత్వం నేషనల్ సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌కు అప్పగించింది. సోషల్ మీడియా సైట్లకు కూడా వర్తింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని వర్గాలు తీవ్రంగా విమర్శిస్తున్నాయి. ఈ విధానంతోప్రభుత్వమే అశ్లీల చిత్రాల వీక్షణకు అనుమతిచ్చినట్లు అవుతుందని దుయ్యబడుతున్నాయి. స్పెయిన్‌ప్రభుత్వం మాత్రంమైనర్లను రక్షించేందుకు ఇంతకంటే మెరుగైన మార్గం లేదని సమర్థించుకుంది. మరోవైపు తప్పుదోవ పట్టించే సమాచారం నుంచి పిల్లలను దూరంగా



ఉంచాలన్న ఐరోపా సమాఖ్య నిర్ణయానికి అనుగుణంగానే తాము ఈ కొత్తపద్ధతిని తెస్తున్నట్లు చెపుతోంది. భవిష్యత్తులో ఈవ్యవస్థను ఇతర సభ్యదేశాలు సైతం అమలుచేసే అవకాశం ఉందని తెలిపింది.



# ఓటర్ల పోలింగ్ హాలిడేవల్లే మాకు సీట్లు తగ్గాయ్..

## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలు

**ముంబయి, జులై 7:** సార్వత్రిక ఎన్నికల్లో తమ మహాయుతి కూటమికి సీట్లు తగ్గడంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. కూటమి ఆధ్వర్యంలోజరిగిన ర్యాలీలో సీఎం ఏక్‌నాథ్‌షిండే మాట్లాడారు లోక్‌సభ పోలింగ్‌రోజు మహారాష్ట్రలో మా కూటమి అనుకూలంగా ఓటువేసే సాంప్రదాయ ఓటర్లు పోలింగ్‌కేంద్రాలకు రాకుండా హాలిడే తీసుకున్నారు. అందుకే మహారాష్ట్రలో మహాయుతి కూటమికి సీట్లు తగ్గాయి. దేశంలో కూడా ఇలాంటిపరిస్థితే ఉండటం వల్ల ఎన్డీయే కూటమి 400 సీట్ల మార్క్‌ను దాటలేక పోయింది. ఇలా జరగకపోతే ఎన్డీయేకు 400 సీట్లు సులువుగా దక్కేవని అన్నారు. ఈనష్టం మా కూటమిని భవిష్యత్తులో మరింత వ్యూహాత్మకంగా ఉండాలన్న అవసరాన్ని గుర్తుచేసిందని, పోలింగ్‌లో 60శాతంఓటర్లు పాల్గొని ఉంటే మేం కచ్చితంగా 40సీట్లు గెలిచేవాళ్లమని, లోక్‌సభ ఎన్నికల అనుభవాన్ని సమీక్షించుకుంటున్నామని అన్నారు. అదే ర్యాలీలోపాల్గొన్న డిప్యూటి సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ కూడా మాట్లాడారు. ఏక్‌నాథ్ షిండే చేసిన వ్యాఖ్యలను సమర్థించారు. అదేవిధంగా లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ కూటమి వ్యాప్తిచేసిన అసత్యప్రచారాన్ని తమ కూటమినేతలు పట్టించుకోలేదని అన్నారు. దాని వల్లకూడా తమకు సీట్లు తగ్గాయని అన్నారు. మొత్తం 48 సీట్లలో ప్రతిపక్ష ఎంవిఎకు 30 సీట్లు వచ్చాయి. ఇక మహాయుతిలోని బిజెపికి తొమ్మిది, షిండే శివసేనకు ఏడుసీట్లు మాత్రమే సాధించగా ఎన్సీపీ ఖాతాకూడా తెరవలేదు.



# ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల జోరు

## రెండోరౌండ్‌లోనూ విపక్ష కూటమి హవా

**పారిస్, జులై 7:** ఫ్రాన్స్‌లో ముందస్తు ఎన్నికల్లో కీలక దశకు చేరుకున్నాయి. పార్లమెంటులో దిగువసభ అయిన నేషనల్ అసెంబ్లీలోని 577 స్థానాలకుగాను 501 చోట్ల ముందురోజు రెండో రౌండ్‌లోభాగంగా పోలింగ్ జరిగింది. తొలి రౌండ్‌లో 76స్థానాలకు జరిగిన పోలింగ్‌లో విపక్ష నేషనల్ ర్యాలీ, దాని మిత్రపక్షాలు ఆధి క్యంచూపించాయి. పోలైన 68శాతం ఓట్లలో అతివాద నేషనల్‌ర్యాలీ కూటమి ఏకంగా 33.14 శాతం ఓట్లతో విజయం సాధించింది. మరో విపక్షకూటమి న్యూపాపులర్ ఫ్రంట్ 27.99 శాతం ఓట్లతో రెండోస్థానంలో నిలి చింది. అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ సారథ్యంలోని మితవాద సెంట్రిస్ట్ ఎన్‌సింబల్ కూటమి కేవలం 20.04 శాతం ఓట్లతో మూడో స్థానానికి పరిమితం అయింది. జూన్‌లో జరిగిన యూరోపియన్ యూనియన్ ఎన్నికల్లోమెరీన్ లీ పెన్‌కు చెందిన నేషనల్ ర్యాలీపార్టీ విజయం సాధించిన క్రమంలో విపక్షాలు పుంజుకుంటున్న సంకేతాలు వెలువడ్డాయి. దాంతో మేక్రాన్ ముందస్తు ఎన్నికలకు వెళ్లారు. రెండోరౌండ్‌లో కూడా నేషనల్ ర్యాలీ కూటమి హవాయే కనిపించింది. అదే జరిగితే 289కి పైగా స్థానాలతో ఆ కూటమి పూర్తిమెజార్టీ సాధించగలదు. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఈ ఘనత సాధించిన తొలి అతివాద కూటమిగా నేషనల్ ర్యాలీ అవుతుంది.

# పార్టీఆఫీసు ఆవరణలో ఖననంచేయడాన్ని తిరస్కరించిన హైకోర్టు

**చెన్నై,జులై 7:** బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్మ్‌స్ట్రాంగ్‌ను ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత దారుణంగా కత్తులతో పొడిచి హత్యచేసిన సంగతి తెలిసిందే. ఓవైపు దర్యాప్తు వేగం అయిన సందర్భంగా ఆయన భార్య కె.పోర్కోడి మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తన భర్త ఆర్మ్‌స్ట్రాంగ్ భౌతిక కాయాన్ని పార్టీ కార్యాలయం ఆవరణలోనే ఖననంచేయాలని పిటిషన్ వేసారు. అయితే హైకోర్టు ఈ పిటిషన్‌ను తిరస్కరించింది. పార్టీ ఆఫీసు నివాసిత ప్రాంతంలో ఉన్నందున పిటిషనర్ అభ్యర్థనను ఆమోదించలేమని జస్టిస్ విభవాని సుబ్బరాయన్ అన్నారు. ప్రత్యామ్నాయంగా మరేదైనా లొకేషన్ అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. దీనిపై పిటిషనర్ స్పందిస్తూ తిరువళ్లూరుప్రాంతాన్ని సూచించారు. పొత్తూరు పంచాయితీలోని ఒకప్రైవేటు భూమిలో ఖననం చేయడానికి కోర్టు అనుమతించింది. ఒక స్మారకాన్ని కూడా నిర్మించాలనుకుంటున్నట్లు ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబం చెప్పడంతో తొలుత అంత్యక్రియలు ఎలాంటి అలజడులు లేకుండా పూర్తి చేయాలని ఆ తర్వాత స్మారకం విషయంలో రాష్ట్రప్రభుత్వాన్ని సంప్రదించాలని జస్టిస్ సూచించారు. 47 ఏళ్ల ఆర్మ్‌స్ట్రాంగ్‌ను గత శుక్రవారం సాయంత్రం వేళ పెరంబూరులోని ఆయన ఇంటికి సమీపంలోనే ఆరుగురు వ్యక్తులు అత్యంత పాశవికంగా నరికి చంపారు. ఈ హత్య తీవ్రసంచలనం సృష్టించడంతో రాష్ట్రప్రభుత్వం తక్షణ చర్యలుచేపట్టింది. ఎనిమిది మంది అనుమానితులను పోలీసులు ఇంతవరకూ అరెస్టు చేసారు. ఈ హత్య వెనుక ఎలాంటి రాజకీయ కోణం లేదని పోలీస్ ఉన్నతాధికారులు చెపుతున్నారు. కాగా ఈ హత్యపై దర్యాప్తును సిబిఐకి అప్పగించాలని బిఎస్పీ అధినేత్రి మాయావతి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. పార్టీ జాతీయ సమన్వయకర్త ఆకాశ్‌ఆనంద్‌తోకలిసి చెన్నైకు చేరుకున్న ఆమె నేరుగా ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆర్మ్‌




స్ట్రాంగ్ భార్య పోర్కోడిని దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఆకుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అలాగే ఈ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను కోరారు. తమిళనాడులో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి ఆర్మ్‌స్ట్రాంగ్ హత్యే ఒక నిదర్శని అని స్టాలిన్ సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# తాగిడ్రైవ్‌చేసి దంపతులను ఢీకొన్న శివసేన నేత కుమారుడు

**ముంబై, జులై 7:** మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం శివసేననేత కుమారుడు మద్యం సేవించి బిఎం డబ్ల్యు కారుడ్రైవ్‌చేసాడు. స్కూటర్‌పై వెళుతున్న భార్యభర్తలను ఢీకొట్టాడు. ఈప్రమాదంలో మహిళ మృతిచెందగా ఆమె భర్త తీవ్రంగా గాయపడ్డాడు. కేసునమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న శివసేన నేత కుమారుడికోసం వెతుకుతున్నారు. పాల్ఘడ్ జిల్లాకు చెందిన శివసేన డిప్యూటీ నేత రాజేష్‌షా కుమారుడయిన 24 ఏళ్ల మిహిర్‌షా రాత్రి జుహులోని ఒక బార్‌లో మద్యం సేవించాడు. ఆదివారం తెల్లవారు జామున ఇంటికి తిరిగి వెళుతుండగా లాంగ్‌డ్రైవింగ్‌కు వెళ్దామని డ్రైవర్‌తో అన్నాడు. కాగా వర్లీ ప్రాంతానికి చేరగా కారు తానుడ్రైవ్ చేస్తానని మిహిర్‌షా పట్టుబట్టాడు. బిఎం డబ్ల్యును వేగంగా నడిపిన ఆతడు స్కూటర్‌పై వళుతున్న చేపలు అమ్ముకునే భార్యాభర్తలను ఢీకొట్టాడు. వర్లీలోనిక ఓలివాడప్రాంతానికిచ ఎందిన కావేరి



కారుకిందనలిగి మరణించగా ఆమెభర్తప్రదిక్ తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు ఈప్రమాదం తర్వాత శివసేన నేత కుమారుడు షా అక్కడినుంచి పారిపోయాడు. కారు నంబరు ప్లేట్లను తొలగించారు. కారువెనుక అద్దంపై ఉన్న శివసేన స్టిక్కర్‌ను చించివేసారు. అయితే ఈప్రమాదం గురించి తెలుసుకున్న పోలీసులు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. శివసేన కుమారుడు కారుడ్రైవర్‌పై కేసునమోదు చేసారు. ఫోన్ స్విచ్ఛాఫ్‌చేసి పరారీలో ఉన్న మిహిర్‌షా కోసం పోలీసులు వెతుకుతున్నారు.

# కెంటకీ బర్త్‌డేపార్టీలో కాల్పులు

## నలుగురు మృతి, మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**వాషింగ్టన్, జులై 7:** అమెరికాలోని కెంటకీలో ఒక ఇంట్లోజరిగిన కాల్పుల్లో నలుగురు వ్యక్తులుచనిపోగా ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఫోఒన్స్ పోలీసుశాఖ వివరాల ప్రకారం నలుగురు వ్యక్తులు స్పాట్‌లోనే చనిపోయి పడి ఉన్నారని మరో ముగ్గురిని సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, ప్రస్తుతం వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. పోలీసులు తెల్లవారు జామున మూడు గంటలకు ఆప్రాంతానికి చేరుకున్న సమయానికి కూడా ఆ ఇంట్లో కాల్పుల శబ్దం వచ్చిందని పోలీస్ చీఫ్ జెఫ్ మాల్లేరి తెలిపారు. ఆసమయంలో అక్కడ ఒక బర్త్‌డే పూల్ పార్టీ జరుగుతున్నట్లు గుర్తించామని చెప్పారు. పోలీసుల రాకను గుర్తించిన ఒక అనుమానితుడు అక్కడినుంచి తన వాహనంలో పరారయిపోయాడని ఆయన అన్నారు. అయితే నిందితుడు అక్కడినుంచి వేగంగా దూసుకుపోయి ఒక గుంతలో పడ్డాడని తెలిపారు. నిందితుడికి కూడా ఒక బుల్లెట్ గాయం ఉందని వివరించారు. ఆతడిని కూడా సమీపంలోని ఆసుపత్రికి తరలించామని, చికిత్స పొందుతూ చనిపోయాడని తెలిపారు. ఒక లైంగికనేరానికిగాను గతంలో శిక్షను కూడా అనుభవించినట్లు పోలీసులు తెలిపారు. పార్టీకి వచ్చిన ఇతరులంతా ఆతడి గురించిన వివరాలను పోలీసులకు తెలపడంతో మొ త్తం ఆరాతీస్తే పాతనేరస్తుడని తేలింది. నింది తుడు ఒక్కడే కాల్పులకు తెగబడ్డాడని, ఇకపై ఆప్రాంతంలో ఎలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఉండవని తెలిపారు.



# జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, జులై 7:** పూరిజగన్నాథ రథయాత్ర సందర్భంగా పశ్చిమబెంగాల్‌లో ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగిన రథయాత్రలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పాల్గొన్నారు. అంతకుముందు మమతా బనర్జీ రథంముందు జగన్నాథుడు, బలభద్ర, సుభద్రలకు దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇస్కాన్ మందిరం ఎదురుగా ఏర్పాటుచేసిన ఈ రథయాత్రలో రథంతాళ్లను లాగి మమతా బెనర్జీ లాంఛనంగా రథయాత్రను ప్రారంభించారు. జోరున వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఇస్కాన్ మందిరం పరిసరాలన్నీ జైబోలో జగన్నాథ్‌కీ జై అంటూ నినాదాలు మారుమోగాయి., మమతా బెనర్జీ భక్తులనుద్దేశించి మాట్లాడుతూ జగన్నాథుడు అన్ని వర్గాలకు ఆరాధ్యుడని ఆయన్ను ఆరాధించిన భక్తులకు అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. తాను ప్రతి ఏటా క్రమం తప్పకుండా జగన్నాథ యాత్రకు హాజరవుతున్నానని అన్నారు. హుగ్లీ జిల్లాలోని మహేష్‌లో ప్రతి ఏటా జరిగే జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగిందని అన్నారు. పూరి జగన్నాథ మందిరాన్ని పోలినట్లే కొత్తగా జగన్నాథ మందిరం నిర్మించారని, సముద్ర తీర దిఘా పట్టణంలో ఈ మందిరం కొద్దిరోజుల్లోనే పూర్తి కావస్తోందని అన్నారు. దుర్గాపూజ అనంతరం ఈమందిరాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. వచ్చే ఏడాదినుంచి దిఘా మందిరం వద్దనుంచే జగన్నాథ రథయాత్ర జరుగుతుందని ఆమె చెప్పారు. ప్రస్తుతం ఇస్కాన్ మందిరం నుంచి ప్రారంభం అయిన రథయాత్ర కోల్‌కత్తా



నగరం మధ్యలో ఉన్న మైదానానికి చేరుతుంది. భక్తులదర్శనార్థం ఉంచుతారు. ఎనిమిదిరోజుల తర్వాత మళ్లీ ఇస్కాన్ మందిరానికి చేరుతుంది.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతుల కరపత్రాలు విడుదల చేసిన ఏఐఎస్ఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి మాట్లాడుతూ కాకినాడలో జులై 8,9,10 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా,వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతోపాటు రాజకీయాల పైన ప్రశ్నించే తత్వాన్ని విద్యార్థి దశలోనే నేర్చుకోవాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 5045 పోస్టులను భర్తీ చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న విద్యా దీవెన, వసతి దీవెన, మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు సింహాద్రి, శివ, కార్తీక్ , బాబి తదితరులు పాల్గొన్నారు.

## విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంచాలి



గాజువాక, జులై 07, ప్రభాతవార్త

విద్య ఆత్మవిశ్వాసాన్ని పెంచేదిగా ఉండాలని, విద్యలో మానవతా విలువలను గురించి, సామాజిక స్థితి గతులను గురించి, దేశభక్తి గురించి తప్పక తెలియచేయాలని రామకృష్ణ మిషన్ స్వామిజీ స్వశంవేద్యానందాజీ అన్నారు. విశాఖపట్నంలోని రామకృష్ణ మిషన్లో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులకు,ఎన్.సి.సి. ఆఫీసర్లకు,యువజన అభివృద్ధిపై నిర్వహించిన ఒకరోజు సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ– స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సదస్సులో జాతీయ సేవా పథక జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయా దేవిలను జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరినాథ్ ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ఈ సదస్సులో పాల్గొన్న సీనియర్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఉమా మహేశ్వరరావును, డాక్టర్ ప్రభాకర్ను, డాక్టర్ అర్చనను, డాక్టర్ సిహెచ్ శ్రీనివాసును ప్రత్యేకంగా అభినందించారు.

## 62వ వార్డ్ దుర్గానగర్ సమస్యల పరిష్కారానికి కృషి

గాజువాక, జులై 07, ప్రభాతవార్త



జీవీఎంసీ 62వ వార్డ్ దుర్గానగర్ ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వార్డ్ టీడీపీ అధ్యక్షులు మజ్జి మాలినాయుడు అన్నాడు. ఆదివారం గ్రామంలోని సభ్యులుతో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామ సమస్యలను మాలినాయుడు దృష్టి కి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పశ్చిమనియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు చొరవతో సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తానని, ముఖ్యంగా కొండవాలు ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ వీధి దీపాలు,డ్రైనేజ్, రహదారులు తదితర మౌలికసదుపాయాలు పై దృష్టి పెడతామన్నారు. తొలుత గ్రామ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తాని సూరిబాబు, అప్పలరెడ్డి, రామిరెడ్డి, శ్రీను గారు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మాది సురేష్ని మూడు నెలలలోపే కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త




ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా సహాయ కార్యదర్శి ఎం బాలాజీ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుకొండ పాలెం గ్రామానికి చెందిన 9వ తరగతి విద్యార్థిని బద్ది దర్శిణి నిన్న సాయంత్రం ప్రేమోన్మాది సురేష్ చేతిలో అతి కిరాతకంగా హత్య చేయబడింది. బాలికను హత్య చేసిన నిందితుడను సురేష్ ను పోలీసులు గాలించి పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకొని మహిళలకు రక్షణ కల్పించాలని నిన్న సంఘటన జరిగితే ఇప్పటివరకు నిందితుడ్ని పట్టుకోవపోవడం బాధాకరం అని అన్నారు పోలీస్ లు నిందితుడు సురేష్ ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు

## పాఠశాల క్రమశిక్షణ భేష్ : డిప్యూటీ డిఈవో పెన్నాడ అప్పారావు

ఉద్దండపురం, నక్కపల్లి, జులై 07,, ప్రభాతవార్త

స్థానిక మండలంలో ఉద్దండపురం హైస్కూలు ను యలమంచిలి ఉపవిద్యాశాఖాధికారి పెన్నాడ అప్పారావు ఆకస్మికంగా సందర్శించారు. నేరుగా పాఠశాలలోకి ఆయన ప్రవేశించేసరికి విద్యార్థులు అందరూ క్రమశిక్షణ తో ఉండడం, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో ఆయన ముందుగా హెచ్. ఎమ్. డి.సత్యారావును అభినందించారు. గతేడాది ఫలితాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈఏడాది విద్యాసంవత్సరం ప్రారంభం నుండే పదవతరగతి లో మంచి ఫలితాలు సాధించేలా ప్రణాళికలు తయారుచేసుకోవాలన్నారు. విద్యార్థులు నోట్స్ లను పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల గురించి ఉపాధ్యాయులు తో సమావేశం ఏర్పాటు చేసి తరగతుల వారీగా ఆరా తీశారు. కేవలం పదవతరగతిపైనే కాకుండా ఆరవతరగతి నుండి అన్ని తరగతులకూ కార్యాచరణప్రణాళిక తో సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు పనితీరు, విద్యార్థులు క్రమశిక్షణ, పరిశుభ్రత చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## కొత్త ఎర్రవరం పాల సంఘం అధ్యక్షుడిగా చంద్రగిరి చిన్ని నాయుడు ఎన్నికపై అభినందనలు

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్త ఎర్రవరం పాల సంఘం అధ్యక్షులుగా చంద్రగిరి చిన్ని నాయుడు ఎన్నికైన సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీను, నగిరెడ్డి కాసు బాబు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా చిన్నినాయుడు కు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో సేనాపతి లచ్చిబాబు పోలిమేరమ్మ కమిటీ సభ్యులు కార్యదర్శి గణేష్ సేనాపతి ఆనంద్ చంద్రగిరి నానాజీ చంద్రగిరి బాబూజీ కొత్త ఎర్రవరంగ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యార్థులకు హెచ్పివి టీకాలు



నక్కపల్లి, జులై 07,, ప్రభాతవార్త

వేంపాడు హైస్కూలులో శనివారం హెచ్. ఎమ్. మూర్తిరాజు ఆధ్వర్యంలో దిగుమర్తి ఫౌండేషన్, మానవసేవ ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో అగనంపూడి క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డా.రఘునాధరావువైద్య బృందం హ్యూమన్ పాపిలోమా వైరస్ (HPV) టీకాలు వేశారు.విద్యార్థి దశనుండే దీనిపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.శనివారం ఈవ్యాధి రాకుండా నివారించే HPV టీకాలు విద్యార్థులు అందరికీ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.శ్రీనివాసులు రెడ్డి, డా.విద్యాసాగర్, ప్రియాంక, నాగేంద్ర బాబు, లీల తదితరులు పాల్గొన్నారు.

## ఎలమంచిలిలో ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులు హాల్టిల్ కావాలి...

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



ఆర్టీసీ కాంప్లెక్స్ లోనికి ఎక్స్ప్రెస్ బస్సులు హాల్టిల్ కోసం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుఆడారి పూరి జగన్నాథం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. 30 సంవత్సరాల క్రితం పంచాయతీ ఆధీనంలో ఉన్న సుమారు రెండున్నర ఎకరాలు స్థలాన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం నిమిత్తము అందజేయడమైనది. ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మించగా మిగిలి ఉన్న స్థలాన్ని,చుట్టుపక్కల ప్రాంతాన్ని వ్యాపారులకు అద్దెకు ఇచ్చి ప్రయాణికుల ప్రయోజనాలను గాలికి వదిలేశారు. ఫ్లైఓవర్ ప్రారంభమైన ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులు పట్టణంలో ఉన్న కాంప్లెక్స్ కి రాకపోవడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాజీవ్ క్రీడా మైదానం గేట్లు బార్ల తెరిచి ఉంచడం వల్ల చుట్టుపక్కల ప్రజలు మల మూత్ర విసర్జనకు ఉపయోగిస్తూ స్వచ్ఛభారత్ కు విఘాతం కలిగిస్తున్నారు,వెంటనే తగు చర్యలు తీసుకోవలసినది గా మున్సిపల్ అధికారుల కు వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ నిధులు పాల్గొన్నారు

## అగనంపూడిలో ఉచిత ఇసుక డిపో ఏర్పాటు

గాజువాక, జులై 07, ప్రభాతవార్త



విశాఖ జిల్లాలో సోమవారం నుంచి ఉచిత ఇసుక విధానం ప్రారంభం కానుంది. దీనిపై ఇప్పటికే జిల్లా అధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. జిల్లాలో అగనంపూడి, భీమిలి వద్ద ఇసుక డిపోలను ఏర్పాటు చేసారు. ఇసుక కావలసినవారు ఆధార్ కార్డు జిరాక్సు డిపో ఇన్చార్జికి అందజేయాల్సి ఉంటుంది. ఇందు కోసం 08912590100 నంబర్తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని ప్రజలు గమనించాలని అధికారులు తెలిపారు.

## స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకకు ఏర్పాట్లు



అరకులోయ, జులై 07, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకకు అరకులోయలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి 7 వ వార్డు సభ్యులు మరియు సచివాలయ కన్వీనర్ కదలి శివ ప్రత్యేకంగా రంగులు వేశారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల రెన్యువల్కు దరఖాస్తుల ఆహ్వానం



ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లాలో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్టు లెక్చరర్ లుగా 2023 - 2024 విద్యా సంవత్సరం వరకు పనిచేసిన అధ్యాపకులు తమ కాంట్రాక్ట్ ను తిరిగి రెన్యువల్ పొందుటకు దరఖాస్తులు కోరుతున్నారు .దీనికి సంబంధించి అనకాపల్లి జిల్లా ఐడెంటిఫైడ్ డిగ్రీ కళాశాల అయిన ఎలమంచిలి శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా . పి చంద్రశేఖర్ ఒక ప్రకటన విడుదల చేశారు. గత సంవత్సరం వరకు జిల్లాలోని ఐదు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లు గా పని చేసిన సబ్బవరం డిగ్రీ కళాశాల హిస్టరీ ,పొలిటికల్ సైన్స్ చోడవరం డిగ్రీ కళాశాల హిస్టరీ ,పొలిటికల్ సైన్స్ వడ్డాది మాడుగుల డిగ్రీ కళాశాల హిస్టరీ, ఎకనామిక్స్, ఫిజిక్స్ నక్కపల్లి డిగ్రీ కళాశాల బోటని, మ్యాథమెటిక్స్ నర్సీపట్నం డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్, మ్యాథమెటిక్స్ ,ఇంగ్లీషు సబ్జెక్టులకు సంబంధించిన కాంట్రాక్ట్ లెక్చరర్లు తమ కాంట్రాక్టును 2024-2025 విద్యా సంవత్సరం పునరుద్ధించుకోవడానికి ఐడెంటిఫైడ్ డిగ్రీ కళాశాల అయిన ఎలమంచిలి డిగ్రీ కళాశాల కు తమ దరఖాస్తులను ఈ నెల 9 వ తేదీ లోగా సమర్పించవలసిందిగా కోరారు.

## వేడుకగా మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవం

మాధవధార, జులై 07, ప్రభాతవార్త



మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నాడు మురళీ నగర్ లో గల ఓ ప్రైవేట్ ఫంక్షన్ హల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.ఈ సంధ్బంగా ముందుగా మీడియా రంగంలో అగ్రగామిగా నిలిచిన దివంగత రామోజీరావు మృతికి సంతాపం తెలిపి అసోసియేషన్ సభ్యులు మౌనం పాటించారు.అనంతరం అసోసియేషన్ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ చేసి అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ స్థాపించి నేటికీ ఏడాది పూర్తి అయ్యిందని, 16మంది వివిధ రకాల పత్రికలలోపాత్రికేయునిగా విధులు నిర్వహిస్తున్న స్థానిక సభ్యులతో కలిసి జర్నలిస్టులు సంక్షేమం కోసం అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని,అసోసియేషన్ ఏర్పాటు చేసిన తరువాత నుంచి నేటి వరకు జర్నలిస్టులు సంక్షేమ కోసం కట్టుబడి, కొంతమంది సభ్యులకు ఆర్థికంగా అండగా నిలబడ్డాన్మన్నారు. భవిష్యత్తులో మాధవధార జర్నలిస్ట్ అసోసియేషన్ తరుపున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి చెంది పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగాలి అని మిత్రులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అయోధ్య సైకిల్ మూగ యాత్రికుడుకి సన్మానం

### జనసేనాని వీరాభిమాని సత్కరించిన జనసేన అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగయ్య



పాడేరు, జులై 07, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగు పెట్టడంతో మూగవాడైన ఆయన వీరాభిమాని కోలిమల్ల పెంటారావు అనకాపల్లి నుంచి అయోధ్యకు సైకిల్ యాత్ర ప్రారంభించి పూర్తి చేసుని పాడేరు వచ్చారు.ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్యాప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారి ఆలయాన్ని ఆదివారం దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న పెంటారావు పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ అందజేశారు.అనంతరం వీరాభిమాని కోలిమల్ల పెంటారావు ను పాడేరు జనసేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వంపూరి గంగులయ్య మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా బుచ్చెయ్యపేట మండలం పొట్టిదొర వారిపాలెంకి చెందిన కోలిమల్ల పెంటారావు మాటలు రాని ఈయన చిరు బైక్ మెకానిక్గా జీవనం గడుపుతున్న ఒక్క సాధారణ వ్యక్తి డిప్యూటీ సీఎం హోదాలో పవన్ అసెంబ్లీలో అడుగుపెట్టగానే అయోధ్యకు సైకిల్ మీద ప్రయాణం చేయడం అందరిని అబ్బురపరిచిందని అయన అన్నారు. దారి పొడుగునా నేను అనంతరం ఎదుర్కొంటూ రోజుకు ఒక వంద కిలోమీటర్లు చెప్పనా 1500 కిలోమీటర్ల సైకిల్ పై వెళ్లడం చాలా ఆశ్చర్యం అనిపించిందన్నారు. రాత్రుల అక్కడక్కడ గుడిలో స్థావరం నుండి ఉదయం పూట సైకిల్ పై ప్రయాణం చేయడం చేస్తూ అయోధ్య చేరుకొని మొక్కులు చెల్లించుకోవడం అతని వీర అభిమానానికి గంగులయ్య అభినందనలు తెలియజేశారు. అలాంటి వ్యక్తికి సత్కరించడం చాలా సంతోషంగా ఉందని ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ కి తెలియజేయడం నా బాధ్యత గంగులయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ వంపూరి గంగయ్యతో పాటు శివ కుమార్, సిద్ధనాతి కొండలరావు, బొడ్డు వెంకట సూర్య ముకుంద,ఉప్పల వెంకట రత్నం, జనసేన పార్టీ ఐటీ టీమ్ కో ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్,అది కరుణకుమార్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి మైక్సెట్ హారన్లు ప్రమాదకరం కావా..

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని రామ్ నగర్ లోని విద్యుత్ స్తంభానికి కరెంటు తీగలు సమీపంలో మైక్ సెట్ హార్నలను బిగించారు ఇవి విద్యుత్ స్తంభానికి అమర్చడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉంది విద్యుత్ శాఖ అధికారులు నిత్యం ఈ రోడ్డు మీద నుంచే పెద్దపల్లి కి రాకపోకలు సాధిస్తూ ఉంటారు కానీ వారికి కనపడకపోవడం గమనహరం ఎప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మైక్ సెట్టర్లను తొలగించి వాటిని అమర్చిన వారు ప్రత్యేకించి స్తంభాన్ని ఏర్పాటు చేసుకుని అక్కడ అమర్చుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు

## వై.వి.సుబ్బారెడ్డిని కలిసిన రాష్ట్ర వైకాపా నేత 'వీసం'



నక్కపల్లి, జులై 07,, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు, ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి ని విశాఖపట్నంలోని కేంద్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర వైకాపా నాయకులు మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం సంబంధించి భవిష్యత్తు కార్యచరణ పై వైవితో రామకృష్ణ మాట్లాడారు. ఈ మేరకు దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాలు ఘనంగా మండలాల్లో జరిగేటట్లు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను సమయత్వం చేసే విషయంలో కృషి చేయాలని రామకృష్ణకు సూచించారు. అనంతరం రామకృష్ణ జిల్లా పార్టీ పెద్దలు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ ,ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి లను కలిసి కొన్ని విషయాలు వారితో మాట్లాడారు. రామకృష్ణ తో పాటు వైవిని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, గొర్ల బాబురావు, లోడగల చంద్రరావు తదితరులు ఉన్నారు.

## నిర్వాసిత ప్రజల సమస్యలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం

వి.ఆర్.పురం, జులై 07, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజక్ట్పై శ్వేత పత్రం విడుదల చేసినట్లుగానే, నిర్వాసిత ప్రజల సమస్యలపై శ్వేత పత్రం విడుదల చేయాలని, సిపిఎం రాష్ట్ర కార్యాదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం రేఖపల్లి ఎ.ఎస్. డి.ఎస్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయం ప్రాంగాణంలో సిపిఎం నాయకులు కుంజా నాగిరెడ్డి అధ్యక్షతన, పోలవరం నిర్వాసితుల సమస్యలపై మండల స్థాయి సదస్సు జరిగింది. మంతెన సీతారాం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం పోలవరం నిర్వాసితులను గాలికి వదిలేసిందని, చంద్రబాబు ప్రభుత్వం ప్రాజెక్టు పనుల పై దృష్టి సారించింది తప్ప, నిర్వాసితుల సమస్యల పై మాట్లాడటం లేదని ఆరోపించారు. బాబు ప్రభుత్వం తక్షణమే నిర్వాసితులకు నష్టపరిహారం, భూ పరిహారం, పునరావాస సమస్యల పై మాట్లాడాలన్నారు. ముంపు మండలాల్లో ఆర్.అండ్.ఆర్ ప్యాకేజి పెండింగ్ లో ఉందని, భూ నష్టపరిహారం అందరికి అందలేదన్నారు. గిరిజనులు సాగు చేస్తున్న డిఫారం పట్టా భూములకు నష్ట పరిహారం ఇవ్వలేదని, కనీసం అట్టి భూములకు ఇంత వరకు నోటిఫికేషన్ విడుదల చేయకపోవటం దారుణం అన్నారు. ఆనాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్.అండ్.ఆర్ వర్తింపచేయాలని కోరారు. సదస్సులో ఎంపిపి కారం లక్ష్మి, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చినబాబు, మండల నాయకులు పంకు సత్తిబాబు, పులి సంతోష్ కుమార్, కదల కొండారెడ్డి, కారం సుందరయ్య, వడ్లాది రమేష్ నిర్వాసితులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజయ్యపేటలో ఉచిత యోగా శిక్షణా తరగతులు



నక్కపల్లి, జులై 07,, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం రాజయ్యపేట గ్రామంలో శనివారం ఉదయం నుంచి ఉచిత యోగ శిక్షణా తరగతులను ప్రారంభించారు. హై స్కూల్ హెచ్ఎం నారాయణరావు, సీనియర్ ఉపాధ్యాయులు డివిఎస్ రావు పర్యవేక్షణలో వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రి యోగా టీచర్ దవరసింగి రాంబాబు బాల బాలికలకు యోగాసనాలు, ప్రాణాయామంపై శిక్షణ ఇచ్చారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా యోగా శిక్షణా తరగతులలో పాల్గొన్నారు.పిల్లలలో జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగేందుకు చక్కటి ఆరోగ్యానికి యోగా దోహదపడుతుందని హెచ్ఎం నారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ రాంబాబు మాట్లాడుతూ 20 రోజులపాటు ఈ గ్రామంలో పిల్లలకు యోగాసనాలు, ప్రాణాయామం ధ్యానం ,సూర్య నమస్కారాలపై శిక్షణ ఇస్తామని చెప్పారు. అనేక వ్యాధులు నయం కావడానికి చక్కటి ఆరోగ్యానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

## హోంమంత్రి అనితమ్మ ప్రజాదర్బార్కు స్పందన..



నక్కపల్లి, జులై 07,, ప్రభాతవార్త

హెూం మంత్రి అనిత మహిళలు ఎదుర్కొంటున్న అనేకమైన సమస్యలపై విశాఖపట్నంలోని తన ఇంటి వద్ద కు వినతలు సమర్పించేందుకు వచ్చిన పలువురు నుంచి ఆ వినతులను ఆదివారం స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి వినతలు స్వీకరించి సంబంధిత అధికారులతో రాష్ట్ర హెూంమంత్రి అనితమ్మ నేరుగా ఫోన్లో మాట్లాడారు. వచ్చిన వారికి ధైర్యం చెప్పి పంపించారు.

## కరెంట్ తీగలకు ఆనుకొని పరంజిపై నిర్మాణాలు..!

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో మర్రిబంద ప్రాంతంలో జగనన్న లేఔట్ లో సెంటు భూమిలో పేదలు గృహ నిర్మాణం చేసుకుంటున్నారు గత ప్రభుత్వం ఇచ్చిన సెంటు భూమిలో ఇళ్ల నిర్మాణం చేసుకుంటున్న వారిలో కొంతమంది మొదటి అంతస్తులో కూడా నిర్మాణం చేసుకుంటున్నారు వీరు నిర్మాణం చేసుకునే సమయంలో కరెంటు తీగలను ఆనుకుని నిర్మాణం చేసుకుంటున్నారు ఎంత జరుగుతున్న విద్యుత్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లే వివరిస్తున్నారు. వీరికి తోడు టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఇల్లు నిర్మాణం చేసుకునే సమయంలో ఎలా నిర్మాణం చేసుకుంటున్నారు జాగ్రత్తలు ఏం తీసుకుంటున్నారు అనేది కూడా చూడటానికి వీలులేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారు ఒక భవన నిర్మాణం చేసుకునే వారు కరెంటు తీగలను అనుకుని పరంజి వేసుకుని నిర్మాణం చేసుకుంటే వారికి ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారనేది ప్రశాంతంగా మారింది ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు విద్యుత్ శాఖ అధికారులు మునిసిపాలిటీ పరిధిలో భవన నిర్మాణాలు చేసుకునే వారిని ఒక దృష్టిలో చూడవలసిందిగా పలువురు కోరుచున్నారు

## ప్రభుత్వం మారితేగానీ అధికారులకు ఆక్రమణలు గుర్తుకు రాలేదా..

ఎలమంచిలి,జులై 07, ప్రభాతవార్త



ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో శేషుకొండ కాలనీలో బోరుబావి కబ్జాపై కూటమి నాయకులు ఫిర్యాదు పై మున్సిపల్ అధికారులు హడావుడి మొదలైంది. గత ప్రభుత్వంలో కాలనీలో గృహ నిర్మాణ సమయంలో హ్యాండ్ పంపును ఉన్న ప్రాంతాన్ని ఆక్రమించి హ్యాండ్ పంపు తీసేసి దాని స్థానంలో మోటారు అమర్చుకుని చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేశారు దీనిపై గతంలో స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు కానీ మున్సిపల్ అధికారులు కానీ ఎవరూ పట్టించుకోలేదు ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో కూటమి నాయకుల్లో తెలుగుదేశం నాయకులు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఆగమేఘాల మీద ప్రహరీ గోడను తొలగించి దాని మీద బిగించిన మోటర్ ను తొలగించి పనులను ప్రారంభించారు. ప్రభుత్వం మారినప్పుడే ఆక్రమణ గుర్తొచ్చాయా అంటూ స్థానికులు పలు విమర్శలు చేస్తున్నారు .ప్రహరీ గోడ తొలగించక ముందు

## 14న విశాఖలో మానవహక్కుల కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ రజతోత్సవం

### రాష్ట్ర కార్యదర్శి - ఎం శ్యాంప్రసాద్

అరకులోయ, జులై 07, ప్రభాతవార్త




విశాఖపట్నంలో ఈ నెల 14వ తేదీన మానవ హక్కుల కౌన్సిల్స్ స్వచ్ఛంద సంస్థ రజతోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఎం శ్యాం ప్రసాద్ తెలిపారు. ఆదివారం మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిధిలోని ఓ ప్రైవేటు అతిథి గృహం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు , అలాగే హక్కుల ఉల్లంఘనతో బాధితులైన వారికి న్యాయం చేసేందుకు గాను 1999 లో మానవ హక్కుల కౌన్సిల్ స్వచ్ఛంద సంస్థ ఏర్పడిందన్నారు. ఈ మేరకు సంస్థ రజతోత్సవాన్ని విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా మానవ హక్కుల పరిరక్షణ ఎన్జీవోల పాత్ర అనే అంశంపై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లా కళాశాల, ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థుల నుండి వ్యాస రచనలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు . వాటిలో ఉత్తమమైన వాటికి ప్రశంసా పత్రాలు కూడా అందజేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాద్ విచ్చేస్తారని చెప్పారు . ఈ సదస్సు దామోదరం సంజీవయ్య జాతీయ విశ్వవిద్యాలయం ప్రథమ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ వై సత్యనారాయణ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమం లో విశాఖపట్నం బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి సత్యనారాయణ, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు పి జగన్ మోహన్ రావు, డాక్టర్ అంబేద్కర్ లా కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీతామాణిక్యం తదితరులు పాల్గొంటారని చెప్పారు. పాత్రికేయుల సమావేశంలో మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు ఎల్ బి కళావతి, మండల అధ్యక్షురాలు వి ద్రౌపతి, జిల్లా కోఆర్డినేటర్ పి రాజేష్, మండల కార్యదర్శి దీనా రాణి, డిపెండర్లు లక్ష్మి, నిర్మల, తులవతి, సౌజన్య, కే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజలకు అందుబాటులో ఇసుక...



ఎటపాక, జులై 07, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అలాగే కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మైనింగ్ భూగర్భ శాఖల నిబంధనలకు అనుగుణంగా మండల పరిధిలోని గుండాల గ్రామం లో ఈ నెల ఎనిమిది నుంచి మండల పజలకు అందుబాటు లో ఇసుక తక్కువ ధరకే లభ్యమవుతుంది అని దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ఆదివారం పత్రిక ప్రకటన లో తెలిపారు.గుండాల జాతీయ రహదారి ప్రక్కన ఉన్న ఇసుక యార్డ్ ను 1 గా అలాగే లోపల ఉన్న యార్డ్ ను 2 గా అని మైనింగ్ అధికారులు గుర్తించారు అని అన్నారు.దీనికి మైనింగ్ అధికారులు తెలిపిన అన్ని పన్నులు కలిపి చార్జి టన్నుకు 312 నగదు చెల్లించవలసి ఉంటుంది అని అన్నారు. ప్రతిమ ఇన్ఫ్రాకృర్ ప్రవేట్ లిమిటెడ్ వారు స్థానిక తహసీల్దార్ కు గుండాల ఇసుక ర్యాంపు ను అప్పగించారు.

## అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు వై.వి.సుబ్బారెడ్డి అభినందనలు

అరకులోయ, జులై 07, ప్రభాతవార్త



అరకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం కు ఆదివారం విశాఖ లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ మరియు రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి తన అభినందనలను తెలియజేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగం భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా వై వి సుబ్బారెడ్డి శు భాకాంక్షలు తెలియజేస్తూ, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, అరకులోయ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు శెట్టి రోషిణి, కమిడి అశోక్, డుంబ్రిగూడ జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు చట్టారి జానకమ్మ, పెదబయలు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు కూడ బొంజుబాబు అనంతగిరి మండల ప్రజా పరిషత్ సభ్యులు శెట్టి నీలవేణి, అనంతగిరి వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, అరకు వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులుబి బాక సింహాచలం, జన్నీ నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.



## నేటి నుండి ఇసుక అమ్మకాలు

### - జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, జులై 07, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో ఈనెల 8వ తారీకు సోమవారం నుండి ఇసుక అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలు, మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్ సూచనల మేరకు జిల్లాస్థాయి కమిటీలో చర్చించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా ధర నిర్ణయించినట్లు తెలిపారు. ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా అత్యంత పారదర్శకంగా గిరిజన సంఘాల ద్వారా ఇసుక అమ్మకానికి నిర్ణయించినట్లు తెలిపారు. ఎటపాక మండలంలో గుండాల-1 డిపోలో 87,800 మెట్రిక్ టన్నులు, గుండాల-2 డిపోలో 79,026 మెట్రిక్ టన్నులు కలిపి మొత్తం 1,66,826 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని వివరించారు. అవసరమైన ప్రజలు ఈ ఇసుకను మెట్రిక్ టన్నుకు 300 రూపాయలు చొప్పున చెల్లించి పొందవచ్చు అన్నారు. ఇసుక కొనుగోలు చేసిన వినియోగదారులు వారి స్వంత ఖర్చులతో తరలించుకోవచ్చని, అయితే రవాణా ఛార్జీలు మెట్రిక్ టన్నుకు కిలోమీటర్ కు ఐదు రూపాయల ధర నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

## మోడీ పిలుపుతో కొత్త పాడేరులో నాటిన మొక్కలు

పాడేరు, జులై 07, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామ 283 బూత్ లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లి కోసం ఒక్క మొక్క నాటమని పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పాడేరు పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ కురుసా పెద్దమ్మి సమక్షంలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి : సిఎం రమేష్



8లో



జగన్నాథుని రథయాత్రలో ఎంపి శ్రీభరత్, టిడిపి జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ, టిడిపి పార్లమెంట్ నేత ఎర్రబెల్లి ప్రభాకర్‌రావు, టిడిపి నేత టి.రాజగోపాల్‌రెడ్డి, జగన్నాథ స్వామి ఆలయ ఈవో, తదితరులు పాల్గొన్నారు.

## రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతం

- అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సిఎం రమేష్



8లో



ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

వార్త 8లో

## ఆ నిందితుడ్ని వదిలే ప్రసక్తే లేదు

- కొప్పుగుండుపాలెం మైనర్ బాలిక హత్య ఘటనపై హోంమంత్రి అనిత స్పందన



8లో

## నేత్రపర్వంగా జగన్నాథుని రథయాత్ర

- స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, సీతంరాజు సుధాకర్, తదితరులు





9లో

## టీచర్ అనే పదంలో ఏదో తెలియని శక్తి

- ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమంలో హోంమంత్రి అనిత



8లో

## మోదకొండమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు



9లో

- సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది రాక
- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ
- కలెక్టర్ దంపతుల ప్రత్యేక పూజలు

## నూతన సిపి కొరడా



8లో

- అవినీతి ఖాకీపై వేటు
- లారీ డ్రైవర్ నుంచి డబ్బులు వసూలు చేసిన హార్బర్ క్రైమ్ కానిస్టేబుల్ సస్పెన్షన్
- అక్రమార్కుల గుండెల్లో పరిగెడుతున్న రైళ్లు

## సరికొత్త ఫీచర్లతో ఈపిడిసిఎల్ మొబైల్ యాప్



8లో

- సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్
- వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ ఏసిపిగా కింజరాపు ప్రభాకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఏలూరు డిటిసి నుంచి బదిలీపై వచ్చారు. గతంలో ఇక్కడ పలు హోదాల్లో పనిచేసిన అనుభవం ఉంది. అంతకుముందు సిపి శంఖబ్రత బాగ్చీని మర్యాదపూర్వకంగా కలిశారు.

- విశాఖక్రైమ్, ప్రభాతవార్త

## మానవత్వం చాటుకున్న సిపి

- రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన తండ్రీ కొడుకుని చూసి ఆసుపత్రికి తరలింపు



8లో

## దొంగలకు అరదండాలు

- జూన్ నెలలో 99 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు - రూ. 78, 60,266 సొత్తు అపహరణ- 80 కేసుల్లో 57 మంది నేరస్థులు అరెస్టు- రూ. 37, 12,715 చోరీ నగదు స్వాధీనం- చాట్‌బాల్, సిఈఐఆర్‌ల ద్వారా 275 సెల్‌ఫోన్లు రికవరీ
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిపి శంఖబ్రత బాగ్చీ




8లో




8లో

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ
- అర్జీదారులు వినియోగించుకోవాలని పిలుపు

## కొండలను మింగేస్తున్నారు

- శేషుకొండలో సగభాగం వరకు గ్రావెల్ తరలింపు - ప్రస్తుత ఎమ్మెల్యే విజయ్ ఆగ్రహంతో నిలిచిపోయిన తవ్వకాలు - పట్టించుకోని అధికారులు



అక్రమంగా కొండను తవ్వేసిన దృశ్యం

8లో



గ్రావెల్‌ను తరలించేందుకు ఏర్పాటు చేసిన రోడ్డు

## రథయాత్రలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం

**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**

జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృతం అని అనకాపల్లిత పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ అన్నారు. అనకాపల్లి పట్టణం గవరపాలెంలో ప్రఖ్యాతి గాంచిన శ్రీ బలభద్ర శ్రీ సుభద్ర సమేత శ్రీ జగన్నాధస్వామి వారి రథయాత్ర సందర్భంగా స్వామివారనిని ఎంపీ సీఎం రమేష్ దంపతులు శాసనసభ్యులుకొణతాల రామాకృష్ణ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవిందసత్యనారాయణ లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి రథాన్ని లాగి రథయాత్రను ప్రారంభించారు. అంతకుముందు స్వామి వారికి ఎంపి సీఎం రమేష్ సతీమణి శ్రీదేవి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ జగన్నాధస్వామి వారి రథయాత్రలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతమని అన్నారు. అన్ని వర్గాలనూ ఒకే చోటుకు చేర్చి వారి మధ్య ఐకమత్యాన్ని పెంపొందింపచేయడానికి రథయాత్ర ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ సీఎం రమేష్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో టీడీపీ నాయకులు దాడి రత్నాకర్, మళ్ళ సురేంద్ర, ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు, కూటమి నాయకులు అశేష ప్రజానికం హాజరయ్యారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కలిసిన పల్లా

**విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త**

రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆహ్వానం మేరకు శనివారం ఆయన నివాసానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు భేటీ అయ్యారు. ఒటన్నర పాటు సాగిన ఆత్మీయ సమావేశం రాష్ట్రంలో జనసేన ,తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ద్వారా రాష్ట్రానికి అత్యంత ప్రయోజనం కలిగేలా వ్యవహరించాలని ఇరు పార్టీ నేతల నిర్ణయం తెలుసుకొని రాష్ట్ర ప్రజల ఆశలు ఆకాంక్షలను అనుగుణంగా కూటమి పార్టీ శ్రేణుల్లో ఎక్కడ పొరపొచ్చాలు లేకుండా నేతలు వ్యవహరించాలని నిర్ణయం జరిగింది. రాష్ట్రంలో ప్రజలు రాక్షస పాలన అంతమొందించాలని కూటమికి ఇచ్చిన ఆదరణను మరింత పెంపొందించుకోని నిలబెట్టుకునేలా క్షేత్రస్థాయిలో వ్యవహరించాలి స్సన అంశాలపై చర్చించిన ఇరువురు నేతలు చంద్రబాబు పవన్‌కళ్యాణ్ లక్ష్యం వల్లనే మోడీ ఆశీస్సులతో ఏర్పాటైన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని పల్లా శ్రీనివాస్ తెలిపారు. జనసైనికులు క్షేత్రస్థాయిలో చూపించిన రణత్సావం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేశారని వివరించారు. భారతీయ జనతాపార్టీ అభిమానుల అదరణ సమిష్టిగా పవన్‌కళ్యాణ్ వ్యాఖ్య భారీ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలక తీర్పునకు అనుగుణంగా కనీసం దశాబ్ధాం పాటు ఈమైత్రికొనసాగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఇరువురి నేతల ఆకాంక్షదీనికి అనుగుణమైన కార్యాచరణను నిరంతరం తమ పర్యవేక్షణలో అనుసరించేలా చూడాలని నిర్ణయం జరిగింది, ఎక్కడైనా బేధాభిప్రాయలు తలెత్తుతాయన్న సూచనలు కనిపించిన వెంటనే వాటిని సరిదిద్దే విధంగా మార్గదర్శకాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన ఇవ్వడం ద్వారా గత పాలనలో జరిగిన అరాచకాన్ని ప్రజలు మరింతగా అవగతం చేసుకునేలా వ్యవహరించాలని నిర్ణయించారు.

## కొండలను మింగేస్తున్న మాఫియా...

**ఎలమంచిలి, జూలై 7, ప్రభాతవార్త**

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పెద్దపల్లి వెళ్లే రహదారి పక్కన శేషుకొండ ను కొందరు కొంతకాలంగా గ్రావెల్ కోసం రాయి కోసం తవ్వేస్తున్న పట్టించుకొని అధికారులు యదేచ్ఛగా మాఫియా కొండకు బాంబులను అమర్చి బ్లాస్టింగ్ చేస్తున్న కనీసం అటుగా చూడలేదు కొద్ది నెలల క్రింతం ఇక్కడ గ్రావెల్ దందా జరుగుతుందంటు కొందరు అదికారులకు సమాచారం ఇవ్వడంతో అప్పటిలో మైన్స్ అధికారులు వచ్చి హడావిడి చేశారే తప్ప ఎవరైతే కొండను తవ్వుతున్నారు వాళ్ళ మీద కనీసం చర్యలు కూడా తీసుకోలేదు దీంతో ఇక్కడున్న మాఫియా దారులు అందరూ ఏకబై కొండ చుట్టూ భాగాన్ని వంతులుగా పాడుకుని ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారి తగుతున్నారు. పర్యావరణం ఓ పక్కన కాపాడాలంటూ పర్యవరణ ప్రేమికులు కొండల ను తవ్వేస్తున్నారంటూ తమ గోడును వెళ్ళబోతున్న అధికారులు మాత్రం చూసీచూడనట్లు వ్యవహరింస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చట్ట విరుద్ధమైన కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించిందని ఇదే నిదర్శనం రెండు రోజుల నుంచి ఈ చుట్టుపక్కల ట్రాక్టర్లు కానీ బ్లాస్టింగ్ గాని జరగడం లేదు దీనికి కారణం రూరల్ పోలీసులు రెండు ట్రాక్టర్లనుసీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించారు. అప్పటినుంచి ఇక్కడ తవ్వకాలను నిలిపివేశారు దీనిపై స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఏమిటి తవ్వకాలు ఇంకా ఎంత దోచుకుంటారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన నియోజకవర్గంలో అక్రమ తవ్వకాలు ఎక్కడా జరగడానికి వీల్తేదంటూ అదికారులకు ఆదేశాలు జారీ చేశారు. అక్రమంగా ఏక్కడైనా త్వకాలు జరిగిన వారి ఎంతటివారైనా సహించేది లేదంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కొండకు సమీపంలోనే జగనన్న లేఔట్ శేషు కొండ కాలనీలు ఉన్నాయి. వీరందరూ ఈ గ్రావెల్ రాయి తరలించే ట్రాక్టర్లతో ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితులు ఉండేవి ఎన్నిసార్లు అధికారులకు తెలియజేసిన ఎవరూ పట్టించుకునే వారు లేరు. ప్రస్తుత ఎమ్మెల్యే దృషి సారించడంతో ఆగిన కొండ తవ్వకాలు ఈ ప్రాంత వాసులు ఊపిరి పీల్చుకున్నట్లు ఉంటుందని అనుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ తవ్వకాలపై పూర్తి దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.

## ఆ నిందితుడ్ని వదిలే ప్రసక్తే లేదు...

**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**

రాంబిల్లి మండలం కొప్పు గుండుపాలెంలో మైనర్ బాలికపై హత్యా ఉదంతం దురదృష్టకరమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఎట్టిపరిస్థితిల్లో నిందితుడిని పట్టుకుంటామని అన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా పోలీసు బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తనను వేధిస్తున్నారని బాలిక పోలీసులకు ఫిర్యాదులు చేసినా వారు స్పందించలేదన్న విలేకరుల ప్రశ్నకు బదులిస్తూ ఈ కేసులో పోలీసులు నిర్లక్ష్యం ఉంటే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మహిళల భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. వైసీపీ హాయాంలో బాహటంగా మర్డర్ లు మానభంగాలు, లైంగికవేదింపులు జరిగాయిని పోలీసు దర్యాప్తులు ముందుకు సాగకుండా ఆ పార్టీ నేతలు వత్తిడి తీసుకువచ్చేవారిని ముద్దాయిలు పబ్లిక్ గా తిరిగేవారని అన్నారు. ఈ ప్రభ్తువ హాయాంలో అటువంటి ఆటవిక చర్యలు సాగనీయమని అన్నారు. కొప్పు గుండు పాలెంలో మైనర్‌బాలిక ఉదంతం మనసును కలిచివేసిందని అన్నారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడి బాలిక కుటుంబానికి న్యాయం చేస్తామని చెప్పారు. ఈకేసులో పురోగతిని ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీతో మాట్లాడుతున్నామని చెప్పారు. చీరాల ఘటనలో కూడా నిందితులను 36 గంటల్లో పట్టుకున్నామని తెలిపారు. ప్రధానంగా గంజాయి మత్తులో యువకులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని అందుకే గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామని పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## టీచర్ అనే పదంలో ఏదో తెలియని శక్తి ఉంది..

**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**

టీచర్ అనే పిలుపులో ఏదో తెలియని శక్తి దాగి ఉందని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు ఆదివారం స్థానిక సత్యాస్ లక్ష్మీగ్రాండ్ ఫంక్షన్ హాల్లో పిఆర్టియు ఆధ్వర్యంలో జరిగిన ప్రతిభకు పట్టాభిషేకం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి సన్మానించారు. విద్యార్థులను మంత్రి సన్మానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవంతో కూడుకున్నదని టీచర్ అనే పదంలో తెలియని శక్తి ఉందని అన్నారు. మహోన్నతమైన వృత్తి ఉపాధ్యాయవృత్తి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా టీచర్స్ పోరాటం చేశారని ఉపాధ్యాయుల పోరాటంలో న్యాయం ఉందన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పాఠాలు చెప్పకుండా కంకర, సిమ్మెంట్ కు ఫోటోలు తీసుకుంటే ఉత్తమ ఫలితాలు ఎలా వస్తాయన్నారు. ఇప్పుడు ట్రిబుల్ ఇంజన్ సర్కార్ ఉందన్నారు. చంద్రబాబునాయుడు నన్ను తండ్రిలాగ ప్రోత్సహించారని చెప్పారు. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సీపీ శంఖబ్రత బాగ్చి

**విశాఖక్రైమ్, జూలై 7, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన తండ్రి కొడుకులను విశాఖ నగర పోలీస్ కమిషనర్ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఆదివారం ఉదయం సంపత్ వినాయక ఆలయం దగ్గరలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో తండ్రి కుమారుడు గాయాలయ్యాయి అదే సమయంలో అటుగా వెళ్తున్న సీపీ గాయాలతో ఇబ్బంది పడుతున్న వారిని గమనించారు. తక్షణం స్పందించి కాన్వాయ్ ఆపి తన కారులో స్వయంగా సీపీ క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎన్ఆర్ ఐ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. సకాలంలో స్పందించి తమ పట్ల చూపిన ప్రత్యేక చొరవకు తండ్రి కుమారులు సీపీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## దొంగలకు అరదండాలు..

**విశాఖక్రైమ్, జూలై 7, ప్రభాతవార్త**

విశాఖ నగరంలో పోలీసులు దొంగల వేట గాలించి నేరస్తులకు బేడీలు తీశారు. ఈ ఏడాది జూన్ లో నమోదైన డెకాయిటీ దోపిడీ, ఇళ్ల చోరీలు, స్నాచింగ్స్ వాహనాల దొంగతనాలను ఛేదించడానికి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, జాయింట్ సీపీ ఫకీరప్ప ఆదేశాల మేరకు క్రైమ్ డీసీపీ వెంకటరత్నం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి దాదాపు నేరస్తులను కనిపెట్టారు. ఈ మేరకు ఆదివారం పోలీసు సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు కమిషనర్ వీటికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈఏడాది జూన్ లో నగరంలో మొత్తం 99 చోరీ నేరాలు నమోదైనట్లు సీపీ తెలిపారు. ఈ నేరాల్లో సుమారు రూ.78.60,266 విలువైన సొత్తు దొంగిలించబడిందని చెప్పారు. నేరస్తులను కనిపెట్టి దానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈమేరకు 57 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.37,12,712 విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఛేదించిన 80 కేసుల్లో 1 దోపిడీ కేసు, 3 పగటిపూట ఇళ్ల బద్దలు కొట్టడం 17 రాత్రి హౌస్ లు పగలగొట్టడం 9 స్నాచింగ్లు ఒకటి ఆటో దొంగతనం ఒకటి కారు దొంగతనం 16 సాధారణ దొంగతనాలు 7 ద్విచక్ర దొంగతనాలున్నాయని తెలిపారు ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా జూన్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాల్లో 338 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 120 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలియజేశారు. అలాగే చాట్‌బాట్, సీఈఐఆర్ ద్వారా దొంగిలించబడిన , కోల్పోయిన మొబైల్లను రికవరీ చేసినట్లు చెప్పారు. ఈనెలలో రూ. 41.25 లోల విలువచేసే 2784 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు.

## సరికొత్త ఫీచర్లతో ఈపీడీసీఎల్ మొబైల్ యాప్

**విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపినీ సంస్థ ఈస్టర్న పవర్ మొబైల్ యాప్ ను సరికొత్త ఫీచర్లతో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువచ్చిందని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీరాజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఈస్టర్న్ పవర్ మొబైల్ యాప్ డైన్లోడ్ చేసుకొని వినియోగదారుని 16 అంకెల సర్వీసు నెంబర్ నమోదు చేసుకోవడం ద్వారా మొబైల్ యాప్‌లో బిల్‌పే ఆప్షన్ ద్వారా విద్యుత్ బిల్లులను ఎటువంటి అదనపు రుసుము లేకుండా అత్యంత సులభతరంగా చెల్లించవచ్చునన్నారు. అంతేకాకుండా వినియోగదారుని సర్వీసుకు సంబందించిన విద్యుత్ వినియోగం బిల్లు వివరాలు చెల్లింపు సరఫరా పరిస్థితి వివరాలు తెలుసుకొవచ్చున్నారు. మై యుసెజ్ ఆప్షన్ ద్వారా విద్యుత్ మీటర్‌లో ఉన్న రీడింగ్ ప్రకారం కేవలం ప్రస్తుత వినియోగపు యూనిట్ల సంఖ్యను నమోదు చేయడం ద్వారా విద్యుత్ బిల్లులను వినియోగదారులై యాప్ ద్వారా లెక్కించుకోవచ్చున్నారు. యాప్ ద్వారా ఆధార్ నంబర్‌కు విద్యుత్ సర్వీసును అనుసంధానం చేసుకోవడంతోపాటు విద్యుత్ సంబంధిత సమస్యలను ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.

## కూటమి విజయంతో ఏపీ రాష్ట్రాభివృద్ధి..

**అనకాపల్లి, జూలై 7, ప్రభాతవార్త**

ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఏ కూటమి విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం వలన రాష్ట్రాసర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సభలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈసందర్భంగా సీఎం రమేష్ మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి విజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలియజేశారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తనను ఎంతో ఆదరించి భారీ మెజారిటీ తో గెలిపించిన ప్రజలకు ఋణపడి ఉంటానన్నారు. మీ సేవకుడిగా సేవచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ముందుగా ఎంపీ సీఎం రమేష్ కు గజమాలతో సత్కరించారు కూటమిలో ఉన్న బీజేపీ టీడీపీ జనసేన నాయుకలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి ప్రయత్నం చేయాలన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వంతో మంచి సత్సంబందాలు కలిగిన వ్యక్తిగా ఎంపీ రమేష్ సహకారంతో హామీలనుపూర్తి చేస్తానన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామానాయుడు టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య కుమారు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆనందపురం, జూలై 7, ప్రభాతవార్త**



ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2006-2007విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన సుమారు 30మంది విద్యార్థులు మండలంలోని గుడిలోవలో కలుసుకున్నారు. జ్ఞాపకాలను నెమరి వేసుకుంటూ ఒకరిని ఒకరు ఆత్మీయ పలకరించుకొని యోగక్షేమాల అడిగి తెలుసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేసి రోజుంతా హాయిగా గడిపారు. అనంతరం ఒకరికి ఒకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

## కొత్త సీపీ కొరడా..

**విశాఖక్రైమ్, ప్రభాతవార్త**

విశాఖ నగర పోలీస్ కమిషనర్ కొరడా ఝులిపించారు. అవినీతి హెడ్ కానిస్టేబుల్ పై వేటు వేసి తన యాక్షన్‌ను ప్రారంభించి అక్రమార్కుల గుండెల్లో రైళ్లను పరిగెట్టిస్తున్నారు. అవినీతి వద్దు ప్రజాసేవ ముద్దు అన్నది తన లక్ష్యమని స్వీకరించిన రోజే డా.శంఖబ్రతబాగ్చి పోలీసు అధికారులకు సిబ్బందికి స్పష్టంగా తెలియజేశారు అవినీతికి పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజా సేవే పోలీసుల బాధ్యతని వారి సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి చెప్పారు. కానీ కొందరు మాత్రం సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరికలను కనీసం పట్టించుకోకుండా అవినీతి మార్గం వైపే మొగ్గు చూపెడుతున్నట్టు పోలీస్ బాస్ దృష్టికి వెళ్ళింది అంతే సీపీ యాక్షన్ లోకి దిగారు లారీ డ్రైవర్ నుంచి డబ్బులు వసూలు చేసిన హార్బర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ వర్మ శనివారం రాత్రి నైట్ రౌండ విధులలో తనతో పాటుగా విధులు నిర్వహిస్తున్న హోంగార్డుతో డబ్బులు వసూలు చేయించిన తీరును ఒకగుర్తు తెలియని వ్యక్తి వీడియో తీసి సీపీ విడుదల చేసిన 7995095799ఫోన్‌నెంబర్ కు పంపించారు. ఈమేరకు సదరు వీడియోను సీపీ శంఖబ్రత బాగ్చి పూర్తిగా పరిశీలించి విచారణ జరిపారు. విచారణలో డబ్బులు వసూలు చేయించినట్లు నిర్ధారణ కావడంతో హెడ్ కానిస్టేబుల్ వర్మను విధుల నుంచి సస్పెండ్ చేశారు. విధులలో ఎటువంటి అవినీతికి పాల్పడినా లంచం తీసుకున్నా ఎట్టి పరిస్థితిల్లోనూ ఉపేక్షించేది లేదని తక్షణం కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుందని ఈ సందర్భంగా సీపీ పోలీస్ అధికారులకి సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు. నగర పోలీసు శాఖలో ఎవరైనా లంచం అడిగినా తీసుకున్నా వెంటనే సదరు వీడియోను లేదా ఆడియో ను 7995095799ఫోన్ నెంబర్‌కు తెలియపర్చాలని ప్రజలకు సీపీ విజ్ఞప్తి చేశారు. సమాచారం తెలిపిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. అవినీతి హెడ్ కానిస్టేబుల్ వ్యవహారాన్ని వీడియో ద్వారా తెలియజేసినందుకు ఆ వ్యక్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా సీపీ యాక్షన్‌తో విశాఖ నగర పోలీస్ శాఖలో కలకలం నెలకొంది. ఏ క్షణం ఎవరి బాగోతం బయటపడి చీటి చిరిగిపోతుందో అన్న భయంలో అక్రమార్కులు ఉన్నట్లు తెలుస్తుంది. సీపీ యాక్షన్ స్పీడ్ పెంచితే విశాఖ పోలీస్ శాఖలో ఉన్న అవినీతి ఖాకీల లెక్కలు తేలిపోతాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి.

## వరినారుమళ్ళలో జాగ్రత్తలను పాటించాలి : ఏఓ రమేష్‌నాయుడు

**రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త**

వరి నారుమళ్ళు ఎదుగుదలకు రైతులు తగు జాగ్రత్తలను పాటించాలని రాజవొమ్మంగి మండల వ్యవసాయాధికారి పి.రమేష్‌నాయుడు సూచిస్తున్నారు. ఎకరం విస్తీర్ణంలో గల వరినారు ఎదుగుదలకు కిలో యూరియా, కిలో డిఏపి వేయాలన్నారు. కొంచెం ఎదిగిన పిదప మరలా ఒక కిలోయూరియాను వేయాలన్నారు. నారుమడి మధ్యలో కాలి బాటలకు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కలుపు నివారణ, నారు ఎదుగుదలకు గాలి, వెలుతురు పుష్కలంగా ఉండటానికి కాలిబాటలు దోహదపడతాయన్నారు. నారు ఎదుగుదలల్లో ఎక్కువగా అగ్గితెగులు వస్తాదన్నారు. వరినారు చివర్లు ఎర్రగా మారి ఎండిపోతాయన్నారు. నారు మొవ్వు దగ్గర పడిపోతుందన్నారు. నారు మెడవిరుపు వస్తాదన్నారు. ఈ తెగులు నివారణకు ఒక లీటరు నీటికి ట్రైసైక్లోజెల్ 0.06 యం.యల్ మందు వంతున కలిపి పిచికారీ చేయాలన్నారు.

## ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐగా పప్పల పాపారావు బాధ్యతల స్వీకరణ

**ఆనందపురం, జూలై 7, ప్రభాతవార్త**

ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐగా పి.పాపారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రజలందరూ సహకరించాలని, డ్రైవింగ్ చేసేవారు తప్పనసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదని మద్యం చేసి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ బ్రాంచ్ ఆనందపురం వచ్చినట్లు తెలిపారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" జులై 8వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు పత్రికా ప్రకటన తెలిపారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెర్వెర్చుతున్న పల్లా

### ప్రశంసల జల్లు కురిపిస్తున్న నియోజకవర్గ ప్రజలు

### ఆదర్శ నియోజకవర్గంగా గాజువాక

### ఏపీ టీడీపీ అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా

**గాజువాక, జులై 07, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే గా పల్లా శ్రీనివాసరావు ప్రమాణస్వీకారం చేసి నెల రోజులు గడవక ముందే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నేరవేర్చడంతో నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం అగనంపూడి టోల్ ప్లాజా తొలగింపుకు పల్లా శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. తాజాగా కొత్త గాజువాక కూడలిలో గాజువాక నుంచి బీసీ రోడ్డుకు రాకపోకలు సాగించేందుకు వాహన దారులకు ఆటంకంగా ఉన్న విభాగినిలను ఆదివారం ట్రాఫిక్ సిబ్బంది తొలగించడంతో ఒక ప్రక్క వాహన దారులు,మరో ప్రక్క స్వర్ణకారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు ఈ సమస్యను ఎమ్మెల్యే పల్లా దృష్టికి తీసుకెళ్ళడంతో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నేడు అది నెర్వెర్చారు. ఇచ్చిన హామీలు అన్ని దశలు వారీగా నేరవేర్చుతామని,గాజువాకను పక్కా ప్రణాళిక తొ మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దడమే ప్రధాన లక్ష్యం అని పల్లా శ్రీనివాస్ తెలిపారు.

## తుంగ్లాంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర మహోత్సవం

**గాజువాక, జులై 07, ప్రభాతవార్త**



జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం గ్రామంలో జగన్నాథుని రథయాత్ర ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ మహొత్సవంలో 69 వ వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి రథయాత్ర ప్రారంభించి స్వామి వారి ఆశీస్సులు పొంది రథయాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే..

**గాజువాక, జులై 07, ప్రభాతవార్త**



జూలై 21 వ తేదీ, ఆషాఢ మాసం లో వచ్చే గురు పౌర్ణమి ని పురస్కరించుకుని ఆదివారం విశ్వేశ్వర నగర్ ఏరియా లో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విశాఖపట్నం కమిటీ సభ్యుల వారి ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. గురువు "గు"ణాతీతుడు అలాగే "రూ"పవర్జితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపంలేదు కాబట్టి "గురు"అన్నారు. ఇంకా "గుంద్రము అను పదము నుండి పుట్టిన పదమే గురువు" అని, ఆది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమి పై భగవంతుడు (శ్రీకృష్ణుడు) గా జన్మిస్తే ఆయనను గురువు అని అంటామన్నారు. దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. ఆషాడ మాసం లో చంద్రుడు గుండ్రం గా పెద్ద గా ఉండుట వలన గురు పౌర్ణమి గా నిర్ణయించి సాక్షాత్తు శ్రీ కృష్ణుడు ని మాత్రమే జగద్గురువు గా భావించి గురు పూజ చెయ్యాలి అని తెలియజేశారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక - విశాఖపట్నం కమిటీ అధ్యక్షుడు,సభ్యులు శ్రీనివాస్,అప్పారావు, రమణ, విజయ్, అరుణ్,మల్లేష్, మోహన్ అప్పల నాయుడు, మంగ, లక్ష్మి , మనీమ ,శ్రేయ, దేవీ , పద్మ, కన్యక , తదితరులు పాల్గొన్నారు.

## ఆటో అండ్ మోటార్ కార్మికులకు నష్టం కలిగించే చట్టాన్ని రద్దు చేయాలి....

**కసింకోట జులై 07, ప్రభాతవార్త**





కసింకోట మండలం నర్సింగబిల్లి లో ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) తమకు నష్టం కలిగించే చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేయాలని నిరసన తెలియజేశాయి. గతంలో ప్రవేశపెట్టిన చట్టాన్ని దేశంలో అన్ని మోటార్ అండ్ ఆటో కార్మిక యూనియన్లు నిరసనలతో అమలు కాలేదని అన్నారు. ఇప్పుడు ఎలక్షన్ అయిపోయిన తర్వాత కొత్త ప్రభుత్వం మరల ఈ నష్టం కలిగించే చట్టాన్ని అమలు చేయడం చాలా దుర్మార్గమైన అన్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు శంకర్, సిఐటియు జిల్లా నాయకులు దాకారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు గుదిబండల గా తయారుచేసిన కొత్త మోటార్ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, దానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. జీరో వడ్డీకి బ్యాంకు ద్వారా ప్రభుత్వాలు రుణాలు మంజూరు చేయాలని, 50 సంవత్సరాలు దాటిన ప్రతి డ్రైవర్ కి ఉచితంగా వైద్య సౌకర్యం కల్పించి, పెన్షన్ సౌకర్యాలు ఇవ్వాలని, ఇన్సూరెన్స్, టాక్సు, చలానాలు, స్పేర్ పార్ట్స్ ధరలు, ఆర్టీవో మరియు పోలీస్ కేసులు బనాయించడం తగ్గించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు ఎం.వీ.ఎస్., అప్పారావు, రాజు, ఎం. రవి తదితరులు పాల్గొన్నారు

## అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ

### రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చరపాక నాగార్జున రాజు

**గాజువాక, జులై 07, ప్రభాతవార్త**



అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ 2024-2026 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నిక ఆదివారం చీరాలలో జరిగింది. జాతీయ అధ్యక్షులు కె అయ్యప్ప దాస్, జాతీయ కార్యదర్శి బెల్లపు హరిప్రసాద్ ఎన్నిక చేసి వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చరపాక నాగార్జున రాజు ను, రాష్ట్ర అధ్యక్షులుగా పైలా ఆదిమోహన్ రెడ్డిని నియమించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి గా తనను నియమించి నందుకు జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాసుకు జాతీయ కార్యదర్శి బెల్లపు హరి ప్రసాద్ కు, రాష్ట్ర అధ్యక్షుడు పైలా ఆది మోహన రెడ్డిలకు చరపాక నాగార్జున కృతజ్ఞతలు తెలిపారు.

## కరాటేతో ఆత్మ రక్షణ



**గాజువాక, జులై 07, ప్రభాతవార్తర్త**

విశాఖ జిల్లా కరాటే చంపియన్ షిప్ 2024 కరాటే పోటీలు జీవీఎంసీ 59వార్డ్ ములగాడ హౌసింగ్ కాలనీ లో మాస్టర్ ఆనంద్ బాలు, పెద్దాడ బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగినవి. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి వార్డ్ వైస్సార్సీపీ ఇంచార్జి పుర్రె సురేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వాలన చేసి ప్రారంభం చేసారు. ఈసందర్భంగా సురేష్ యాదవ్ మాట్లాడుతూ కరాటే అనేది ఆత్మ రక్షణ కోసం అందరు నేర్చుకోవాలి అని ముఖ్యం గా ఆడపిల్లలు ముందు ఉండాలి అని తెలిపారు. అనంతరం ముగింపు కార్యక్రమం లో పాల్గొని బహుమతులు అందజేసి పోటీదరులను అభినందించారు. ఈ పోటీలో జిల్లా మొత్తం నుండి అధిక సంఖ్యలో పోటీదారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మాస్టర్ లు పోలా రావు, వైస్సార్సీపీ నాయకులు కుంచరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యలపై అవగాహన

**మధురవాడ, జులై 07, ప్రభాతవార్త**



ఈరోజు జీవీఎంసీ 6వ వార్డు పరిధి సేవానగర్ కాలనీలో గంజాయి, డ్రగ్స్, వయసులో ఉన్న పిల్లలు క్షణిక ఆవేశంలో అనాలోచిత నిర్ణయాలు వలన తల్లిదండ్రుల గురించి ఆలోచించకుండా ఆత్మహత్యలు చేసుకోవడం పలు అంశాలు పై పి.ఎం పాలెం పోలీస్ వారు అవగాహన, అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వాటి పై మాట్లాడడం జరిగింది. ఇలాంటివి మరల కాలనీలో మరెన్నోడు పునరావృతం కాకుండా కాలనీ ప్రజలకు చైతన్యం కలిగించారు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీఎం పాలెం లా అండ్ ఆర్డర్ సిఐ రామకృష్ణ గారు, క్రైమ్ సీఐ రాంబాబు గారు, లా అండ్ ఆర్డర్ ఎస్సై సునీత గారు, జిల్లా పార్లమెంటరీ యువత ఉపాధ్యక్షులు లొడగల జానకిరామ్ గారు అలాగే సేవా నగర్ కాలనీ అధ్యక్షులు ఉమామహేష్, అనిల్ కుమార్, సెక్రెటరీ వరుణ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ భరత్ కుమార్, మహిళా అధ్యక్షులు లూథియా, వేలమణి గారు, యువత అధ్యక్షుడు ఆర్ శరత్ బాబు పాల్గొనడం జరిగింది.

## పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం

### రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శులు ప్రభాకరరెడ్డి, సుబ్బారావు

**కూనవరం, జూలై 7, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజెక్టుతో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం అందించే విషయంలో గత ప్రభుత్వం గాని, ప్రస్తుత ప్రభుత్వం గాని శ్రద్ధ వహించడం లేదని, ప్రతీ నిర్వాసితుడికి పూర్తి న్యాయం జరిగిన తర్వాతనే ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి దడాల సుబ్బారావు, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డిలు అన్నారు. అల్లూరి జిల్లా ముంపు మండలమైన కూనవరంలోని బొజ్జరాయి గూడెం, రేపాక, పల్లూరు, గొమ్ము అయ్యవారి గూడెం తదితర గ్రామాల్లో ఆదివారం పర్యటించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రభుత్వం ఎంత వరకు స్పిల్‌వే, కాఫర్ అంటున్నారే తప్ప ముంపు బాధితులకు న్యాయం చేసే విషయంలో మాట్లాడటం లేదని విమర్శించారు. ముంపు మండలాల్లో ఉపాధిహామీ పనులు తప్ప ఎటువంటి అభివృద్ధి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలు గాని, రైతులకు సబ్సిడీలు గాని లేవని అంటూ రైతు భరోసాలు కూడా రావడం లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు కోసం సర్వస్వం త్యాగం చేస్తున్న నిర్వాసితుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని వారు అన్నారు. 41 కాంటూరు పేరుతో ఈ ప్రాంతంలోని ముంపు బాధితులకు అన్యాయం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని కూడా అన్నారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా ప్రతీ ముంపు నిర్వాసిత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొమరం పెంటయ్య, ఎంపిటిసి అమ్మాజీ, సర్పంచ్ నాగమణి, నామపల్లి వెంకటేశ్వరరావు, బొగ్గా వెంకమ్మ, శ్రీనివాసరావు, మండల రైతు సంఘ నాయకులు ఉపేంద్ర, మురళీ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నాయకులు కవ్వింపు చర్యలు మానండి.. టిడిపి హెచ్చరిక

మాకవరపాలెం జూలై 7 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలంలోని వైఎస్సార్‌పార్టీ నాయకులు అనవసర కవ్వింపు చర్యలు మాను కోవాలని కనీసం ప్రతిపక్షపార్టీ గౌవరం కాపాడు కోవాలని మండల టిడిపి హెచ్చరించింది. ఈమేరకు అదివారం వైసిపి నాయకులు టిడిపి డిజిటల్ ఫ్లెక్సీలుపై జగన్ సిద్ధం స్టిక్కర్లు అతికించడంపై తీవ్ర స్థాయిలో అభ్యంతరం తెలిపారు. మండలంలోని వజ్రగడ గ్రామంలో జూలై 1తేదిన ప్రభుత్వ ఫింఛన్లు పంపిణిలో భాగంగా సి.ఎం.చంద్రబాబునాయుడు అసెంబ్లీ స్పికర్ అయ్యన్నపాత్రుడు దివంతనేత ఎన్టీఆర్ చిత్రాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసారు. అనంతరం అఫ్లెక్సినీ గ్రామంలోని రామాలయం సమీపంలో పెట్టడం జరిగిందని శనివారం అర్ధరాత్రి టిడిపి నాయకులు కాళ్ళ త్రినాద్‌రావు ప్రోద్భలంతో కొంతమంది వైసిపి కార్యకర్తలు వైసిపి సిద్ధం స్టికర్లు అతికించినట్లు పోలీలకు ఫిర్యాదు చేసారు. వజ్రగడ టిడిపి నాయకులు తమరాన అప్పలనాయుడు వంటా కుల మదుమళ్లేశ్వరావులకు మద్దత్తుగా మండల టిడిపి సీనియర్ నాయకులు వచ్చి జరిగిన సంఘటనపై తీవ్రంగా ఖండించారు. మండల టిడిపి సీనియర్ నాయకులు శెట్టిపాలెం సర్పంచ్ మండల వైసిపి నాయకులు వైఖరిక ఖండిస్తూ సంఘనకు బాధ్యులైన వారిని వెంటనే అదుపులో తీసుకొని చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. ఇటీవల రామన్నపాలెంలో తెలుగుదేశంపార్టీకి చెందిన ఫ్లెక్సీలు స్థానిక వైసిపి నాయకులు చించిన సంఘటన మరువకముందే వజ్రగడలో అదే తరహాలో వజ్రగడలో జరగడం పట్ల టిడిపి శ్రేణులు సహనాన్ని పరీక్ష చేస్తున్నట్లు ఉందన్నారు. ఇప్పటికైన వైసిపి నాయకులు ఇటువంటి సంఘనలు పురావృతం కాకుండా చూస్తే మంచిదని హెచ్చరించారు.టిడిపి సీనియర్ నాయకులు రుత్తల శేషుకుమార్ తమరాన అప్పలనాయుడు మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలంరాము మళ్లజయబాబు రుత్తల వెంకటేశ్వరావు (జమీందార్) జోగిపాత్రుడు లగుడు శ్రీనివాసరావు యర్రా తాతబాబు రాచపల్లి గిరి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# భీమిలి సబ్ డివిజన్‌లో పిసిపీఎన్‌డిటి సమావేశం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీష్‌రావు

మధురవాడ, జూలై 7, ప్రభాతవార్త



భీమిలి మండలం భీమిలి సబ్ డివిజన్ నందు పిసిపీఎన్‌డిటి (లింగ నిర్ధారణ చట్టరీత్యానేరం) సమావేశం ఆర్డీవో ఆఫీసు నందు జరిగింది. ఈ సమావేశంనకు చైర్‌పర్సన్ ఆర్డీవో రెడ్డి, డివిజన్ కన్వీనర్ డాక్టర్ ఉమావతిలకు సమావేశం జరిగింది. డా.ఉమావతి మాట్లాడుతూ భీమిలిలో ఏడు స్కానింగ్ సెంటర్లు కలవని రెండు గవర్నమెంట్ ఐదు ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు కలవని ఫిమేల్ సెక్స్ రేషన్ వైజాగ్ 942/1000కలదు అని తెలియజేశారు. ఆర్డీవో రెడ్డి మాట్లాడుతూ సెక్స్ డిటర్మినేషన్ లింగ నిర్ధారణ చేయుట ఈ ఆసుపత్రిలను ఇన్స్‌పెక్టర్ చేసే సమయంలో నన్ను (ఆర్డిఓను) పిలవండి స్కూల్, కాలేజెస్ నందు అవేర్నెస్ క్యాంపెన్స్ పెట్టాలని, పోలీసు, ఎన్జీవోలు సహాయం తీసుకోవాలని తెలియజేశారు. జిల్లా మీడియా ఆఫీసర్ నాగేశ్వరరావు, రమేష్, రేడియాలజిస్ట్, డాక్టర్ తాతమ్మ నాయుడు పీడియాట్రిక్స్ హరీష్ బాబు, ఎస్సై పోలీసు అన్నేగేస్ ఎన్జీవో ఎస్ బేగం హెచ్‌ఈ, డెమో సిబ్బంది పాల్గొన్నారు.

# జంతువులతో జరభద్రం...

## -డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు

మధురవాడ, జూలై 7, ప్రభాతవార్త



ప్రపంచ జూనోసిస్ దినం సందర్భంగా భీమనగర్‌లో ఉన్న నిరాశ్రయులు గృహంలో ఉన్న నిరాశ్రయులకు సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్‌బాబు మాట్లాడుతూ జంతు సంబంధిత వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు గుర్చి తెలిపారు. ఈ భూమి మీద మానవుని మనుగడ ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకూ మానిషి జంతువుల మీద పక్షులు మీద అనేక అవసరాల నిమిత్తం ఆధారపడ్డాడు అనగా గుడ్లు, పాలు, ఇలా వాటి మాంసము వాటి చర్మం ఇలా అనేక ఉపయోగాదలు మానవుడికి ఉన్నాయి. మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత కూడా అవసరం, అదే సమయంలో అనేక వ్యాధులు కూడా జంతువుల నుంచిపక్షుల నుంచి మనుషులకు సంక్రమిస్తాయి అందులో అవి ఏవి అనగా టీబీ, ఆంత్రాక్స ప్లేగు, బర్డ్‌ఫ్లూ, స్వైన్ ఫ్లూ వ్యాధి పివల్లోస్ బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులు వలన ప్రపంచంలో ఐదు మిలియన్ల జనం జూనోసిస్ వ్యాధుల వల్ల చనిపోతున్నారు. జంతువుల నుంచి మనుషులకు వచ్చే వ్యాధులను జూలై 6న పశువ్యాధి నివారణ దినంగా ఈ జూనోసిస్ వ్యాధులను గురించి అవగాహన సదస్సు పెట్టి అనేక మందికి జంతువులను ఎలా పెంచాలి వాటి వలన వచ్చే వ్యాధులు నివారణ చర్యలు జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఎప్పుడు జంతువులకు వ్యాధులకు సంబంధించి గానీ మందులు పెట్టడం గానీ చేయడం కూడదు పెంపుడు జంతువులను తాకిన తర్వాత చేతులను శుభ్రం పరుచు కోవాలని సమాజసేవకులో డా.కుప్పిలి సురేష్‌బాబు పెంపుడు జంతువులను పెంచడంపై అవగాహన ఏర్పరిచారు.

# మానవ సేవ స్ఫూర్తిని నింపుతున్న నారాయణ సేవ సంస్థాన్

## -లింబ్స్ ఫిట్మెంట్ క్యాంప్‌లో జీవీఎల్ నరసింహారావు

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



ఉదయపూర్‌కు చెందిన నారాయణ సేవా సంస్థ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృత్రిమ అవయవాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం పోర్టు ఇండోర్ స్టేడియంలో నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు హాజరై ప్రసంగించారు. ప్రమాదవశాత్తూ వివిధ చోట్ల వికలాంగులైన వారికి ఉచిత సేవలు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగు రేఖలు నింపడం ముదావహం అన్నారు. విశాఖపట్నంలో సుమారు 350మందికి శిబిరం ద్వారా ఉచిత కృత్రిమ అవయవాలను పంపిణీ చేయడం అభినందనీయమని ఈ సందర్భంగా అధ్యక్షున్ని ప్రసంశించారు. కార్యక్రమాన్ని మాజీ శాసనమండలి సభ్యుడు పివిఎన్ మాధవ్, బీజేపీ పార్లమెంటరీ పార్టీ నగర అధ్యక్షుడు మేదపాటి రవీంద్రరెడ్డి పలు రాజస్థాన్ స్వర్ణంద మార్వాడీ సంస్థల ప్రాతినిధ్యంతో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రధానంగా సంస్థ చేపట్టే కార్యక్రమాలు గురించి అధ్యక్షుడు ప్రశాంత్ అగర్వాల్ మాట్లాడుతూ రాజస్థాన్లో తమకు 1100 పడకల ఆసుపత్రి నిర్వహిస్తున్నామని జర్మనీ టెక్నాలజీతో రూపొందిస్తున్న కృత్రిమ చేతులు కాళ్ళు తయారు చేసేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. కార్పొరేటర్ కందుల నాగరాజు, విజయానంద్‌రెడ్డి, బీజేపీ శ్రీకాకుళం ఇంచార్జి భాగ్‌చంద్ అగర్వాల్ సుమన్ ప్రకాష్ (శాంగా రాజస్థాన్ శర్మ) అశోక్ అగర్వాల్ కె గుప్తల యస్స్ క్లబ్ ప్రెసిడెంట్ జబర్‌సింగ్, ప్రెసిడెంట్ విష్ణుసేవా సంఘ్ విశ్వనాధ్ కెన్నెరన్ అధినేత కాశి విశ్వనాధ్ లయన్స్ రోటరీ వంటి స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పలువురు ప్లానింగ్ సేవలను ప్రశంసించారు.


# నేడు చెరుకుంపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త

సోమవారం చెరుకుంపాలెంలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.యామినిప్రియ తెలిపారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు వైద్యసేవలను పొందాలనిఆమె కోరుతున్నారు.

# సీనియర్ డీసీఎం-2గా ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ అధికారి కె.పవన్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ అధికారి కె.పవన్‌కుమార్ సీనియర్ డీసీఎం–2గా బాధ్యతలు స్వీకరించారు. 2016 సివిల్ సర్వీసెస్ బ్యాచ్‌కి చెందిన ఆయన నైపర్ మొహాలీ నుండి ఫార్మసీలో ఎమ్.ఫార్మసీతోపాటు పాలిసీ సైన్స్‌లో ఎం.ఏ చేశారు. గతంలో సౌత్ వెస్ట్రన్ రైల్వేలో ఆపరేషన్స్‌లో ఏరియా ఆఫీసర్ హోస్పేట్, ఎంఓడి, డీఓఎమ్ గూడ్స్ హుబ్బళ్లి డివిజన్, ఎన్‌ఓఎమ్ గూడ్స్ ఎస్‌డబ్ల్యుఆర్‌గా పనిచేశారు. ప్రధానంగా భారతదేశంలోని అతిపెద్ద ఉక్కు కర్మాగారం జేఎస్‌డబ్ల్యుతో రంగుల్లు, మర్మగోవా పోర్ట్ అథారిటీ, బళ్లారి ప్రాంతంలోని ఇనుప ఖనిజం గనులు, ఉత్తర కర్నాటకలోని చక్కెర కర్మాగారాలు, బెంగుళూరు ప్రాంతంలోని మొక్క జొన్న ఎగుమతితోపాటు ఆటో మొబైల్ సెక్టార్ సరుకు రవాణా కార్యకలాపాలు కూడా ఆయన చూసారు. ఎస్‌డబ్ల్యు ఆర్ కోసం 23-24 ఆర్థిక సంవత్సరానికి 50 ఎంటీ ఉద్భవించిన రైల్వే ట్రాఫిక్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. వివిధ పోస్టింగ్ 3 నెలల పాటు వాల్తేరు డివిజన్‌లో పనిచేశారు. 2021-22లో మెరుగైన సరుకు రవాణా కార్యకలాపాల కోసం జీఎమ్ అవార్డును కూడా ఆయన పొందారు. అదనపు అవకుమ్మ, డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (జనరల్), వాల్తేరు డివిజన్‌లో పదోన్నతి పొందారు.

# ఎబిఐపి రాష్ట్ర అధ్యక్షుడిగా పైలా ఆదిమోహన్‌రెడ్డి

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



విశాఖపట్నం అఖిల భారతీయ అయ్యప్పధర్మప్రచార సభ (ఏబిఏపి) రాష్ట్ర అధ్యక్షులుగా పైలా ఆదిమోహన్‌రెడ్డి నియమిం తులయ్యారు. ఆదివారం జరిగిన ఏబిఏపి రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 2024-26కు సంబంధించిన రాష్ట్ర కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జాతీయ అధ్యక్షులు అయ్యప్పదాసు తెలియచేసారు. పైలా ఆదిమోహన్‌రెడ్డిని ఎబిఐపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. అలాగే 25 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సంద ర్భంగా ఆదిమోహన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీఅయ్యప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాలను కార్యవర్గ సభ్యులందరికీ అమోద యోగ్యంతో ముందుకు తీసుకెళ్తా న్నారు. అలాగే అఖిల భారతీయ అయ్యప్పధర్మప్రచార సభ బోస్సెత్వాన్ని ఇనుమడింప చేయడానికి కృషిచేస్తానని తెలియచేసారు.

# శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం

## అత్యంత వైభవంగా శ్రీజగన్నాథ రథయాత్ర

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



అత్యంత వైభవంగా శ్రీజగ న్నాథ రథయాత్ర అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ సాగర్ నగర్ ఇస్కాన్ విశాఖ శాఖ ఆద్వర్యంలో 3రథాలతో అత్యంత వైభవంగా సుభద్రా బలభద్ర సమేత శ్రీ జగన్నా ధస్వామి రథయాత్ర మహోత్సవం మంగళధ్వని వేదమం త్రములతో ఈ రథయాత్ర మహోత్సవాన్ని శాసన సభ్యు లు పివి జిఆర్ గణబాబు ఎమ్మెల్సీ వరుడు కళ్యాణి, గైరవ చాన్సిలర్ జిఎస్ఎన్‌రాజు సాంబదాస్ ప్రభూజి, మాతాజీ సినతాయ్‌సేవిని, సాయి ప్రియ రిసార్ట్స్ ప్రసాద్ స్వామి వారికి హారతి ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. అశేష భక్తజన వాహిని సమక్షంలో ఉడా పార్కు నుంచి బయలుదేరిన శ్రీ జగన్నాథ స్వామివారి రథయాత్ర శ్రీజగన్నాధ్ నామ స్మరణతో ఆర్కేబీచ్ మీదుగా కొనసాగి శ్రీరామకృష్ణ మిషన్కు చేరి అక్కడి నుంచి గురజాడ కళాక్షేత్రం వద్ద ముగిసింది జై జగన్నాధ్ నామస్మరణతో సాగరతీర ప్రాంతం మారు మ్రోగింది. ఈకార్యక్రమంలఅఠ ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షులు సాంబదాస్ ప్రభూజి, మాతాజి నితాయ్ సేవిని ప్రముఖ అధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, వంశీకృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీజగన్నాథుని రథోత్సవం

విశాఖపట్నం, జూలై 7, ప్రభాతవార్త



టౌన్ కొత్త రోడ్డులోని శ్రీ జగన్నాధస్వామి వారి తొలి రధయాత్ర నేత్రపర్వంగా జరి గింది. సుభద్ర శాంతి కళ్యాణం అనంతరం ఆదివారం ఉదయం శ్రీజగన్నాధ స్వామివారిని ఆల యం నుంచి మేళతాళాలు మంగళ వాయిద్యాలు వేద మంత్రాలు మధ్య ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం బయట ఉన్న రధంపై వేం చేయించారు తర్వాత రధంపై ఉన్న శ్రీజగ న్నాధస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చాక భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రధయాత్రను ప్రారంభించేందు కు ఆదివారం మధ్యాహ్నం దేవ స్థానం వద్దకు వచ్చేసిన విశాఖ పట్నం దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌కు వేదమంత్రాలు మంగళ వాయిద్యాలు మధ్య అర్చకులు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన రధంపై వేంచేసియున్న స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు రధంపై వేంచేసియున్న శ్రీజగన్నాధస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల గోవింద నామస్మరణల మధ్య రంధం మెయిన్ రోడ్డు గుండా చౌల్ట్రీ వద్దకు చేరుకుంది. ఈ రధాన్ని ఎంబర్మన్నార్ స్వామి దేవాలయం శ్రీకోందండరామస్వామి ఆలయాల్లో వేంచేసియున్న జగన్నాధస్వామి రధాలు అనుసరించాయి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి ఈ వేడుకల్లో దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్ దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శిరీష ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్‌రెడ్డి, ఎంబర్ మన్నారు స్వామి ఆలయ ఈఓ నీలిమా కరకచెట్టు పోలమాంబ ఆలయ ఈవో కె.గాయిత్రి కార్పొరేటర్లు, విల్లూరి భాస్కరరావు ఉరుకూటి నారాయణరావు సింహాచలం దేవస్థానం మాజీ ధర్మకర్త గంట్ల శ్రీనుబాబు ఆలయ అర్చకులు పి.జగన్నాధాచార్యులు పి.రంగనాధాచార్యులు, సురేష్ వివిధ దేవస్థానాల సిబ్బంది తెలుగుదేశం మరియు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర లయన్స్‌పై గెలిచిన రాయలసీమ కింగ్స్

ఆరిలోవ, జూలై 7, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో రాయలసీమ కింగ్స్ జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కింగ్స్ జట్టు 6 వికెట్ల తేడాతో ఉత్తరాంధ్ర లయన్స్‌పై విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఉత్తరాంధ్ర లయన్స్ 20 ఓవర్లలో 121 స్కోరు చేసి ఆలౌటైయింది. ఓపెనర్లు గుల్ఫామ్ సలేహ్(4), సానబోయిన తరణ్(1) నిరాశ పరచడంతో లయన్స్ 1.1 ఓవర్లలో 5/2తో ఆరంభంలోనే కష్టాపడింది. ఈ దశలో పిన్నింటి తపస్వి (14 బంతుల్లో 20), సీరం వెంకట రాహుల్ (25 బంతుల్లో 20) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. కింగ్స్ బౌలర్లలో గిరినాధ్‌రెడ్డి 4 ఓవర్లలో (2/23) రెండు వికెట్లు తీసి సత్తా చాటగా, బి.వినయ్‌కుమార్, మహ్మద్ రఫీ కూడా చెరో రెండు వికెట్లు తీశారు. పెన్మెత్స సత్యరాజు, మిద్దె ఆంజనేయులు చెరో వికెట్ పడగొట్టారు. అనంతరం రాయలసీమ కింగ్స్ 17.3 ఓవర్లలో 122/4 స్కోరు చేసి గెలిచింది. 122 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన రాయలసీమ కింగ్స్ ఆరంభంలోనే హనీష్‌రెడ్డి (5) ఔటైనా, ప్రశాంత్ కుమార్ (36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 51) అర్ధ సెంచరీతో సత్తా చాటాడు. ఇంపాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన రోషన్ కుమార్ (11 బంతుల్లో 8) నిరాశపరచగా వంశీకృష్ణ (29 బంతుల్లో 20), చివర్లో గుత్తా రోహిత్ (19 బంతుల్లో 26 నాటౌట్), గిరినాధ్‌రెడ్డి (9 నాటౌట్) అజేయంగా నిలిచి తమ జట్టును గెలిపించడంలో సహాయపడ్డారు.

# వైద్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

ఆనందపురం, జూలై 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేయడానికి చర్యలు తీసు కుంటోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని లోడగలవానిపాలెంలో ఆదివారం ఉమానారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన ప్రారం బించడం వలన పేదలకు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ప్రజలంద రికీ నాణ్యమైన వైద్యానిన అందించడానికి ప్రభుత్వం కృతనిత్యంతో ఉందని చెప్పారు. ఈ వైద్య శిబిరం లో గుండె కిడ్నీ, లివర్ థైరాయిడ్, ఈసీజీ వంటి తనిఖీలు చేసి సమారు 500మందికి ఉచితంగా మందులను అందజేశారు. వైద్య శిబిరానిన ఏర్పాటు చేసిన బమ్మిడి తారక్‌ను ఆయన అభినందించారు. చిక్కాల విజయబాబు, కోరాడ రాజబాబు, పెట్రోలియం యునివర్సిటీ మాజీ చైర్మన్ విఆర్‌కే ప్రసాద్, బమ్మిడి సూర్యనారాయణ, బమ్మిది ఉమానాయకులు పాల్గొన్నారు.

అగనంపూడిలో బలమబద్ర శ్రీసుభద్ర సమేత శ్రీజగన్నాధ స్వామి వారి రథయాత్ర ప్రారంభం

# జగన్నాథ స్వామిని దర్శించుకున్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

అగనంపూడి, జూలై 7, ప్రభాతవార్త



శ్రీ జగన్నాధస్వామి వారి రధయాత్ర సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్వామివారి రధాన్ని లాగి రధయాత్రను ప్రారం భించారు. అంతకు ముందు స్వామివారి రధాన్ని లాగి రధ యాత్రను ప్రారంభిం చారు. అంతకు ముందు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. జగన్నాధస్వామి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కర్ణం పైడ్రాజు ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ కరణం సత్యారావు దుల్ల రామనాయుడు కోసూరి తాతారావు, మోటూరు వెంకటరమణ కొయ్యి వెంకట కృష్ణారెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులు జీవీఎంసీ 79, 85 వార్డుల అనుసంధానంగా ఉన్న పురప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

# ఈఎన్‌సీ ఆధ్వర్యంలో మారథాన్ ప్రోమోరన్

విశాఖపట్నం,జూలై 7 ప్రభాతవార్త




వైజాగ్ నేవీ మారథాన్ 9వ ఎడిషన్ కోసం ఆదివారం బీచ్‌రోడ్డులో ప్రోమోరన్ ను నిర్వహించారు. డిసెంబర్ 15న జరిగే ఈ మారథాన్ క్రీడా క్యాలెండర్‌లో ఒక ప్రముఖ ఈవెంట్ గా గుర్తించబడింది. ఎంతో ప్రతిష్టాత్మకంగా మారథాన్‌కు సన్నా హాలను ఐఎన్ఎస్ కళింగ, విరాట్, కామీనిటెన్ వైజాగ్ సహకారంతో ప్రోమారన్‌లను నిర్వహించారు. సుమారు 600 మందికి పైగా రన్నర్లు ఈ ప్రోమో పరుగుకు హెరిటేజ్ సంస్థ జైషిహతంగడి జెండా ఊపి ప్రారంభించారు. ఉత్సాహంగా పాల్గొన్నారు. రన్ రెండవ ఎడిషన్ ఆర్.కె.బీచ్, డాల్ఫిన్ హిల్స్‌లో నిర్వహించారు. యువత తోపాటు మహిళలు, ఉద్యోగస్తులు, నేవీ సిబ్బంది, సివిలియన్స్‌తోపాటు విద్యార్ధులు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

# చదువుకు మించిన ఆస్తి లేదు-విద్యార్థుల అభ్యున్నతికి కృషి

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



చదువుకు మించిన ఆస్తి లేదు అని ఎమ్మెల్సీ వంశీకృష్ణశ్రీనివాస్ పేర్కొ న్నారు. ఆదివారం ఉదయం శివాజీ పాలెం సవేరా ఫంక్షన్ హాల్లో కాటమ రాజు క్లబ్ 7వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డుతూ పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాల్సిన భాధ్యత ప్రతి తల్లి దండ్రులపై ఉందన్నారు. అనంతరం ఇటీవల పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ప్రధమ,ద్వితీయ ఉత్తమ శ్రేణిలో పాసైన విద్యార్థులకు ఎంపిక చసి నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందచేసారు. కాటమరాజు క్లబ్ అధ్యక్షుడు బొమ్మిడి సత్య నారాయణ అధ్యఓతవహించిన కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మిసన్యాసిరావు, క్లబ్ కార్యదర్శి రాజాన బంగారురాజు, రవిచంద్ర, డా.శ్యాంప్రసాద్, డా.వి.కేశవరావు, డా.ఎస్.హరినాధ్ ఎల్వీరమణ, కిషోర్‌యాదవ్, కాయిత శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండల్లో కోయిలగానం.. పల్లెల్లో అక్షరదీపం..!

## చింతవానిపాలెం 'అడవిలో విద్యాదానం'లో దాత 'దుమంతి' అభిలాష

కొయ్యూరు, జూలై7, ప్రభాతవార్త



కొండల్లో కోయిలగానం వినిపిం చినట్టుగానే, పల్లెల్లో అక్షరదీపం వెలగాలని, ప్రతి గిరిజనుడు ఓ తిక్కన అయ్యి నవభారతం రాయాలని, ప్రతి గిరిజన మహిళ ఓ మొల్ల వలె ఇక రామాయణమే చెపాల్పని కొయ్యూరు గ్రామానికి చెందిన రెవెన్యూ ఉద్యోగి, దాత దుమంతి సత్యనారాయణ అభి వర్ణించారు. ఆదివారం మండలం లోని కొయ్యూరు పంచాయితీ, చింతవానిలెంలో అడవిలో విద్యా దానం పేరుతో గ్రామానికిచెందిన 22మంది విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు తదితర స్టేషనరీ సామాగ్రిని దుమంతి సత్యనారాయణ అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బడిబాట పట్టేలా, వారు ఉన్నత విద్యాభ్యాసంచేసి, ఉన్నత ఉద్యోగాలు, పదవులు పొందేలా వారి తల్లిదండ్రులే వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. ప్రతి ఏడాది తన శక్తిమేర కొంతమంది విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందిస్తున్నట్టు వివరించారు. ఎంపిటిసి మల్లిఖార్జున్, గ్రామపెద్దలు గాంధీ, చిన్నారావు, రమణ, బాబూరావు, లోవరాజు, శ్రీను, దుమంతిప్రసాద్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెలగలపాలెంలో స్వచ్ఛందంగా పరిసరాల పరిశుభ్రం

కొయ్యూరు, జూలై7, ప్రభాతవార్త



ఎవరో వస్తారని,. ఏదోచేస్తారని ఎదురుచూడకుండా మండలంలోని వెలగలపాలెం పంచాయితీ ప్రజలంతా చైతన్యవంతమై స్వచ్ఛంధంగా గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేసు కునేందుకు నడుంబిగించారు. ఇందులో భాగంగా ఆదివారం పంచాయితీసర్పంచ్ నేతృత్వంలో పంచాయితీకి చెందిన భగత్‌సింగ్‌యూత్ ఆధ్వర్యంలో గ్రామస్థులు పంచాయితీ పరిధి గ్రామాల్లోని పరిసరాలను పరిశుభ్రం చేసుకోవడంతోపాటు మురుగు కుంటలపై బ్లీచింగ్ వెదజల్లారు. అంతేకాకుండా రోడ్లుకు ఇరువైపులా ఉన్నతుప్పలను తొలగించి శుభ్రంచేసారు. అంతేగాక సీజనల్‌వ్యాధులపై అందరికీ అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా పంచాయితీ ప్రజలు మాట్లాడుతూ మన శుభ్రం, మన ఆరోగ్యం, మన బాధ్యత అని అభివర్ణించారు.

# నవ్వులు పండించిన 'వినోదాల విందు'

జగదాంబ, జూలై 7.ప్రభాతవార్త



ఫ్రెండ్స్ కామెడీక్లబ్ విశాఖ, హైదరాబాద్ నిర్వహించే 'వినోదాల విందు' స్థానిక పౌర గ్రంధాలయంలో నటుడు ఎం.వి.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కామెడీ స్కిట్స్ తాత, మనవడు, మావ, గొట్టంగాడు, బ్యాంకులోన్, అమలాపురం బస్సు, పిల్లిని చంపితే, సౌండ్‌పార్టీ, ఊరకనే, దెబ్బపోయావు, ధైర్యం, జనాభా లెక్కలు, మావ, అల్లుడు, మిమ్మలనే ఫాలో అవుతున్న డాక్టర్ అలా చెప్పాడా తదితర లఘు నాటికలు ప్రదర్శించారు. ఈ నాటికల్లో ఎం.వి.సుబ్రహ్మణ్యం, జబర్దస్త్ ప్రకాష్, డేవిడ్‌రాజు, కుమారి, భాను ప్రకాష్, రామానుజం, సూర్యంరైల్వే, శివజ్యోతి, ఇమంది ఈవ్వరరావు, నాయుడు, శివజ్యోతి, కుమారి, మల్లికా, నాగగణేష్, సీతా, నిఖిల్, భవాని, నాగరాజు, నందూరి రామకృష్ణ పాల్గొని నటిం చారు. బాదంగీరుసాయి, డిజె.నాగరాజురావుల చేతుల మీదుగా షాల్‌తో సత్కరించారు. సీనియర్ కళా కారుడు బొబ్బాది అప్పారావు అతిధులు కళాకారులు కలిసి సత్కరించారు.

# పాడేరు శ్రీ మోదకొండమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తజనం

పాడేరు, జూలై7, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం ప్రాంగణం అంతా కిటకిటలాడింది, అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది. అలాగే అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తుల కు ఉచితంగా అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేసారు. అలాగే అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనానికి రావడంతో వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను ఆలయ ప్రధానఅర్చకులు అందజేసారు. అనంతరం అమ్మవారి దర్శనా నికి తొలిసారిగా కలెక్టర్ కుటుంబ సభ్యులు రావడంతో ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కిల్లుకోటి బాబు నాయుడు, సభ్యులతో కలిసి శ్రీ మోదకొండమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. అలాగే పోలీస్ శాఖ డిఐజి కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఎన్ఎస్‌జె లక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆమె పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు. అనంతరం ఆమెకు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఆలయ సభ్యులు కొట్టగుల్లి రామారావు, తమర్భ ప్రసాదనాయుడు, ఉప్పల వెంకటరత్నం, బోనంగి వెంకటరమణ, దన్నేటిపలాసి రాంబాబు, సల్లా రామకృష్ణ, శివరాత్రి శ్రీనివాస్‌కుమార్, ముకుందరావు, సిద్దినాతి కొండలరావు, హరిబాబు పాల్గొన్నారు.

# దాయాసాగరుడు శ్రీజగన్నాధుడు

## ముఖ్యఅతిధి ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్

జగదాంబ, జూలై 7, ప్రభాతవార్త



వుడా థియేటర్ సమీపంలో గల సిరిపురం గురజాడ కళాక్షేత్రంలో అంతర్జాతీయ శ్రీకృష్ణ చైతన్య సంస్థ ఇస్కాన్ విశాఖపట్నం శాఖ ఆధ్వర్యంలో శ్రీజగన్నాధ స్వామి వారి రథ యాత్ర సందర్భంగా ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించి ఏర్పాటు చేసిన వేదికపై సుభద్రా, బలబద్ర సమేత శ్రీజగన్నాథస్వామి వారికి ప్రత్యేక అర్చనలు, సంకీర్తనలు, నృత్యప్రదర్శనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ పాల్గొని శ్రీజగన్నాధస్వామికి పూజలు నిర్వహించారు.సంస్థ చేపడుతున్న సేవా,ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను సంస్థ అధ్యక్షుడు సాంబదాస్ భక్తులకు వివరించారు. ఇస్కాన్ మాతాజీ నితాయ్ సేవిని దయాసాగరుడు శ్రీజగనా న్నధుడు అని స్వామి యొక్క దివ్యలీలను, జగన్నాథ స్వామి వారి విశిష్టతను వివరించారు.అనంతరం భక్తులు స్వయంగా తయారుచేసిన 1008 రకాల ప్రసాదాలను శ్రీజగన్నాథస్వామివారికి అఖండ నైవేద్యంగా సమర్పించి కార్యక్రమంలో పాల్గొన్నవారికి అందచేసారు.ఈ జగన్నాథ స్వామి వారి మహోత్సవంలో ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఉత్సవ కో–ఆర్డినేటర్ ఎం.వి.రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షుల సాంబదాస్‌ప్రభూజీ,మాతాజీ నితాయ్ సేవిని, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, వంశీకృష్ణప్రభు జీవితకాల సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# రాజవొమ్మంగిలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజవొమ్మంగి, జూలై 7, ప్రభాతవార్త




ఆదివారం రాజవొమ్మంగి ఎస్సీ కాలనీలో మండల ఎమ్మార్పీయస్ అద్యక్షులు మోర్త బుజ్జి ఆద్వర్యంలో ఎమ్మార్పీయస్ 30వసంతాల వేడుకలను ఘనంగానిర్వహించారు. ఎమ్మార్పీ యస్ అద్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సంద ర్భంగా కేక్‌ను కట్ చేసి అందరికీ బుజ్జి పంపిణీ చేసారు. ఎమ్మార్పీయస్ జెండాను బుజ్జి ఎగుర వేసారు. ఈసందర్భంగా బుజ్జి మాట్లా డుతూ ఎస్సీ వర్గీకరణ జరిపించాల న్నారు. ఏజెన్సీలో ఉన్న మాదిగలకు కనీసం ప్రభుత్వ పథకంలో ఇళ్ళు ఇచ్చేలా చూడాలని కోరారు. రాజవొమ్మంగి ఎస్సీ కాలనీలో అసం పూర్తిగా ఉన్న కమ్యూనిటీ భవనాన్ని పూర్తి అవ్వడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మోర్త బుజ్జి, అయినవల్లి తాతారావు, గుండేపల్లి జీవరత్నం, బొడపాటి కామరాజు, కండెల చిన అప్పారావు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మక మైలురాయిని చేరుకున్న పిపిఎస్ మోటార్స్

ఆరిలోవ, జూలై 7, ప్రభాతవార్త

దేశంలోని అతిపెద్ద స్ప్రెడ్ ఆటోమొబైల్ సంస్థలలో ఒకటైన, అతిపెద్ద ఆటో మొబైల్ గ్రూప్‌లో భాగమైన పిపిఎస్ మోటర్స్ 40,000 ఫోక్స్‌వేగన్ వాహనాలను విక్రయించటం ద్వారా ఒక చారిత్రాత్మక మైలురాయిని చేరుకుందని, తద్వారా ఈ రికార్డ్ నమోదు చేసిన భారతదేశపు మొట్టమొదటి బహుళ–రాష్ట్ర డీలర్‌గా అవతరించినట్లు మీడియా ప్రతినిధి వెల్లడించింది. భారతదేశంలో ఫోక్స్‌వేగన్ కోసం అతిపెద్ద టచ్‌పాయింట్‌ల నెట్‌వర్క్‌ను పిపిఎస్ మోటర్స్ కలిగుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి ఐదు రాష్ట్రాల్లో 33 టచ్‌పాయింట్‌లు విస్తరించి ఉన్నాయన్నారు. భారతదేశంలో విక్రయించబడే ప్రతి 10వ ఫోక్స్‌వేగన్ వాహనం పిపిఎస్ మోటర్స్ ద్వారా విక్రయించబడుతుంది. ఇది మార్కెట్ నాయకత్వాన్ని, కస్టమర్ సంతృప్తి పట్ల అసాధారణమైన నిబద్ధతను నిర్ణయిస్తుంది.పిపిఎస్ మోటర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ ఒకటిన్నర దశాబ్దాలకు పైగా ఫోక్స్‌వేగన్‌తో మా భాగస్వామ్యం ప్రయాణం ఫలివంతమైన కావడం మాకు సంతోషంగా ఉందన్నారు. పిపిఎస్ మోటర్స్ 40,000 కార్ల విక్రయాల మైలురాయిని చేరుకోగలిగిందన్నారు.

# కొణిదెల కుటుంబానికి నా జీవితం అంకితం

శృంగవరపుకోట, జూలై 7 ప్రభాతవార్త :



కొణిదెల కుటుంబానికి నాజీవితం అంకితమని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వబ్బిన ప్రభాతవార్తతో మాట్లాడుతూ చిరంజీవి కుటుంబంపై తన ఎనలేని అభిమానాన్ని చాటుకున్నారు. వబ్బిన సత్యనారాయణది ఎస్.కోట మండలం తిమిడి స్వగ్రామం వబ్బినది ఒక సామాన్యమైన రైతు కుటుంబం ఆయనకు తల్లి, తండ్రి ఇద్దరు అన్నద మ్ములు, ఇద్దరు అక్కలు ఉన్నారు. వబ్బిన డిగ్రీ వరకు చదివాడు. ఇక ఆయన బాల్యం నుంచే చిరంజీవి అంటే చాలా ఇష్టం.అదేవిధంగా నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేశారు. పార్టీ బలోపేతా నికి కృషి చేస్తూ నిత్యం పార్టీని నమ్ముకోవడంతో పవన్‌కల్యాణ్ వబ్బినకు పార్టీలో మంచి గుర్తింపు ఇచ్చారు. మొత్తం మద వబ్బిన తన జీవితం కొణిదల కుటుంబానికి అంకితమిచ్చారు.

# సవరవిల్లి వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరు

భోగాపురం, జూలై 7 ప్రభాతవార్త :



మండలంలోని సవరవిల్లి వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం మంజూరు కోసం ఎం.పి కలిశెట్టినా యుడుకు ఆదివారం ఎమ్మెల్యే లోకం మాధవి, నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, జనసేన నాయకులు కాకర్లపూడి శ్రీనివాస్ తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు వినతి పత్రాన్ని అందజేశారు. ఎం.పి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ అండర్ పాస్ నిర్మాణం అయ్యే విధంగా అధికారులతో మాట్లాడి తక్షణమే పరిష్కార దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చీపురుపల్లి, జూలై 7 ప్రభాతవార్త :

చీపురుపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప ఆలయం నిర్మాణం నిమిత్తం గుర్ల మండలం లవిడాం గ్రామానికి చెందిన లండ కామునాయుడు కుటుంబ సభ్యులు యాభై వేలు రూపాయలు విరాళంగా ప్రకటించారు. ఆదివారం స్థానిక ఆలయ నిర్మాణ ప్రాంగణం వద్ద ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు ఆలయ ట్రస్టు బోర్డు సభ్యుడు అప్పికొండ ఆదిబాబు, ఎస్.వి.జి.శ్రీనివాసరావు, గంట్యాడ సీతారాజు, గంట్యాడ విష్ణుమూర్తి, దిలీప్‌కుమార్ ధనుక, గంట్యాడ అప్పలరాములు, ఒమ్మి రమేష్, గురుస్వామి గుడ్ల శ్రీనివాసరావు, గొల్లస్వామి, సూర్యారావు, నాగులకు యాభై వేలు రూపాయల నగదును విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో లవుడు గ్రామస్తులు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి చెబితే జ్యూట్ మిల్లు తెరుచుకునే చాన్స్

## మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర

సాలూరు, జూలై 7 ప్రభాతవార్త :



రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మంత్రి సంధ్యారాణి జిగిరాం జూట్‌మిల్లును తెరిపించి కార్మికులను ఆదుకోవాలని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర కోరారు. ఆయన మాట్లాడుతూ గతంలో జూట్‌మిల్లు తెరిపించేందుకు తనవంతుగా కృషి చేశానని యాజమాన్యం స్పందించకపోవడంతో హైకోర్టులో కేసు వేయించడం జరిగింది. అలాగే ఖర్చులుక ఊడా తను భరిస్తానన్న కార్మికులు ఎవరు ముందుకు రాలేదన్నారు. కార్మికులు యాజమాన్యం తీరుపై నిరసన తెలియజేసి దర్నాలు చేసినప్పుడు సంధ్యారాణి వారికి మద్దతుగా నిలిచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వస్తే జూట్ ప్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చారన్నారు. అంతేకాకుండా ఎన్నికలు ప్రచారంలో కూడా తమకు ఓటు వేస్తే మీకు కష్టాలు తీరుతాయని భరోసా కల్పించారని తెలిపారు. అలాగే జూట్ ఫ్యాక్టరీ యాజమాన్యంలో టీడీపీ సానుభూతి పరులు ఉన్నందున మంత్రి చెబితే మిల్లు తెరిచే చాన్స్ ఎక్కువ ఉందని అందువల్ల మంత్రి సంధ్యారాణి జూట్ మిల్లును తెరించేందుకు కృషి చేసి రోడ్డున పడ్డ కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# 42 మంది ఒంటరి వృద్దులకు 12 రకాల నిత్యవసరాలు

కొత్తవలస, జూలై 7 ప్రభాతవార్త :




మండలంలో తుమ్మికాపల్లి గ్రామ పరిధిలో పర్ ద పీపుల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విశ్వనాద్ హరికుమార్ ఆధ్వర్యంలో 42 మంది ఒంటరి వృద్దులకు 12 రకాల నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దెందేరు జడీప హైస్కూల్ హెచ్.ఎం.బి.సునీత ప్రసాద్ దంపతులు, పి.డి కృష్ణంరాజు, ఎస్.ఎస్.శ్రీనివాసరావు, ట్రస్టు జాయింట్ సెక్రటరీ డాక్టర్ రవి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ పర్ ద పీపుల్ సేవలు అబినందనీయమని మా విద్యార్థులు సేకరించిన డబ్బులు ఇలాంటి ఒంటరి వృద్దులకు చేరడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులందరికీ ప్రత్యేకమైన దన్యవాదాలు తెలపుతున్నామని హెచ్.ఎం బి.సునీత, ఉపాధ్యాయులు మాటాలతో కొనియాడారు. ఈ ట్రస్టుకి ఎప్పుడు సహయ సహకారాలు మావంతు అందిస్తామని ఎస్.ఎస్.శ్రీనిఆసరావు రెండు వేల రూపాయలు, హెచ్.ఎం.బి.సునీత దంపతులు వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం హెచ్‌ఎం బి.సునీత దంపతులకు పి.డి కృష్ణంరాజుకు ట్రస్టు సభ్యుల చేతు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ సంతోష్‌కుమార్, ట్రెజరర్ శ్రావన్‌కుమార్, సభ్యులు గోవిందరావు, నగేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి

పార్వతీపురం, జూలై 7 ప్రభాతవార్త :



జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉదయం చేరుకుని పురోహితుల మంత్రోచ్చారణతో ఆశీర్వచనాలు తీసుకుని మన్యం నూతన జిల్లా కలెక్టర్‌గా బాద్యతలను ఆదివారం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాకు రెండో కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉత్తరాంధ్రలో మన్యం జిల్లా బాగా వెనుకబడిన ప్రాంతమన్నారు. జిల్లా పరిధిలో రెండు ఐటిడిఎ ప్రాజెక్టులు ఉన్నాయని గతంలో శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో పనిచేసినందుకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమాభివృద్ధికి విద్య, వైద్య రంగాల బలోపేతం మౌలిక సదుపాయల కల్పనకు ప్రత్యేక దృష్టి సారించనున్నామన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పాలనపై త్వరగా పట్టుసాధిస్తామనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్ శోభిక, ఐటిడిఎ పథక సంచాలకులు సి.విష్ణుచరణ్ ఆర్డీవో కె.హేమలత, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్టూ నాయకుడు ఉమామహేశ్వరరావు మృతి



## కార్మిక వర్గంలో విషాదం

నెల్లిమర్ల, జూలై 6 ప్రభాతవార్త :

నెల్లిమర్లకు చెందిన ఇఫ్టూ నాయకుడు ఉరిటి ఉమామహేశ్వరరావు(74) శుక్రవారం రాత్రి గాంధీనగర్ కాలనీలోని తన స్వగృహంలో మృతి చెందారు. గుండెపోటుతో మరణించినట్లు కుటుంబీకులు తెలిపారు. 1990-2000 దశకంలో నెల్లిమర్లలో జరిగిన వీరోచిత కార్మిక పోరాటాలకు ఆద్యుడుగా,కీలక భూమిక పోషించిన ఉమామహేశ్వరరావు మరణంతో కార్మిక వర్గం తీవ్ర దిగ్భ్రాంతికి గురయింది. మంచి నాయకత్వ లక్షణాలు, ధైర్యం కలిగిన నాయకుడుగా పేరొందిన ఉమామహేశ్వరరావు 1991లో నెల్లిమర్లలో ఇఫ్టూ కార్మిక సంఘం రంగ ప్రవేశంలో కీలక పాత్ర పోషించారు. ఇఫ్టూ రంగ ప్రవేశంతో నెల్లిమర్ల కార్మిక ఉద్యమాలు రూపుమారి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించాయి. కార్మికులను చైతన్యం చేయడంలో ఉమామహేశ్వరరావు ప్రసంగాలు ముందుండేవి. యాజమాన్యాన్ని ఎదుర్కొనేందుకు, స్థానిక కార్మికుల పరిస్థితులను చక్కదిద్దేందుకు ఆయన కీలకంగా పనిచేశారు. మంచి వక్తగా పేరొందారు. ఇఫ్టూ రాష్ట్ర నాయకుడు పి.ప్రసాద్‌ను ఏలూరు నుంచి నెల్లిమర్లకు తీసుకురావడంలోనూ ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఉమామహేశ్వరరావు ఆకస్మిక మరణంతో కార్మికులు తల్లడిల్లారు. ఆయన పార్థివ మృతదేహాన్ని కడసారిగా దర్శించి నివాళులు అర్పించారు. ఉమా మహేశ్వరరావుకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమారుడు వివంకె లక్ష్మణరావు గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా , ఎపియుడబ్ల్యుజె నాయకుడుగా వ్యవహరిస్తున్నారు. టిడిపి మండల కమిటి అద్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, మజ్జి ఆదినారాయణ,వైసిపి నాయకులు చిక్కాల సాంబశివరావు, జనా ప్రసాద్, ఇఫ్టూ నాయకులు బోని సత్యనారాయణ,కాళ్ల అప్పలసూరి,నామాల తిరుపతిరావు, టి. అప్పారావు, న్యాయవాది కాళ్ల సన్యాసిరావు, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు తదితరులు నివాళులు అర్పించారు.

# టీడీపీ కార్యకర్త మీసాల కామేశ్వరిని పరామర్శ

చీపురుపల్లి, జూలై 7 ప్రభాతవార్త :



మండలంలోని శంకుపాలెం జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యకర్త మీసాల కామేశ్వరిని మంల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, మండల నాయకులు ఆదివారం పరామర్శించారు. విజయనగరం గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మీసాల శ్రీనివాసరావు భార్య మీసా కామేశ్వరిని చీపురుపల్లి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు రౌతు కామునాయుడు, చీపురుపల్లి మాజీ టౌన్ పార్టీ అధ్యక్షుడు రౌతు నారాయణరావు, గొల్లల ములగాం టీడీపీ ప్రెసిడెంట్ గడే సన్యాసప్పలనాయుడు, చీపురుపలి నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ తెలుగు యువత ప్రదాన కార్యదర్శి మండల చైతన్య, టీడీపీ పార్టీ నాయకులు బుంగ మహేష్, శనపతి శ్రీను, తదితరులు పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# సమస్యల పట్ల దృష్టి సారించాలి

చీపురుపల్లి, జూలై 7 ప్రభాతవార్త :



జిల్లాలోని గిరిజన సమస్యలతో పాటు పేరుకుపోయిన పలు సమస్యల పట్ల దృష్టిసారించి పరిష్కరించాలని తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. ఆదవారం నాడు రాష్ట్ర గిరిజన శాఖమంత్రి గుమ్మడి సంధ్యా రాణిని మర్యాదపూర్వకంగా సాలూరు కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో పేరుకుపోయిన పలు సమస్యల పట్ల నాగార్జున ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా సంధ్యారాణికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటే కార్యక్రమం

బొబ్బిలి, జూలై 7 ప్రభాతవార్త :



పట్టణంలో సింగారపువీధిలో వెలసిన శ్రీ వైభవవెంకటస్వార స్వామి ఆలయ ఆవరణలో గ్రీన్ బెల్ట్‌సొసైటీ అధ్యక్షుడు ఎస్.వి.రమణ, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు రేవళ్ళ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబినాయన, జనసేన ఇన్‌చార్జి బాబుపాలూరు పాల్గొన్నారు. ముందుగా బేబినాయన చేతుల మీదుగా ఎలిఫెంట్ ట్రీ మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఉన్న ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌బెల్ట్ సభ్యులు వనమిత్ర కృష్ణదాస్, గోవిందనాయుడు, ఎం.వెంకటనాయుడు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆ బస్సులను పునరుద్ధరించండి

మక్కువ, జూలై 7 ప్రభాతవార్త :

మండల కేంద్రం నుండి విశాఖపట్నం కె.దుగ్గేరు నుంచి రావులపాలెంకి గతంలో నడిపిన ఆర్టీసీ సర్వీసులను పునరుద్దరించాలని స్థానికులు కోరుతున్నారు. ఆ బసు ్స వలన మక్కువ,దుగ్గేరు ఏజెన్సీ ప్రాంతాల నుంచి విజయనగరం, విశాఖపట్నం, రావులపాలెం దూర ప్రాంతాలకు వెళ్ళడానికి ప్రయాణీకులకు అనుకూలంగా ఉండేది. ఆ బస్సులను ఆర్టీసీ నిపిపివేయడం వల్ల ఆయా ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు వేర్వేరు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి వెళ్ళాల్సిన పరిస్థితి ఉందని దీనివల్ల ప్రయాణీకులు అవస్థలకు గురవుతున్నారు. దుగ్గేరు నుంచి యధావిధిగా రావుపాలెం, మండల కేంద్రం నుంచి ఉదయం ఐదు గంటలకు బస్సు సర్వీసును అధికారులు చొరవచూపి ఆపవేసిన బస్సులను పునరుద్దరించాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

# హెచ్‌ఎంకు ఘన సత్కారం

గరివిడి, జూలై 7 ప్రభాతవార్త :



స్థానిక ఉన్నత పాఠశాల ప్రదానోపా ధ్యాయులు బి.లలితకుమారికి మానవహక్కుల సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. మానవ హక్కుల సంఘ నాయకులు బోగాపురపు శ్రీదేవి, బొడ్డపాటి శ్రీనివాసరావు, డి.పోలీసు, తదితరులు పాల్గొని దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘ సభ్యులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు నీడలో గోషాసుపత్రి...!.

## ఎమ్మెల్యే అదితి గజపతి రాజు

విజయనగరం, జూలై 7 ప్రభాతవార్త ప్రతినిధి



గత అయిదేళ్ళ వైకాపా పాలనలో గోషాసుపత్రి పూర్తి నిర్లక్ష్యానికి గురైందని విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి గజపతి రాజు విమర్శించారు. శుక్రవారం ఆమె స్థానిక గోషాసుపత్రిని సందర్శించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూడడంతో పాటు వైద్యులు, సిబ్బందిని కూడా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వాటి వివరాలను తెలియజేస్తూ ఆదివారం ఉదయం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆస్పత్రిలోని పరిస్థితులను వివరించారు. వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు భూ కబ్జాలు, గంజాయి, కక్ష సాదింపులు అజెండాగా పెట్టుకుని పనిచేశారని, అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. కనీసం ఉన్నవాటిని కూడా ప్రజల కోసం ఉపయోగంలోకి తీసుకురాలేదని ఆక్షేపించారు.

# జగన్నాథరథయాత్ర ప్రారంభం



పార్వతీపురం, జూలై 27 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ ఆద్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. ఆదివారం రథయాత్రం సందర్భంగా జరిగిన యాత్రను విజయచంద్ర ప్రారంభిస్తూ ప్రతి ఒక్కరూ దేవుడంటే భక్తి కలిగే ఉండాలని తమ దైనందిన కార్యక్రమంలో భగవంతుని ప్రార్థించడం అనేది తప్పనిసరి అని అన్నారు. పట్టణంలో రథయాత్ర సందర్భంగా కొత్త రధాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ప్రారంభించారు. జగన్నాథస్వామి ఆలయం వద్ద రథానికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎమ్మెల్యే రధాన్ని ప్రారంభించారు. ప్రతి యేటా రథయాత్ర పట్టణంలో ఘనంగా నిర్వహించేవారు. గత కొన్నేళ్ళుగా రథం పాడవడంతో కొన్నాళ్ళుగా యాత్రకు అంతరాయం ఏర్పడింది. అయితే పట్టణ ప్రముఖులు మాజీ మున్సిపల్ చైర్మన్ జై బాబు రథం తయారు చేయడంలో ముందుడుగు వేసి భక్తులు సహకారంతో రథాన్ని తయారు చేయించారు. రథం తయారవడంతో ఈ సంవత్సరం రథయాత్ర కన్నుల పండువుగా ప్రారంభమైంది. ఈ యాత్ర గుండెజూదేవి ఆలయం వరకు సాగుతుంది. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

# నేడు వైఎస్ జయంతి...!.

## నివాళులు అర్పించనున్న పార్టీ నేతలు

విజయనగరం, జూలై 7 ప్రభాతవార్త ప్రతినిధి

స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని వైసీపీ నేతలు సోమవారం ఆయనకు ఘనంగా నివాళులు అర్పించనున్నారు. ఉదయం 8.30 గంటలకు స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పార్టీకి చెందిన పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొంటారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

# రహదారి ఏర్పాటుతో స్థానికుల ఆనందం

మక్కువ, జూలై 7 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని జన్నివీధి నుంచి సువర్ణముఖి నది నీలాటిరరేవు వరకు గత ఎన్నో ఏళ్ళుగా రూపం లేని రహదారిని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు చొరవ చూపి ఏర్పాటు చేశారు. ఈ రహదారి ఏర్పాటు వలన నదికి వెళ్ళే జన్నివీధి వాసులకు ఎంతో ఉపయోగకరమని వాళ్లంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సొంత డబ్బులతో వెచ్చించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్న టీడీపీ సీనియర్ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడును వారంతా కొనియాడుతున్నారు.

# జూలై 7 నుంచి పశుగ్రాస వారోత్సవాలు

లక్కవరపుకోట, జూలై 7 ప్రభాతవార్త :



మండలంలో జూలై 7 నుంచి 14వ తేదీ వరకు వారం రోజుల పాటు పశుగ్రాస వారోత్సవాలు ప్రతి రైతు సేవా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని ఎల .కోట వెటర్నరీ డాక్టర్ కె.గాయత్రి తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పాడి రైతులకు పశుగ్రాసాన్ని పెంచుకోవడం వల్ల వారికి చేకూరే లబ్ది కోసం తెలియజేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.రైతులు ఆయా రైతు సేవా కేంద్రాలలోని పశు సంవర్ధకశాఖ సహయకులను సంప్రదించాల్సిందిగా ఆమె తెలిపారు.

# పురుగు మందుల శాంపిల్స్ సేకరణ

రామభద్రపురం, జూలై 7 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శ్రీవాసవి పెర్టిలైజర్స్ షాపులో శుక్రవారం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు జరిపిన తనిఖీల్లో పలు అవకతవకలు బయట పడటంతో ఆ బృందం ఆదేశాల మేరకు ఆదివారం స్థానిక వ్యవసాయ అధికారులు వివిధ పురుగు మందుల, విత్తనాల నమూనాల శాంపిల్స్ సేకరించి ప్రయోగశాలకు పంపించనున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిగిన తనిఖీల్లో స్టాక్ రిజిస్టర్, అమ్మకం రశీదులు లేకుండా అమ్మకాలు జరుగుతున్నట్లు గుర్తించారు. అలాగే కొన్ని రకాల విత్తనాలు, పురుగు మందులు నాసిరకం ఉననట్లు, కాలం చెల్లిన సరుకులు విక్రయాల్లో ఉననట్లు కనుగొన్నారు. నిర్వాహకులపై తగు చర్యలకు సిఫార్సును చేస్తామని ఏవో వెంకటయ్య తెలిపారు.

# వైభవంగా జగన్నాథస్వామి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

లక్కవరపుకోట, జూలై 7 ప్రభాతవార్త :

మండలంలో ఆదివారం జగన్నాథస్వామి రధయాత్ర ఒడిస్సాలోని పూరి జగన్నాథస్వామి ఆలయంలో ప్రారంభమైన దృష్ట్యా మండల కేంద్రంలో జగన్నాథుని ఉత్సవ విగ్రహాల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ఈ ఊరేగింపు మేళ తాళాల మధ్య భక్తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కర్రివలస రహదారికి మోక్షం ఎప్పుడో?

పాచిపెంట, జూలై 7 ప్రభాతవార్త :



మండలంలోని కర్రివలస గ్రామపంచాయతీలో గల కర్రివలస గ్రామ రహదారి మరమ్మతులకు గురై దశాబ్దాల కాలం కావస్తున్నప్పటికీ మరమ్మతలుకు నిధులు చేకూరలేదని కర్రివలస గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారి ఆర్.అండ్.బి రోడు జంక్షన్ నుంచి సుమారుగా పావు కిలోమీటరు దూరం గతంలో బి.టి రోడ్డు నిర్మాణం చేపట్టారు. కర్రివలస గ్రామ పంచాయతీలో పంచాయతీ హెడ్‌క్వార్టర్ కావడం వల్ల పంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల నుంచి సచివాలయంకు అనేక అవసరాలు నిమిత్తం పలువురు వస్తూ వెళుతుంటారు. రహదారి గుండా వాహనాలు, ఆటోలు, ట్రాక్టర్లు తిరుగుతుంటాయి. రహదారి గోతులు కావడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబందిత అధికారులు స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

# జగన్నాథుడి రథయాత్రలో అదితి...!.

విజయనగరం, జులై 7 ప్రభాతవార్త ప్రతినిధి



జిల్లా కేంద్రమైన విజయనగరంలో జగన్నాథుడి రథయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు, అశేష జన ప్రవాహం మధ్య రథయాత్ర కోలాహలంగా సాగింది. ఈ రథయాత్రలో విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి గజపతి రాజు పాల్గొని జగన్నాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు ఐవీపీ రాజు, పిళ్ళా విజయకుమార్, కర్రోతు నరసింగరావు, ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ప్రసాదుల కనక మహాలక్ష్మి తదితరులు కూడా పాల్గొన్నారు.



# అనారోగ్యంతో టీడీపీ నాయకుడు మృతి

ఆముదాలవలస, జూలై 7 ప్రభాతవార్త



మండలంలో వెదుళ్లవలస గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మణరావు (బుజ్జి)(47) అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ మండల నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మంచి టీడీపీ నాయకుడిని పార్టీ కోల్పోయిందని అన్నారు. బుజ్జి కుటుంబానికి అన్ని వేళలోల అండగా పార్టీ నిలుస్తుందని అన్నారు. గ్రామాల్లో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. బుజ్జి మృతి పట్ల ఎమ్మెల్యే కూన రవికుమార్ సంతాపం తెలిపారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు నివాళులు అర్పించారు.

# ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమ వసూళ్లు..?

ఆముదాలవలస, జూలై 7 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో రోడ్డు సైడ్ ఉన్న టిఫిన్ షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో వైకాపా నేత వర్తక వ్యాపారి ఫుడ్ సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని రోడ్ సైడ్ ఉన్న టిఫిన్ షాప్ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా పేదవారు రోడ్డు సైడ్ టిఫిన్ షాప్ పెడితే వెంటనే వాళ్లను పిలిపించి ఫుడ్ సేఫ్టీ అధికారులు డబ్బులు ఇవ్వాలని లేకపోతే మీపై కేసులు నమోదు చేస్తారని భయపెట్టి వాళ్ల దగ్గర డబ్బులు వసూలు చేస్తారని వారు ఆరోపణ. ఎవరైనా కొత్తగా టిఫిన్ షాప్ పెట్టాలంటే ముందుగా ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ అవసరం. కానీ రోడ్‌సైడ్ పెట్టి ఏ టిఫిన్ షాప్‌కు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికేట్ ఉండదు. దీన్ని అదునుగా భావించిన ఈ వర్తక సంఘం నాయకుడు ఎవరైనా కొత్తగా షాప్ పెట్టిన వాళ్లపై ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ రోజు మీ షాపుపై దాడులుచేయడానికి వస్తున్నారని వాళ్లను భయపెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శలు ఉన్నాయి. ఫుడ్‌సేఫ్టీ అధికారుల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నా అప్పట్లో అధికార పార్టీ నేత కాబట్టి ప్రశ్నించే వాడే లేకపోవడంతో ఆయన అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న టిఫిన్ షాప్ వ్యాపారులలో అడిగే ధైర్యం లేకపోవడంతో ఆయన అడిగిందే ఇచ్చుకునేవాళ్లమని టిఫిన్స్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే ఈ అక్రమ వసూళ్లపై దృష్టి పెట్టాలని పలువురు టిఫిన్ యజమానులు కోరుతున్నారు.

# స్నేహితుని జ్ఞాపకార్థం ఆర్‌బికె యూత్ వితరణ

ఇచ్ఛాపురం, జూలై 7 ప్రభాతవార్త



స్థానిక కస్పా కొయ్యివీధికి చెందిన ఆశి ఉమాపతి అనే యువకుడు మృతి చెందాడు. ఆయన జ్ఞాపకార్థం చిన్నారి స్నేహితులు రంగాలవీధి, బొబ్బిలివీధి, కొయ్యివీధి (ఆర్‌బికె యూత్) సేవా కార్యక్రమాలు చేపట్టింది. కంచిలి సీతయ్య ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో ఒకరోజుకు సరిపడా ఆహారాన్ని రోగులకు, వృద్ధులకు, చిన్నారులకు అందజేశారు. 5వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

# సత్యసాయి కృష్ణమూర్తి మాస్టారు ఇక లేరు

ఇచ్ఛాపురం, జూలై 7 ప్రభాతవార్త



ప్రముఖ రిటైర్డ్ ఉపాధ్యాయులు సాహుకారి కృష్ణమూర్తి ఆకస్మికంగా మృతి చెందారు. గతంలో ఎయుపి స్కూల్‌లో పని చేసిన కృష్ణమూర్తి అనంతరం భిర్లంగి ఉన్నత పాఠశాల హెచ్‌ఎంగా పదవీ విరమణ చేశారు. ఎం.తోటూరులో సత్యసాయి స్కూల్‌ను స్థాపించారు. ఆయన భార్య లక్ష్మి ప్రస్తుతం స్కూల్ కరస్పాండెంట్‌గా వ్యవహరిస్తున్నారు. కుమారుడు కృష్ణతేజ వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అందరికి సుపరిచితుడైన కృష్ణమూర్తి స్కూల్‌లోనే కుప్పకూలిపోవడంతో వైద్యులుపరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు చెప్పడంలో ఇచ్ఛాపురంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# వైభవంగా జగన్నాథస్వామి రథయాత్ర

ఇచ్ఛాపురం, జూలై 7 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం జగన్నాథస్వామి రథయాత్ర వైభవంగా జరిగింది. ఒకేరోజు నేత్రోత్సవం, రథయాత్ర జరగడం విశేషం. ఆలయ మేనేజర్ బెండి రామారావు ఆధ్వర్యంలో ఉదయం నేత్ర దర్శనం, దర్పణ దర్శనం నిర్వహించారు. సాయంత్రం జగన్నాథ, బలభద్ర, సుభద్ర సమేతంగా రథంపై ఆవాహనం చేశారు. ఎమ్మెల్యే బెందాళం అశోక్ పూజల్లో పాల్గొన్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో మెయిన్‌రోడ్డుపై గల గుడించా మందిరం వరకు రథయాత్ర వైభవంగా సాగింది.

# సాల్వ్ ఫర్ టుమారో టీమ్‌ల మొదటి జాబితా విడుదల

గార, జూలై 7 ప్రభాతవార్త

భారతదేశంలోని ప్రముఖ కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ దేశంలో ఆవిష్కరణ వాతావరణం ప్రోత్సహించడానికి రూపొందించిన తన ప్రతిష్టాత్మక సీఎస్ఆర్ కార్యక్రమం 'సాల్వ్ ఫర్‌టుమారో' కోసం 100 టీమ్‌లను షార్ట్ లిస్ట్ చేసినట్లు వెల్లడించింది. ఈ షార్ట్ లిస్ట్‌లో 'స్కూల్' 'యూత్' ట్రాక్ నుంచి ఒక్కో చోట 50 జట్లు ఉన ఆనయి. వీరు ఇప్పుడు జాతీయ విద్య మరియు ఆవిష్కరణల పోటీలో మరింతగా పోటీ పడతారు. యూత్ ట్రాక్‌లో పర్యావరణం మరియు సస్టైనబిలిటీ థీమ్‌ను కవర్ చేస్తూ సమర్పించిన టాప్ 50 ఆలోచనల సాంప్రదాయేతరమైనవి మాత్రమే కాకుండా భవిష్యత్తు కేంద్రీకృతమైనవి. అటవీ నిర్మూలన, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ, సముద్ర కాలుష్యం, కర్బన ఉద్గారాలు, నిలకడ లేని ప్యాకేజింగ్ పేలవమైన నీటి నిర్వహణ వంటి 100 జట్లుకు ప్రాతినిధ్యం వహిస్తున్న మొత్తం 232 మంది అభ్యర్థులు ఇప్పుడు సాల్వ్ ఫర్ టుమారో పోటీ యొక్క తదుపరి దశకు సిద్ధమవుతారు.

# పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

## డీఎంహెచ్‌ఓ డాక్టర్ మీనాక్షి

కోటబొమ్మాళి, జూలై 7 ప్రభాతవార్త



పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లలను ఏ పూట వండిన భోజనం ఆ పూటే పెట్టాలని, వేడినీరు ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థినులు అతిసారం బారిన పడ్డారని తెలుసుకున్న ఆమె ఆదివారం పాఠశాలను సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో వారం రోజులు పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించాలని, పిల్లలకు నాణ్యమైన భోజనం మాత్రమే పెట్టాలని, కాచిన నీరు త్రాగించాలని పలు సూచనలు చేశారు. ముఖ్యంగా పాఠశాల పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. అలాగే కెజీబీవి అధికారి రోణంకి జయప్రకాష్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పరిస్థితి, డయేరియా ఎంత మంది పిల్లలకు వచ్చింది, ఆసుపత్రిలో ఎంత మంది పిల్లలకు చికిత్స అందించారు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పూర్తిగా కోలుకునే వరకు వారికి ప్రత్యేక భోజనం, వేడి నీళ్లు అందించాలని ప్రిన్సిపాల్ కె.లక్ష్మి ప్రసన్నకు సూచించారు. వాటర్ ట్యాంకును క్లోరినేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, కొత్తపల్లి పిహెచ్‌సి డాక్టర్ మనీష, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు ప్రారంభం

కోటబొమ్మాళి, జూలై 7 ప్రభాతవార్త



మండలంలో గల హరిశ్చంద్రపురం గ్రామంలో శ్రీ జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాలు వేద పండితులు, ఆలయ పురోహితులు అరవెల్లి విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ రథయాత్ర గ్రామంలో అన్ని వీధుల్లో భక్తులకు స్వామి వారు దర్శనమిచ్చారు. అలాగే ఈ రథయాత్రలో గ్రామస్తులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ రథయాత్ర ఉత్సవాలు ఆదివారం నుంచి ఐదు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని మండల ప్రజలు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు పూజారి సత్యనారాయణతో పలువురు తెలిపారు.

# గురుపూర్ణిమ కార్యక్రమంలో పాల్గొన్న లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు

కొత్తూరు, జూలై 7 ప్రభాతవార్త



బౌద్ధ సాంప్రదాయం ప్రకారం భారతదేశంలోని ఉత్తరప్రదేశ్‌కు చెందిన సారనాథ్‌లో తన మొదటి ఉపన్యాసం ఇచ్చిన బుద్ధుని గౌరవార్థం బౌద్ధులు గురుపూర్ణిమ పండగను జరుపుకుంటారని కొత్తూరు మండల పరిషత్ ఉపాధ్యక్షులు, స్థానిక తెదేపా నేత లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు అన్నారు. కొత్తూరు భారతీయ విజ్ఞాన కేంద్రం (బివికె)లో జరిగిన గురుపూర్ణిమ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగ సంప్రదాయంలో సప్తఋషులకు యోగ ప్రసారాన్ని ప్రారంభించినందున శివుడు మొదటి గురువుగా మారిన సందర్భంగా ఈ పండగను జరుపుకుంటారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ తెదేపా నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు, కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణనాయుడు (తాతబాబు) ఆర్ఎస్ఎస్ విభాగ సేవా ప్రముఖులు సత్య విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి గేదెల మన్మధరావు, మన్యం జిల్లా గ్రామ వికాస్ ప్రముఖ్ హిమగిరి మాస్టర్, లోతుగెడ్డ భగవాన్‌దాస్‌నాయుడు, బివికె ప్రిన్సిపాల్ కలమట శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని నిస్సహాయ ఆదివాసీ కుటుంబాన్ని ఆదుకున్న భగత్‌సింగ్ ట్రస్ట్

## క్యాన్సర్ పేషెంట్‌కు రూ.15వేలు ఆర్థికసాయం -సత్తివాడ నిరుపేద కుటుంబానికి రూ.20వేలు ఆర్థికసాయం

కొత్తూరు, జూలై 7 ప్రభాతవార్త




ఇల్లు లేని ఓ నిస్సహాయ ఆదివాసీ కుటుంబానికి ఇంటి నిర్మాణం చేపట్టి ఆదుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సీతంపేట మండలం చిన్న బగ్గ గ్రామానికి చెందిన ఓ నిరుపేద గిరిజనుడు ఆరిక త్రినాధ్ ఇల్లు ఇటీవల కురుస్తున్న గాలివానలకు అతలాకుతలమై సరైన రక్షణ లేకుండా పోయింది. అయితే ఇదే విషయాన్ని కొత్తూరుకు చెందిన శ్రీభగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో తక్షణమే స్పందించి జూలై 1వ తేదీన ఆయన ఇంటికి వెళ్లి పరిశీలించి యుద్ధప్రాతిపదికన ట్రస్ట్ ద్వారా నిధులు పోగుచేసి ఇల్లు నిర్మాణం చేపట్టారు. ఆదివారం గృహప్రవేశం జరిపి నూతన గృహాన్ని ఆ కుటుంబానికి ట్రస్ట్ సభ్యులు అందజేశారు. తన కుటుంబాన్ని ఆదుకున్న ట్రస్ట్ సభ్యులకు ఆరిక త్రినాధ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. భామిని మండలం సతివాడ గ్రామానికి చెందిన పున్నాన జయలక్ష్మి భర్త ఇటీవల మృతి చెందడంతో వికలాంగ కుమారుడు 10వ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు. జయలక్ష్మి కూడా అనారోగ్యంతో పనికి వెళ్లలేని స్థితిలో ఉండడంతో ఆమె కుటుంబానికి రూ.20వేలు చెక్‌ను శ్రీభగత్ సింగ్ చారిటబుల్ ట్రస్ట్ అందించారు. అలాగే నోటి క్యాన్సర్‌తో విశాఖపట్నం పూర్ణ మార్కెట్‌కు చెందిన చంద్ర భర్త ఇద్దరు పిల్లలను, భార్యను వదిలి ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఇద్దరు కుమారులు చదువుకు, చంద్ర చికిత్సకు మందులకు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న శ్రీభగత్‌సింగ్ చారిటుబల్ ట్రస్ట్ సభ్యులు కోట్ల శివాజీ, బయ్యాల సత్యనారాయణ విశాఖలోని ఇంటికి వెళ్లి 15వేల రూపాయల చెక్‌ను అందించడం విశేషం.

# సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి చూడతరమా!

## గుంతలు, గోతులే దర్శనం -మంత్రి అచ్చెన్నాయుడు చొరవ చూపాలని స్థానికులు విజ్ఞప్తి

సంతబొమ్మాళి, జూలై 7 ప్రభాతవార్త



గత పాలకుల నిర్లక్ష్యానికి సంతబొమ్మాళి మండలంలోని పలు గ్రామీణ రహదారులు చూసినా బురద గుంటలు, గోతులే దర్శనం ఇస్తున్నాయి. గత కొన్ని సంవత్సరాల నుంచి మరమ్మతులకు నోచుకోని పలు రహదారులు పాదచారులకు సైతం దడ పుట్టిస్తూ దారుణంగా తయారయ్యాయి. నిత్యమూ రద్దీగా ఉండే సంతబొమ్మాళి-కోటబొమ్మాళి, బోరుభద్ర-మేఘవరం, ఉదయపురం రహదారులు పూర్తిగా పాడయ్యాయి. కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం వరకు రహదారిలో అడుగుకో గొయ్యి దర్శనం ఇస్తుంది. ఈ రహదారిలో బురద గుంటలను తప్పించబోయి వాహన చోదకులు నిత్యము ప్రమాదాలకు గురవుతున్నారు. సీతన్నపేట కోటబొమ్మాళి చెరువు వద్ద ఈ వర్షాలకు పెద్ద గుంటలు పడి చెరువులను తలపిస్తున్నాయి. సంతబొమ్మాళి నుంచి పాలేశ్వరస్వామి ఆలయం మధ్యలో పాదచారులు కూడా నడవలేని దుస్థితి నెలకొంది. అలాగే చిన్న ఖానాల వద్ద పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. ఈ రమదారి వెంబడి మూలపేట పోర్టుకు గ్రావెల్, ఇసుక, రాళ్ల లోడ్లుతో భారీ వాహనాలు తిరగడంతో మరింత దారుణంగా తయారయ్యాయి. గత ప్రభుత్వం హయాంలో స్థానిక నాయకులు పోర్టు పనులు కోసం ఈ రహదారి వెండి భారీ వాహనాలు నడిపి సొమ్ము చేసుకున్నారే తప్పా పాడైన రోడ్డును బాగు చేయలేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఈ రహదారి ఇంత దారుణంగా ఉన్నా ఆర్‌అండ్‌బి అధికారులు కనీసం గోతులు కప్పే ప్రయత్నం చేయలేదని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు. కాగా ఈ రహదారిపై సీతన్నపేట వద్ద ఇటీవల అతి భారీ స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడంతో పలువురు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలువురు ఫిర్యాదు మేరకు వాటిని మళ్లీ తొలగించారు. అలాగే దుర్గమ్మపేట వద్ద (దాసుడుపేట) రోడ్డు తవ్వేశారు.అది ఇప్పటికి అలాగే ఉంది. దానిపై సంబంధిత శాఖ అధికారులలో కనీస చలనం కూడా లేదు. అతి దారుణంగా తయారైన ఈ రోడ్డు కోసం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పందించి గోతులు పడ్డ చోట కనీసం మరమ్మతులు జరిపించాలని స్థానికులు పలువురు వాహన చోదకులు, ఆటో డ్రైవర్లు కోరుతున్నారు.

# పూడికతీత పనులు పరిశీలించిన వంశధార డీఈ

సంతబొమ్మాళి, జూలై 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో మర్రిపాడు పంచాయతీకి వచ్చే వంశధార 16 ఆర్ కాలువ పూడికతీత పనులను డీఈ శ్రీకాంత్ పరిశీలించారు. ఈ కాలువ దుస్థితిపై స్థానిక రైతులు విజ్ఞప్తి మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెంటనే స్పందించి త్వరితగతిన మర్మతులు జరిపించాలని మండల మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు అట్టాడ రాంప్రసాద్‌కు సూచించారు. ఈ మేరకు కాలువ పూడికతీత పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో పనులు జరుగుతున్న తీరును డీఈ శ్రీకాంత్, జేఈ భాస్కరరావు పరిశీలించి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చూడాలని మంత్రి ఆదేశించారన్నారు. అందువల్ల టెక్కలి డివిజన్‌లో వంశధార కాలువలు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని డీఈ తెలిపారు.





# ఘనంగా ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్ జన్మదిన వేడుకలు



రణస్థలం, జూలై 7ప్రభాతవార్త

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వర రావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అన్ని శాఖ ప్రభుత్వ ఉద్యోగులు, మహిళలు, ఎన్‌డిఎ నాయకులు, అభిమానులు సుమారు 10వేల మంది హాజరై ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు హాజరైన వారందరికీ భోజన ఏర్పాటు చేశారు.తెదేపా సీనియర్ నాయకులు పిషిణి జగన్నాథం నాయుడు, మాజీ ఎంపీపీ డీజీఎం ఆనందరావు, పైడిభీమవరం సర్పంచ్ ప్రతినిధి రౌతు శ్రీనివాసరావు, తిరుపతిపాలేం సర్పంచ్ ఆకుల రవి, విజయనగరం జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ ఇజ్జాడ శ్రీనివాసరావు, వెలిచేటి సురేష్‌కుమార్, గురాల రఘునాథ్, లంక శ్యామలరావు, జీరు గురునాథ్‌రెడ్డి, నడుపూరి శ్రీను పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో మొక్క నాటుదాం...

## హరిత సొసైటీ కన్వీనర్ హరిబాబు



రణస్థలం, జూలై 7ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు అమ్మ పేరిట మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని హరిత సమగ్ర గ్రామీణాభి వృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు ఆర్ హరిబాబు అన్నారు. ఆదివారం హరిత సొసైటీ ఆద్వ ర్యంలో వెంకటరావుపేట గ్రామంలో అమ్మ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా పట్టణీకరణ, అభి వృద్ధి, రియల్ ఎస్టేట్ పేరిట విచక్షణా రహితంగా చెట్టు కొట్టివేయడం వలన పర్యావరణానికి విఘాతం కలిగి పర్యవసారంగా అధిక ఉష్ణోగ్రతలు వరదలు, కరువులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంబవి స్తున్నాయన్నారు. అందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపడితే తప్పా భవిష్యత్ తరాలకు మనుగడ కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో వన సంవరక్షణ ఔత్సాహిక కార్యకర్త వి వీరారెడ్డి, గ్రామ యువకులు బి లక్ష్మణరావు, ఆర్ తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# వర్షం కోసం చెట్లతాండ్రలో ప్రత్యేక పూజలు

సంతబొమ్మాళి, జూలై 7 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం చెట్ల తాండ్ర పంచాయతీ పాండవులు మెట్ట వద్ద శ్రీబాలకృష్ణ బాబా వారి సన్నిధిలో చెట్లతాండ్ర పర వస్తు అయ్యవారు లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద వర్షం కోసం పూజా కార్యక్రమాలు చేపట్టి వర పాశం నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు సక్రమంగా లేకపోవడం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని భావించి వర్షాలు మెండుగా కురవాలని రైతులు సుభిక్షంగా ఉండాలని చెట్లతాండ్ర గ్రామస్తులు పాండవుల మెట్ట వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ అసిరినాయుడు, వైస్ సర్పంచ్ పాపారావు, సింహాచలం, కృష్ణమూర్తి, నరసింహమూర్తి, పరవస్తు అయ్యవారి యూత్ చెక్క రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాం రహదారులు పశువులకు అడ్డా!

## ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు

రాజాం, జూలై 7 ప్రభాతవార్త



రాజాం మెయిన్‌రోడ్డు నుంచి బొబ్బిలి వెళ్లే రహదారుల్లో సాయంత్రం సయయాల్లో పశువులు సంచరిస్తూ అటుగా వెళ్లే చోదకులు ప్రమాదాలకు గురవుతూ ఎక్కడ ఏమవు తుందో అనే భయంతో చాలా ఇబ్బందులు పడు తూ వెళ్లాల్సి వస్తుందం టూ వాపోతున్నారు. దీనిపై గతంలో పలుమార్లు కొన్ని దినపత్రికలలో కథనాలు ప్రచురించడం జరిగింది. కానీ అధికారుల్లో పురోగతి మాత్రం కొరవడలేదు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు అధికారుల తీరు తేటతెల్లమైంది. దీనికి తోడు ఇటీవల మున్సిపల్ అధికారులు పశువులకు దాహం తీర్చేందుకు రహదారులకు ఇరువైపులా డివైడర్ మధ్య భాగంలో నీళ్ల కుండీలను ఏర్పాటు చేశారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి పశువులకు సంబంధించిన యజమానులకు కౌన్సెలింగ్ జరిపించి ఆయా రహదారుల్లో సంచరిస్తున్న పశువులను అరికట్టవల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు, వాహన చోదకులు కోరుతున్నారు.

# పోలీస్ సిబ్బందికి అభినందనలు



సంతకవిటి, జూలై 7 ప్రభాతవార్త

మండలంలో ఆదివారం పోలీస్‌స్టేషన్ దగ్గర జరిగిన అభినందన సభలో అసెంబ్లీ ఎన్నికలకు శాంతియుతంగా, సజావుగా నిర్వహించిన సంత కవిటి పోలీస్ సిబ్బందిని విజ యనగరం ఎస్‌పి దీపిక అభి నందించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సై షేక్ శంకర్ ప్రశంసాపత్రాలను సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వాసుదేవరావు, దుర్గాప్రసాద్, జగ్గునాయుడు, రాజశేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎస్సై ఎస్.శంకర్ పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న లేడీ కానిస్టేబుల్ కూతురికి టెన్త్‌క్లాస్‌లో 485 మార్కులు వచ్చినందుకు మెమెంటో ఇస్తూ వెయ్యి రూపాయల పారితోషికం అందజేశారు.



## గ్రాండ్‌స్లామ్ టెన్నిస్‌లో యులివ సంచలన విజయం

**ఢిల్లీ:** గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్ మహిళల విభాగంలో అనామిక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లో జరుగుతున్న గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్ వన్ ఇగా స్వియాటెక్‌పై కజకిస్థాన్‌కు చెందిన అనామక ప్లేయర్ యులివ పుతిన్‌త్సెవా అనూహ్య విజయం సాధించింది. వర్షం అంతరాయం కలిగించడంతోమ్యాచ్‌లన్నీ ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. మహిళల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్‌లో ఫ్రెంచ్ ఛాంపియన్, పోలెండ్‌కు చెందిన స్వియాటెక్ 6-3, 1-6చ 2-6 తో కజికిస్థాన్‌కు చెందిన యులివ పుతిన్‌త్సెవా చేతిలో కంగుతింది. మిగిలిన మ్యాచ్‌ల్లో లాత్‌వయాకు చెందిన జెలీనా ఒస్లాపెకో 6-1, 6-3తో అమెరికాకు చెందిన బెర్నార్డ పెరపై సునాయాస విజయం సాధించింది. గత వింబుల్డన్ సెమీఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన స్విత్‌ోలినా 6-1,7-6 (7/4)తో ట్యూనియాకు చెందిన పదో సీడ్ జాబెర్ పై గెలుపొందగా, చెక్ రిపబ్లిక్‌కు చెందని బార్బర క్రెజ్‌సికొవా 6-0, 4-3తో స్పెయిన్‌కు చెందిన జెస్సికా బౌజస్ మనెరోపై ఆధిక్యంలో ఉన్న దశలో మనెరో మ్యాచ్ నుండి తప్పుకుంది. మనెరో ఈ టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ వొంద్రుసొవాపై సంచలన విజయం సాధించింది. బ్రిటన్‌కు చెందిన ఎమ్మా రాడుకాను 6-2, 6-3తో తొమ్మిదోసీడ్ గ్రీస్‌కుచెందిన మరియా సకారి కంగుతినిపించింది. కాగా జర్మనీ స్టార్ అలెగ్జాండర్‌జ్వెరెవ్ ప్రికార్వర్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో జరిగిన మూడో రౌండ్ పోరులో నాలుగో సీడ్ జ్వెరెవ్ 6-4,6-4,7-6 (17/15)తోబ్రిటన్‌కు చెందిన కామెరాన్ నోరీపై గెలుపొందాడు. తొలి 2 సెట్లను అలవోకగానే గెలుచుకున్న జర్మనీ స్టార్‌కు మూడో సెట్లో నోరీ నుండి అనూహ్య ప్రతిఘటన ఎదురైంది. దీంతో సెట్ ఫలితం తేల్చేందుకు టైబ్రేక్ అనివార్యమైంది.

# వచ్చేనెల మహిళల ఆసియా కప్

### 19 నుండి 28 వరకూ మ్యాచ్‌లు

### ఈ టోర్నీలో భారత్‌తోపాటు, మరో 8 జట్లు

### 15 మందితో భారత్ మహిళా టీమ్ రెడీ

### తొలి రోజు పాక్‌తో టీమిండియా హై ఓల్టేజ్ గేమ్

**ఢిల్లీ:** మహిళల ఆసియా కప్-2024కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీ జూలై 19వ తేదీ నుండి ప్రారంభమై అదే నెల 28వ తేదీతో ముగియనుంది. ఈ ఎడిషన్‌కు శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనుంది. గత సీజన్‌లాగేనే ఈ సారి కూడా టీ 20 ఫార్మాట్‌లోనే టోర్నమెంట్ జరగనుంది. ఇందులో 8 దేశాలకు చెందిన మహిళల జట్లు పాల్గొంటున్నాయి. వీటిలో భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ), నేపాల్ తదితర దేశాలు ఉన్నాయి. ఈ జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. గ్రూప్ దశలో మొత్తం 12 మ్యాచ్‌లు జరగనున్నాయి. జూలై 26వ తేదీన సెమీ ఫైనల్-1, సెమీ ఫైనల్-2 మ్యాచ్‌లు జరగుతాయి. రెండు గ్రూపుల్లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెమీలక్ష నెగ్గిన జట్లు జూలై 28వ తేదీన జరిగే ఫైనల్స్‌కు దూసుకెళ్తాయి. ఈ టోర్నీ ప్రారంభమైన తొలి రోజునే భారత్, పాకిస్థాన్ మధ్య హై ఓల్టేజ్ మ్యాచ్ జరగనుంది.

ఈ ప్రతిష్టాత్మకమైన మ్యాచ్‌కు శ్రీలంకలోని దంబుల్లా మైదానం వేదిక కానుంది. జూలై 19వ తేదీ రాత్రి 7 గంటల నుండి మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఇక గతంలో టీమిండియా 6 సార్లు పాకిస్థాన్‌తో తలపడగా, అన్నింట్లోనూ విజయం సాధించింది. ఓవరల్‌గా భారత్, పాకిస్థాన్ జట్లు 14 టీ 20 మ్యాచ్‌ల్లో పోటీ పడగా, ఇందులో టీమిండియా 11 సార్లు, పాకిస్థాన్ 3 మ్యాచ్‌లో గెలుపొందాయి. కాగా ఈ మహిళల ఆసియా కప్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశలో టీమిండియా మహిళా జట్టు మూడు జట్లతో పోటీ పడనుంది. జూలై 19వ తేదీన పాకిస్థాన్‌తోను, 21వ తేదీన యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తోను, 23న నేపాల్ మహిళా జట్లతోనూ టీమిండియా తలపడనుంది.

**టీమిండియా మహిళా జటు**

మహిళల ఆసియా కప్-2024లో పాల్గొనే దేశాలు తమ తమ జట్లను ఇప్పటికే ప్రకటించాయి. ఈ నేపథ్యంలో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు



(బిసిసిఐ) తాజగా టీమిండియా జట్టులో పాల్గొనే మహిళలను శనివారం రాత్రి ప్రకటించింది. టిమిండియా స్క్వాడ్‌లో 15 మంది ప్లేయర్లను ఎంపిక చేసింది. మరో 4 గురు ఆటగాళ్లను ట్రావెలింగ్ రిజర్వ్‌గా అందుబాటులో ఉంచింది. ఈ మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్ కౌర్ సారథ్యం వహించనుంది. ఈ భారత్ జట్టులో హర్మన్ ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమియా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా ఛెత్రి (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతిరెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, యాదవ్, శ్రేయంక పాటిల్, సజన సజీవన్‌లను ఎంపిక చేసింది. ఇక ట్రావెలింగ్ రిజర్వ్‌లో శ్వేతా సెహ్రావత్, సైకా ఇష్కే, తనూజా కన్వర్, మేఘనా సింగ్ ఉన్నారు.



## జింబాబ్వే ఓటమితో భారత్ ఖాతాలో 7 రికార్డులు

**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్-2024 గెలిచి విశ్వవిజేతగా నిలిచిన తర్వాత జింబాబ్వే పర్యటిస్తోన్న టీమిండియాకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని యువ జట్టుకు తొలి మ్యాచ్‌లో ఘోర పరాభవం జరిగింది. ఇదే సమయంలో టీమిండియా ఖాతాలో 7 భారీ రికార్డులు కూడా నమోదయ్యాయి. టీ 20 ప్రపంచ కప్ టైటిల్ గెలిచిన తర్వాత తొలి టీ 20 సిరీస్ మ్యాచ్‌లో ఓడిన రెండో ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్ నిలిచింది, అంతకు ముందు 2022లో టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను గెలుచుకున్న ఇంగ్లండ్ మార్చి 23లో తొలి మ్యాచ్‌లో బంగాదేశ్‌పై కూడా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఇక రెండో రికార్డు హరారేలో జరిగిన పురుషుల టీ 20 ఇంటర్నేషనల్ టీమ్ ఇండియా స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడంలో విఫలమైంది. మూడో రికార్డు ఈ ఓటమికి ముందు, భారత్ అంతర్జాతీయ మ్యాచ్‌లలో వరుసగా 12 విజయాలను నమోదు చేసింది. నాల్గవ రికార్డు అన్ని ఫార్మాట్లలో కలిపి భారత్ జట్టు సుదీర్ఘ విజయాల పరంపరకు జింబాబ్వే మ్యాచ్‌తో అడ్డుపడింది. ఇంతకు ముందు 2017లో కూడా టీమిండియా ఈ పని చేసింది. చివరిసారిగా హైదాబాద్ టెస్టులో ఇంగ్లండ్‌తో భారత్ ఓటమి చవి చూసింది. ఐదో రికార్డు పురుషుల క్రికెట్‌లో ఛేజింగ్‌లో జింబాబ్వేపై 102 పరుగులు చేయడం టీమిండియా రెండో అత్యల్ప స్కోరు ఇదే. 2016 టీ 20 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌పై 127 పరుగులు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 76 పరుగులకే ఆలౌట్ అయింది. ఇక ఆరో రికార్డు జింబాబ్వే కెప్టెన్ సికందర్ రాజా టీ 20 ఇంటర్నేషనల్‌లో 15 ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులతో సూర్యకుమార్ యాదవ్‌తో సమానంగా నిలిచాడు. ఏడో రికార్డు గా తొలి టీ 20లో 7 గురు బ్యాట్సమన్లు జిరోకి అవుటయ్యారు వీరిలో జింబాబ్వేకు చెందిన 4గురు, భారత్‌కు చెందిన ముగ్గురు ఆటగాళ్లు ఉన్నారు. రెండు జట్ల మధ్య జరిగిన పురుషుల టీ 20 అంతర్జాతీయ మ్యాచ్‌లో ఇది రెండో అత్యధిక సంఖ్యగా నిలిచింది. అంతకు ముందు 2010లో వెస్టిండీస్, జింబాబ్వే మధ్య పోర్ట్ ఆఫ్ స్పెయిన్‌లో 8 మంది బ్యాట్స్‌మెన్లు డకౌట్ అయ్యారు.

## భారత్ రెజ్లర్ పొగాట్‌కు స్వర్ణం

**ఢిల్లీ:** భారత్ రెజ్లర్ వినేశ్ పోగాట్ పారిస్ ఒలింపిక్స్‌కు ముందు కీలక విజయాన్ని సొంతం చేసుకుంది. మాడ్రిడ్‌లో జరిగిన స్పెయిన్‌గ్రాండ్‌ప్రిలో వినేశ్ స్వర్ణపతకాన్ని గెలుచుకుంది. మహిళల 50కేజీల కేటగిరీ ఫైనల్లో పొగాట్ 10-5 స్కోరుతో మారియా తియుమెరికొవాపై విజయం సాధించింది. రష్యాకు చెందిన మారియా తటస్థ అథ్లెట్‌గా బరిలోకి దిగింది. ఫైనల్‌కుముందు వినేశ్ సంపూర్ణ ఆధిపత్యంతో వరుసగా 3 బౌటలలో గెలుపొందింది. క్యూబాకు చెందిన యుజ్‌నీలిస్ గజ్‌మన్‌పై 12-4తో,ఆ తర్వాత కెనడాకు చెందని మాడిసన్ పార్క్స్‌పై విన్‌బైఫల్‌తో,సెమీఫైనల్లో కెనడాపై కేటీ డచక్‌పై9-4తో పొగాట్ గెలిచింది.



**ఢిల్లీ:** టీ 20 సిరీస్‌లో భాగంగా రెండో రోజు జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వేపై టీమిండియా ఘన విజయం సాధించింది. 100 పరుగుల తేడాతో గెలుపొందింది. ఈ విజయంతో భారత్ జట్టు 1-1తో సిరీస్ సమం చేసింది. భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 234 పరుగుల భారీ స్కోర్ చేయగా, అనంతరం 235 పరుగుల లక్ష్యఛేదనలో జింబాబ్వే 18.4ఓవర్లలో 134పరుగులకే ఆలౌట్ అయింది.

## జింబాబ్వేపై ప్రతీకారం తీర్చుకున్న భారత్

### 100 పరుగుల తేడాతో ఘన విజయం

### భారత్ కుర్రాళ్ల దెబ్బకు విలవిల్లాడిన ఆతిథ్య దేశం

టీ 20సిరీస్‌లో భాగంగా తొలిమ్యాచ్‌లో జింబాబ్వే చేతిలో ఘోర పరాభం ఎదుర్కొన్న టీమిండియా దాని నుండి తేరుకుని రెండో రోజు వీరవిహారం చేసింది. సిరీస్ సమం చేయాలంటే గెలవకతప్పని ఈ మ్యాచ్‌లో భారత్‌కుర్రాళ్ల విరవిహారం దెబ్బకు జింబాబ్వే విలవిల్లాడింది. హరారే స్పోర్ట్స్ క్లబ్‌లో ఆదివారం టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న శుభ్‌మన్ గిల్ స్వల్ప పరుగులకే ఔటయ్యాడు. శుభ్‌మన్ స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగా, ఓపెనర్ అభిషేక్ శర్మ మాత్రం జోరు తగ్గించ లేదు. తొలి మ్యాచ్‌లో సున్నాకే ఔటైన అభిషేక్ ఈ సారి 100 పరుగులతో జింబాబ్వే బౌర్లను ఊచకోత కోశాడు. మెరుపు బ్యాటింగ్‌తో సెంచరీ బాదేసి భారీ స్కోరుకు బాటలు వేశాడు. జింబాబ్వే బౌలర్ మసకజ్జ వేసిన 14వ హ్యాట్రిక్ సిక్సర్లు బాదిన అభిషేక్ టీ 20ల్లో తొలిసెంచరీ సాధించడం విశేషం. కేవలం 47 బంతుల్లో అతడు వంద కొట్టగా ఆ తర్వాత తమ వంతు అన్నట్టు రుతురాజ్ గైక్వాడ్, రింకూ సింగ్‌లు విధ్వంసం సృష్టించారు. రుతురాజ్ 77 పరుగులతో అర్ధ సెంచరీ చేసి నాటౌట్‌గాను, రింకూ 48పరుగులతో నాటౌట్‌తో ఆకాశమే హద్దుగాచెలరేగారు. అభిషేక్ ఔటయ్యాక వీళ్లిద్దరూ బౌండరీల మోతతో విరుచుకుపడి జింబాబ్వే బౌలర్లను హడలెత్తించి జట్టు స్కోర్‌ను 200 దాటించారు. వీళ్ల మ ఊడో వికెట్‌కు 87 పరుగులు జోడించడంతో టీమిండియా స్కోర్ రాకెట్ వేగంతో పరుగులు తీసింది. ఈ ముగ్గురి వీరబాదుడుతో భారత్ ప్రత్యర్థికి నిర్ణీత ఓవర్లలో 234 పరుగులు చేసింది. తదుపరి 235 పరుగుల లక్ష్య ఛేదనలో జింబాబ్వే జట్టుకు మంచి ఆరంభం దక్కినప్పటికీ దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. ఇనోసెంట్ కియా 4 పరుగుల స్వల్ప స్కోరుకే వెనుదిరిగా, బెనెట్ 9 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. అభిషేక్ శర్మ వేసిన రెండో ఓవర్లో 19 పరుగులు రాబట్టాడు. అయితే బెనెట్ ఔటయ్యాక జింబాబ్వే జట్టు పతనం మొదలైంది. డియోన్ మేయర్స్ ఒక్క పరుగు కూడా చేయకపోగా, క్లైవ్ మదాండే కూడా అదే బాటలో నడిచి అసలు ఖాతా తెరవకుండానే వెవిలియన్ చేరాడు. ఇక సికందర్ రాజా 4 పరుగులు, జోనాథన్ కాంప్‌బెల్ 10 పరుగులు, వెల్లింగ్టన్ మసకద్జా 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేవారు. ఈ విధ:గా స్వల్ప స్కోరుకే బ్యాటర్లు చేతులెత్తేయగా, ఓపెనర్ వెస్లె మధెవెరె 43 పరుగులు, లుకె జాంగ్వే 33 పరుగులతో పోరాడినా ఓటమి తప్పించుకోలేకపోయారు. ఆవేశ్ ఖాన్ 3/15, ముఖేష్ కుమార్ 3/37లతో పాటు, రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీసుకుని జింబాబ్వేను మట్టికరిపించారు.

# వాణిజ్యం

## బడ్జెట్లో బ్యాంకింగ్, బీమా రంగాలు ఆశిస్తున్నవి ఇవే..

**న్యూఢిల్లీ, జులై 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తన ఏడో బడ్జెట్‌ను సమర్పించడానికి సిద్ధమవుతున్నారు. ఈ నెలాఖరులో పార్లమెంట్ వేదికగా ఆమె బడ్జెట్ 2024ను ప్రవేశపెట్టనున్నారు. కాగా ఈ బడ్జెట్‌పై అన్ని రంగాల్లోనూ ఆసక్తిఉంది. ముఖ్యంగా బ్యాంకింగ్, బీమా సెక్టార్లు తమ సమస్యలపై మంత్రి స్పందిస్తారని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్న నమ్మకంతో ఉన్నారు. బ్యాంకింగ్‌కు సంబంధించి 2021-22 బడ్జెట్లో రూ.1.75 లక్షల కోట్లను సంపాదించాలనే లక్ష్యంతో డిజిన్వెస్ట్‌మెంట్



డ్రైవ్‌లో భాగంగా కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణను సీతారామన్ ప్రకటించారు. దీనికి సంబంధించి ఐడిబిఐ బ్యాంకు డిజిన్వెస్ట్‌మెంట్ ప్రక్రియ కొనసాగుతోంది. ఈక్విటీ మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్‌అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సూచించిన 25శాతం పబ్లిక్ సేర్ హోల్డింగ్ నిబంధనలకు అనుగుణంగా ఆమె పిఎస్బీలలో మరింత ఈక్విటీ డైల్యూషన్‌ను ఈ బడ్జెట్లో ప్రకటిస్తారేమో అని ఆర్థిక పరిశీలకులు ఆసక్తిగా ఉన్నారు. 2021-22లో ఐడిబిఐ బ్యాంకుతో పాటు మరో రెండు పిఎస్‌బిలు, ఒక సాధారణ బీమాసంస్థను ప్రభుత్వం ప్రైవేటీకరించనుందని సీతారామన్ చెప్పారు. నిపుణులు ఈ విషయంలో ఎలాంటి తక్షణ ప్రకటనను ఆశించడం లేదు. భారతదేశంలో 12 ప్రభుత్వ-యాజమాన్య బ్యాంకులున్నాయి. ఇవి బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం ఆస్తులలో దాదాపు 60శాతాన్ని సమష్టిగా నిర్వహిస్తాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఐదు రోజుల బ్యాంకింగ్ పాలనపై ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటన చేస్తుందని బ్యాంకింగ్ రంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది,. డిపాజిట్లు, గృహ రుణాలపై పన్ను మినహాయింపు, అలాగే నాన్-బ్యాంకింగ్ ఫైనాన్సింగ్ కంపెనీల కోసం ప్రత్యేక రీఫైనాన్సింగ్ ఎంటిటీని ఏర్పాటు చేయడంతో సహా బడ్జెట్ కోసం బ్యాంకర్లు అనేక ప్రతిపాదనలు సిద్ధం చేసుకున్నారు. అలాగే ఖాతాదారుల సంపాదించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపును కూడా కొంతమంది నిపుణులు కోరుతున్నారు. వడ్డీ ఆదాయాలపై పన్నుకు సంబంధించి కొంత ఉపశమనం కల్పించగలిగితే, అది డిపాజిటర్లను ప్రోత్సహించినట్లు అవుతుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం, బ్యాంకులు తమ అన్ని శాఖలలోని డిపాజిట్ల నుంచి వచ్చే వడ్డీ ఆదాయం సంవత్సరానికి రూ.40వేలు దాటితే దానిపై పన్ను మినహాయించవలసి ఉంటుంది. పొదుపు ఖాతాల కోసం, సంవత్సరానికి రూ.10వేలవరకు వడ్డీ ఆదాయాలుపన్ను నుంచి మినహాయింపు పొందుతాయి. బీమా సెక్టార్‌కు సంబంధించి, బీమా చట్టాన్ని సంస్కరించడానికి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనకు ప్రాధాన్యం ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు.

## ఐపిఒకు ఇన్‌మొబి కంపెనీ రెడీ..

**ముంబై, జులై 7:** దశాబ్ద కాలం క్రితం భారతదేశపు మొట్ట మొదటి యునికార్న్ స్టార్టప్ కంపెనీ హోదాను పొందిన టెక్ కంపెనీ ఇన్‌మొబి మరోసారి ఐపిఒ కోసం సిద్ధమవుతోంది. 3 సంవత్సరాల విరామం తర్వాత కంపెనీ మళ్లీ ఐపిఒ కార్యకలాపాలు మునుపటి కంటే వేగంగా ఉన్నాయి. ఐమొబి సుమారు మూడు సంవత్సరాల క్రితం అమెరికాన్ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కావడానికి సిద్ధమైంది. అందుకోసం అమెరికా స్టాక్ మార్కెట్లో ఐపిఒను ప్రారంభించేందుకు కంపెనీ సన్నాహాలు పూర్తి చేసింది. అయితే ఆ తర్వాత ఆ ప్లాన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఇన్‌మొబి ఈ సారి భారతీయ మార్కెట్లో జాబితా చేయడానికి సిద్ధమవుతోంది. ఈ కంపెనీకి యునికార్న్ హోదా పొందిన తొలి భారతీయ స్టార్టప్ కంపెనీగా ఇది పేరు పొందింది. ఇన్‌మొబి 2011 సంవత్సరంలోనే ఈ ఘనతను సాధించింది.



యునికార్న్‌లు తమ వ్యాపారం వృద్ధి చెందుతున్నప్పుడు ఒక బిలియన్ డాలర్ల విలువను సాధించే కొత్త కంపెనీలు. ప్రస్తుతం భారతదేశంలో డజన్ల కొద్దీ స్టార్టప్ కంపెనీలు యూనికార్న్ హోదాను సాధించాయి. అయితే ఒక దశాబ్దం క్రితం భారతీయ మార్కెట్లో ఇన్‌మొబి మాత్రమే యునికార్న్ స్టార్టప్ కంపెనీ. మొబైల్ యాడ్ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఈకంపెనీ వ్యాపారం భారతదేశం వెలుపల అనేక దేశాలలో విస్తరించి ఉంది. కంపెనీ యొక్క ప్రధాన మార్కెట్లలో చైనా, అమెరికా, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా మొదలైనవి ఉన్నాయి. ఇన్ మొబి ప్రటనలను సృష్టించడం, వెబ్‌సైట్ ట్రాఫిక్‌తో డబ్బు ఆర్జించడం, ప్రకటన ప్రచారాల పనితీరును ట్రాక్ చేయడానికి నిజ సమయ నివేదికలను అందించడం వంటి ప్రకటనదారుల సేవలను అందిస్తుంది. భారత మార్కెట్లో ఇన్‌మొబి ప్రతిపాదిత ఐపిఒ గురించి సవివరమైన సమాచారం ముసాయిదా దాఖలు చేసిన తర్వాత వెల్లడవుతుంది.

## కస్టమర్లకు ఎల్ఐసి హెచ్చరిక..

**ముంబై, జులై 7:** భారతదేశంలో నమ్మకమైన బీమా సంస్థల్లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) ముందు వరుసలో ఉంటుంది. చాలా యేళ్లుగా ఎల్ఐసి భారతీయుల నమ్మకాన్ని గెలుచుకుంది. ఎల్ఐసి పాలసీ ఉంటే జీవితానికి ఆర్థిక భద్రత ఉన్నట్లేనని సాధారణ ప్రజలు అనుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలో ఈ నమ్మకాన్ని ఒమ్ముచేసేలా ఇటీవల కొన్నివార్తలు నెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. కొన్ని వ్యాపారాలు ఎల్ఐసికి సరెండర్ చేయడానికి బదులుగా ప్రస్తుత ఎల్ఐసి పాలసీదారుల నుంచి పాలసీలను కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్నాయని వార్తలకు ప్రతిస్పందనగా లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన వైఖరిని స్పష్టంచేసింది. జీవితబీమా బెహెమొత్ పాలసీదారులందరూ తమకుటుంబ రిస్క్ కవరేజీని, ఆర్థిక స్థిరత్వాన్ని రాజీ పడేటటువంటి వారి పాలసీ గురించి ఏవైనా నిర్ణయాలు తీసుకునే ముందు చాలా జాగ్రత్త వహించాలని కోరింది. ఈ నేపథ్యంలో తాజా హెచ్చరికను ఎక్స్‌లో షేర్‌చేసింది. పాలసీదారులందరి ప్రయోజనాల దృష్ట్యా ఎల్ఐసి ఇటీవల విడుదల చేసిన ప్రకటన ప్రకారం ఎల్ఐసి ఎలాంటి సంస్థతో లేదా ఆయాసంస్థలు అందించే ఉత్పత్తులు, సేవలతో, ఏవైనా ప్రకటనలతో అనుబంధించ లేదని స్పష్టంచేసింది. ముఖ్యంగా ఎల్ఐసి మాజీ ఉద్యోగులు, సిబ్బంది అలాంటి వ్యక్తులకు, సంస్థలకు దూరంగా ఉండాలని కోరింది. ఆయాసంస్థలు తర్వాత ఏవైనా మోసాలు చేసే దానికి ఎల్ఐసి బాధ్యత వహించదని పేర్కొంది. ముఖ్యంగా ఎల్ఐసి పాలసీలకు సంబంధించి విక్రయం, బదిలీ, అసైన్‌మెంట్ బీమాచట్టం, 1938కి అనుగుణంగా దానిలోని సెక్షన్ 38తో సహా చేపట్టాలనే విషయాన్ని పాలసీదారులు గుర్తుంచుకోవాలని కోరింది. ముఖ్యంగా ప్రస్తుతంఉన్న వర్తించే చట్టాల ప్రకారం ఎల్ఐసి ఏదైనా విక్రయం, పాలసీల కేటాయింపు చేస్తుందని మెసేజ్‌లు, మెయిల్స్ వస్తే ఆదా లింక్స్‌ను క్లిక్ చేయవద్దని కోరింది. ముఖ్యంగా పాలసీల విక్రయం, అసైన్‌మెంట్ అనేది విశ్వసనీయమైన ప్లాట్ ఫారమ్ కాదని గుర్తించాలని కోరింది. పాలసీదారునికి సంబంధించిన ప్రయోజనాలను ట్రేడింగ్ కోసం ఎల్ఐసి ఎప్పుడు వాడదని గుర్తించాలని పేర్కొంది. పాలసీదారులు ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దాని అధికారులతో సంప్రదించాలని ఎల్ఐసి తన పాలసీ దారులను కోరింది. పాలసీదారులందరూ తమపాలసీపై వారి ఆర్థిక భద్రత, వారి కుటుంబానికి రిస్క్ కవర్‌కు హానీ కలిగించే ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పూర్తి జాగ్రత్త వహించాలని సూచించింది. ఏదైనా ఆఫర్‌లకు ప్రతిస్పందించే ముందు దయచేసి మా బ్రాంచ్‌లలోని ఎల్ఐసి అధికారులను సంప్రదించాలని కోరింది. ముఖ్యంగా ఎల్ఐసి వెబ్‌సైట్ ప్రకారం మీకు ఎల్ఐసి పాలసీ ఉంటే పాలసీ బాండ్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని కోరింది.


## ఆన్‌లైన్ బిజినెస్‌లో గృహిణులు భేష్

**ముంబై, జులై 7:** భారతదేశంలోని గృహిణులుచేతితో తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. ఆభరణాలు, దుస్తులు, గృహాలంకరణ వంటివస్తువులను ప్రదర్శించేందుకు, విక్రయించేందుకు ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు బాగా ఉపయోగపడుతున్నాయి. టార్గెట్ కస్టమర్‌లను రీచ్ అయ్యేందుకు గృహిణులకు సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గాన్ని అందిస్తోంది. పేజీలు లేదా గ్రూపులను సృష్టించడం ద్వారా, వారు ఆన్‌లైన్‌లోనే తమ ఉత్పత్తులను ఉంచుతున్నారు. ఈ విధానం వారు కొనుగోలుదారులతో నేరుగా సంభాషించడానికి, ప్రశ్నలకు సమాధానమివ్వడానికి, అనుకూల ఆర్డర్‌లను తీసుకోవడానికి కూడా దోహదపడుతుంది. చాలా మంది గృహిణులు సోషల్ మీడియాను విరివిగా వినియోగించి సక్సెస్‌ని పొందారు. ప్రయోజనాలు ఉన్నప్పటికీ, సవాళ్లుఉన్నాయి. పోటీ ఎక్కువగా ఉంది. ప్రత్యేకంగా నిలదొక్కుకోవడానికి మార్కెటింగ్, కస్టమర్‌ఎంగేజ్‌మెంట్‌లో స్థిరమైన ప్రయత్నం అవసరం. అదనంగాఆర్డర్లు, డెలివరీలను నిర్వహించడం చాలా సమయం తీసుకుంటుంది. అయినప్పటికీ, చాలా మంది గృహిణులు ఇంటి నుంచి పనిచేసే సౌలభ్యం ఉన్నందున ఈ ఇబ్బందుల ను అధిగమిస్తున్నారు. సోషల్ మీడియాను వ్యాపారం కోసం ఉపయోగించుకునే ధోరణి పెరిగే అవకాశం ఉంది. ఎక్కువమంది గృహిణులు సాంకేతిక పరిజ్ఞానం ఉన్నందున, ఆన్‌లైన్ వ్యాపారాల సంఖ్యపెరుగుతుందని భావిస్తున్నారు. ఈ మార్పు ఆర్థిక సాతంత్ర్యం అందించడమే కాకుండా మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది.



## గూగుల్ మ్యాప్స్ నుంచి ఓలా నిష్క్రమణ

**న్యూఢిల్లీ, జులై 7:** ప్రముఖ ఆన్‌లైన్ క్యాబ్ సర్వీస్ సంస్థ ఓలా గూగుల్ మ్యాప్స్ నుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించింది. ఇకపై ఓలా క్యాబ్స్ ఫ్లాట్‌పామ్‌లో గూగుల్ మ్యాప్స్‌ను వినియోగించబోమని తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలేను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పింది. గూగుల్ మ్యాప్స్‌తో ఒప్పందం రద్దుచేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతాయని సంస్థ సహ వ్యవస్థాపకుడు భవిష్ అగర్వాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ఓలా క్యాబ్ సర్వీస్‌ల్లో గూగుల్ మ్యాప్స్‌ను రద్దు చేస్తున్నాం. ఇందుకు ప్రత్యామ్నాయంగా ప్రత్యేక లొకేషన్ ఇంటెలిజెన్స్ సేవలు అందుబాటులోకి తీసు కొచ్చాం. గూగుల్‌తో ఒప్పందం రద్దు చేసుకోవడం వల్ల కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది. కొత్త సర్వీసులు అందుబాటులోకి రావా లంటే వినియోగదారులు తమ ఓలా యాప్‌ను అప్‌డేట్ చేసుకోవాలి. ఓలా లొకేషన్



ఇంటెలిజెన్స్‌లో స్ట్రీట్ వ్యూ, ఇండోర్ చిత్రాలు, డ్రోన్ మ్యాప్‌లు, 3డి మ్యాప్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి' అని చెప్పారు. ఓలా క్లౌడ్ సర్వీస్‌ల ను గతంలో మైక్రోసాఫ్ట్ అజూర్ నిర్వహించేంది. కానీ ఇటీవల ఆ సంస్థతో కార్యకలాపాలు నిలిపేస్తున్నట్లు ఓలా ప్రకటించింది. అజూర్ స్థానంలో 'క్రుత్రిమ్ ఏఐ క్లౌడ్' సేవలు వినియోగించుకుంటున్నామని కంపెనీ తెలిపింది. ఈ క్రుత్రిమ్ ఏఐ మ్యాపింగ్ సొల్యూషన్స్‌ను కూడా అందిస్తుందని పేర్కొంది. త్వరలో ఈ క్లౌడ్‌లో మరిన్ని ప్రొడక్ట్ అప్‌డేట్‌లు వస్తాయని చెప్పింది. అక్టోబర్ 2021లో ఓలా పుణెకు చెందిన జియోసాక్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ 'జియోస్పేషియల్' సేవలను అందిస్తోంది. గూగుల్ మ్యాప్స్ స్థానంలో ఓలా క్యాబ్స్ జియోసాక్ సేవలు వినియోగించుకుంటుంది. దాంతో కంపెనీకి యేటా రూ.100 కోట్లు ఆదా అవుతుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.